వాసిల్ నీ వారంలో వేడుకోని

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 292, పేజీలు : 12 వెల : 6.50

స్టేషన్‌లోకి దూసుకొచ్చిన రైలు, ముగ్గురి మృతి 9లో

ప్రియురాలిని చంపి ముక్కలు చేసిన శాడిస్టు






సోమవారం నందిగామలో జరిగిన ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధనలో వార్త సిఎండి డా.గిరీష్ కుమార్ సంఘీకి జ్ఞాపికను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, తదితరులు

# వైశ్యులు అన్నిటా ముందంజ

● రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు ● వైశ్యఉపకులాలన్నీ సంఘటితంకావాలి ● వైశ్యమహిళలు విద్యారంగంలో మరింత ఎదగాలి ● రోశయ్య వంటి మాజీ సిఎంలు వైశ్యులే ● నందిగామ సభలో 'వార్త' సిఎండి డా. గిరీష్ కుమార్ సంఘీ

**నందిగామ (విజయవాడ), నవంబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో అత్యంత పటిష్టమైన నిర్మాణాత్మకశక్తిగా ఆర్యవైశ్య జాతి ఉందని అఖిల భారత వైశ్య సమాఖ్య అధ్యక్షుడు,వార్త దిన పత్రిక ఎండీ,మాజీ ఎంపీ గిరిష్‌కుమార్ సంఘీ వ్యాఖ్యానించారు. వైశ్యులు ఒక కులం కాదని సనాతన ధర్మాన్ని అనుసరించి నాలుగు వర్ణాల్లో అత్యంత శక్తివంతమైన జాతి అన్నారు.ఏ రంగంలో నైనా వైశ్యులు విజయవంతం కాగలరన్నారు. ధైర్య సాహసాల్లోను వారు సమర్ధవంతులన్నారు.సున్నితాంశాల్లోను వైశ్యులు శక్తిమంతులుగా, ధైర్యవంతులు మరింత ఎదగాల్సిన అవసరం ఉందన్నారు.వైశ్యజాతిలో ఉన్న 400కులాలు ఒక్కటిగా సంఘటితం కావాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో జరిగిన ఆర్యవైశ్యుల 102వ కార్తీక వనసమారాధనలో అంతర్భాగంగా జరిగిన శతాధిక సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన కుంచం లక్ష్మీనారాయణ,పారేపల్లి సాయిబాబా అధ్యక్షవర్గం వ్యవహరించిన సభలో ఉత్తేజపూరిత ప్రసంగం చేస్తూ తనకు ఈ ఉత్సవంలో పాల్గొనే అవకాశం ≫2

# మంచి జరిగిందనుకుంటే.. తోడుగా నిలవండి

నరసాపురం నియోజకవర్గంలో ఒకేసారి 9 పనులకు శంకుస్థాపనలు

ఆక్వా వర్సిటీకి రూ.330 కోట్లు

బియ్యపుతిప్ప వద్ద హార్బర్ నిర్మాణం

ప్రజలను భయపెడుతున్న బాబు

నరసాపురం సభలో సిఎం జగన్



మత్స్యకార దినోత్సవ సందర్భంగా మత్స్యకారులకు పంపిణీ చేసేందుకు భారీ చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్

**నరసాపురం - ప్రభాతవార్త :**రాష్ట్రంలో అర్హతగలవారికి వివిధ పథకాల కింద రూ.1.72లక్షల కోట్లు ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వం కంటే మీ బిడ్డ ప్రభుత్వంలో మంచి జరిగిందనుకుంటేనే తోడుగా నిలవండని బూతుల పార్టీని, రౌడీ సేనను మాత్రం నమ్మవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం నరసాపురం నక్కావారిపేటలో భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నరసాపురం నియోజకవర్గంలో ఒకేసారి 15 పనులకు శంకుస్థాపనలు చేయడం రాష్ట్రచరిత్రలో రికార్డు సృష్టించిందన్నారు. ఇన్ని పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు రాష్ట్రంలో ఒకే రోజున ఇంతకుపూర్వం జరిగిన దాఖలాలులేవన్నారు. ఈ సందర్భంగా చేపట్టే పనులను ప్రతీ పనిని ఆయన వివరించారు. నరసాపురం వశిష్ట వంతెనకు రూ.490 కోట్లతో జనవరిలో ≫2

## తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో అమానుషం! 3లో

పురిటినొప్పులతో వచ్చిన మహిళకు నిరాదరణ

ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవం

## ప్రభుత్వ వైఫల్యాలు 'ఇదేం ఖర్మ'!

మాజీ సిఎం చంద్రబాబు

**మంగళగిరి, నవంబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిస్థితులు,వివిధ ఘటనలపై టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇటీవల చోటుచేసుకుంటున్న వివిధ ఘటనలపై సోమవారం నారా చంద్రబాబు ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అంటూ ట్విట్ చేశారు.పలు అంశాలపై ప్రభుత్వ నిర్ణయాలను,వైఫల్యాలను తప్పుపట్టారు.పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో సిఎం పర్యటన సందర్భంగా చెట్లు నరికివేత చర్యలను చంద్రబాబు తీవ్రంగా తప్పుపట్టారు.సాధారణంగా ప్రజాప్రతినిధులు తమ పర్యటనల్లో మొక్కలు నాటడం ఇన్నాళ్ళు చూశామని,కానీ సీఎం వస్తున్నారని భారీ వృక్షాలను అది కూడా ఏమాత్రం అడ్డుగాలేనిచెట్లను నరికివేయడం ఈ ప్రభుత్వంలోనే చూస్తున్నామన్నారు.మొక్కలు నాటడం నేర్పాల్సిన పాలకులు...చెట్లు నరికెయ్యడం సందేశం పంపుతున్నారా? ఇదే కదా రివర్స్ పాలన అంటే..నువ్వు జగన్‌రెడ్డికాదు,రివర్స్ రెడ్డి,ఇదేం ఖర్మ రాష్ట్రానికి అంటూ నర్సాపురంలో ఘటనపై చంద్రబాబు ప్రశ్నించారు. పాలకులు రాక్షసులైతే ఫలితాలు ఎలా ఉంటాయో మన రాష్ట్రమే ఉదాహరణ అంటూ రాష్ట్రం నుంచి జాకీ పరిశ్రమ తరలిపోయిన ≫2

## జోడోయాత్ర స్ఫూర్తితో డిసెంబర్ 17నుంచి పిసిసి పాదయాత్ర

రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజానాథ్



**తిరుపతి,నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** దేశరాజకీయాల్లో మార్పు తీసుకువచ్చి, దేశ ప్రజల జీవన విధానంలో అభివృద్ధి నినాదంతో యువనేత, జాతీయకాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్ఫూర్తితో,ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాచైతన్యపాదయాత్ర చేపడుతున్నట్లు పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్ ప్రకటించారు. రాష్ట్రంలో గత మూడున్నరేళ్ళ వైసిపి పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, సామాన్యబడుగు బలహీనవర్గాల ప్రజల కష్టాలు కళ్ళముందు కనిపిస్తున్నాయని అన్నారు. ప్రజలు కూడా కష్టాల నుంచి బయటపడేందుకు సానుకూలంగా ఉన్నారని, ఇందుకు దేశంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుకావాలని ఆశిస్తున్నారని శైలజానాథ్ తెలిపారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జోడోపాదయాత్రను స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలో డిసెంబర్ 17నుంచి పాదయాత్ర చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం తిరు పతిలోని అంబేద్కర్‌భవన్‌లో పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్, పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్రచైర్మన్ కొరివి వినయ్‌కుమార్, పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతు, కార్మిక,మహిళ వ్యతిరేక విధానాలతో విసిగిపోయారని చెప్పారు. నరేంద్రమోడీ కార్పొరేట్ సంస్థలకు దేశంలోని కీలకమైన ప్రభుత్వ రంగసంస్థలను అప్పగిస్తున్నారని మండిపడ్డారు. దేశభద్రతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ≫2



## ఇండొనేసియాలో భారీ భూకంపం

160 మంది పైగా మృతి, కుప్పకూలిన వేలాది ఇళ్లు

13వేలమందిని తరలించిన అధికార యంత్రాంగం

**జకార్తా, నవంబరు 21:** ఇండోనేషియాను భారీ భూకంపం వణికించింది. తీవ్రస్థాయిలో చెలరేగిన భూప్రకంపనలు వందలమందిని పొట్టనపెట్టుకున్నాయి. వెయ్యిమందివరకూ గాయాలపాలయ్యారు. ఒక్కసారిగా ఇండోనేసియా మొత్తం భూకంపం ధాటికి వణికిపోయింది. భూప్రకంపనల కారణంగా మృతుల సంఖ్య పెరుగుతోంది. 162 మంది చనిపోయినట్లు అధికారికంగా ప్రకటించారు. ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉంది. మరో 326 మందికి తీవ్రగాయాలయ్యాయి. అనధికారిక లెక్కలప్రకారంచూస్తే వెయ్యి మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారు. ఇప్పటికీ కొంతమంది ఇళ్ల శిథిలాలకిందనే కొట్టు మిట్టాడుతున్నారు. భూకంపం ధాటికి వేలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. జావా సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. జావాలో భూకంప తీవ్రత ≫2




మత్స్యకార దినోత్సవ సందర్భంగా సింఎం జగన్‌కు మీనం జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

# వైశ్యులు అన్నిటా ముందంజ

లభించడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో లభించని సంప్రదాయక భోజనాన్ని ఈ వనసమారాధనలో తిన్నందుకు ఆనందంగా ఉందన్నారు. రాజకీయాల్లో వైశ్యులు వెనుకబడుతున్నారన్నది నిజం కాదన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ నుంచి బ్రిటన్‌ప్రధాని వరకు వైశ్య జాతికి చెందిన వారేనన్నారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, పియూష్ గోయల్, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో సహా పలువురు వైశ్యజాతివారు రాజకీయాల్లో రాణిస్తున్నారన్నారు. మహాత్మాగాంధీని వైశ్యునిగా అంగీకరించామని, ఆయన వైశ్య ఉప కులమైన గార్లాకు చెందిన వారన్నారు. ఆర్థిక రంగాల్లో వైశ్యులు యుక్తిగా వ్యవహరిస్తారన్నారు. రూపాయిని. రెండు రూపాయలు చేస్తారన్నారు. వైశ్యులు ఒక ప్రణాళికను అనుసరించి ఆర్థిక వ్యవస్థను సంపన్నం చేస్తారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక మంత్రిగా 16 ఏండ్లు వైశ్యజాతి రత్నమైన రోశయ్య పనిచేసారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా వ్యవహరించారన్నారు. ఈ రంగానికి సువ్య వనికిరావని వైశ్యులంటుండే ఆ రంగంలో వారు రాణించి చూపిస్తారన్నారు. తాను వార్త దిన పత్రిక పెట్టినప్పుడు అనేక మంది వెనక్కిలాగారన్నారు. తన మిత్రుడైన నిబద్ధత, నిజాయితీ కలిగిన వైఎస్ రాజశేఖరరెడ్డి 2004లో పాదయాత్ర చేస్తే యాత్రకు ఆరంభం నుంచి చివరివరకు తామే అండగా నిలిచి ముందుకు నడిపించా మన్నారు. రాజకీయాల్లో డైనమిక్ లీడరును రాజశేఖరరెడ్డిలో చూసానన్నారు. ఆయన మరణం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు తనకు మిత్రుడేనన్నారు. వైశ్యులు తాము ఎవ్వరికి తక్కువకాదనే భావనతో, కొన్ని అంశాల విషయంలో ధైర్యంగా వ్యవహరించాలన్నారు ఇది రిస్క్ అనుకునే అంశాల్లోను వైశ్యులు ముందుకు రావాలన్నారు. వైశ్యులు జీవితంలో దెబ్బతిన్నప్పుడు అవసరమైతే పట్టెటూరుకు వెళ్లి కిళ్లీ కొట్టు పెట్టుకుని జీవిస్తారన్నారు. నందిగామకు తాను బిజి పేపర్లలో రావడానికి గల కారణంగా స్థానిక శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ అన్నారు. వైశ్యులు ఆడపిల్లలు విద్యారంగంలో రాణించాలన్నారు. ఒక ఇంట్లో ఒక ఆడపడుచు చదువుకుంటే ఆ ఇంటిల్లిపాది మారుతుందన్నారు.

క్రీడా రంగంలోను వైశ్యులు రాణించాలన్నారు. దీని వలన మనలో సమర్థవంతంగా రిస్క్ చేయగలమన్నారు. క్రీడల వైపుకు వైశ్యుల పిల్లలను ఆకర్షింప చేయాలన్నారు. వైశ్యులు బంగారంపై పెట్టుబడి ఎక్కువ పెట్టుబడి పెడుతున్నారన్నారు. దానికి బదులు భూమి మీద పెట్టాలన్నారు. తాను సంఘీనగర్‌లో రూ. ఆయిదు వేలకు కొన్న భూమి రూ. 50 కోట్లు పలుకుతుందన్నారు. కొంతకాలం కిందం బంగారం తులం ధర రూ. 500లైన ఉంటే ఇప్పుడు రూ. 50000 ఉందన్నారు. ఇది పెద్దగా పెరిగిన పెట్టుబడి కాదన్నారు. అదే భూమిపై పెట్టుబడి ఉంటే రూ. కోట్లు పలికేదన్నారు. ఈ విషయంలో వైశ్య ఇంటి ఆడపడుచులు తమ భర్తలచేత భూమిపై పెట్టుబడి పెట్టించాలన్నారు. ప్రతి ఆర్యవైశ్య కుటుంబానికి అయిదారు ఎకరాల భూమి ఉండాలన్నారు. ఆయా కీలక పదవుల్లో ఉన్న వారు వైశ్యఉపకులాల వారితో లింక్ పెట్టుకుంటా మన్నారు. వైశ్య ఉపకులాలన్ని ఒక వేదికపైకి రావాలన్నారు. వైశ్యులు సామాజిక సేవారంగాల్లో అత్యంత ఉదారతతో వ్యవహరిస్తారన్నారు. వారు ధాన ధర్మాలకు వెనుకంజ వేయరన్నారు. ఈ విషయాన్ని పురాణాలు, ఇతిహాసాల్లో వైశ్యధర్మాన్ని ప్రస్ఫుటంగా వివరించారన్నారు. నందిగామ ఆర్యవైశ్యహాస్టల్ పునర్‌నిర్మాణానికి తద్వారా వైశ్య విద్యార్థులకు విద్యాపరంగా మంచి జరగడానికి తగిన సహకారం అందిస్తానన్నారు. ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అభ్యర్థనను అనుసరించి నందిగామ వైశ్య హాస్టల్ నిర్మాణానికి సహకరిస్తానని పునరుద్ఘాటించారు. శాసనమండలి సభ్యుడు మొండితోక అరుణ్ కుమార్‌ను ఆయన విశిష్ట వ్యక్తిగా అభివర్ణించారు.

శాసనసభ డిప్యూటీస్పీకరు కొలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ వైశ్యులు రాజకీయాలకతీతంగా సంఘటితంగా ఉండాలన్నారు. నందిగామ ఎంఎల్ఏ, ఎంఎల్సీల అభ్యర్థనను అనుసరించి స్థానికంగా వైశ్య అతిథిగృహ నిర్మాణం, ఇతరాలలో సహకరిస్తానన్నారు. ఎంఎల్ఎలు మల్లాది గిరిధర్‌రావు, ఎంఎల్సీ పోతుల సునీత భర్త పోతుల సురేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కోశాధికారి శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పంప్రసాద్, సమాచార చట్టం కమిషనర్ రేపాల శ్రీనివాసరావు, పర్యావరణశాఖ చైర్మన్ గుబ్బాచంద్రశేఖర్, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభఅధ్యక్షులు ముక్కాల ద్వారకా నాథ్, అన్నదాత(ప్రాస)మణి, పూర్వఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, వలనవిత్తి నటులు పునుగూరు శ్రీనివాస్, కవిత, సుహాసిని, సినీ నిర్మాత తుమ్మల రామసత్యనారాయణ, సముద్రాల మధు, పట్టణ వాణిజ్యమండలి అధ్యక్షుడు రాచూరి సీతారామ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు అనుమోలు పార్థసారధి, సూరే రాంబాబు, చల్లా వె ంకటనర్సయ్య, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గిరిష్‌సంఘీని ఉత్సవ నిర్వాహకులు బాలభక్త ఆర్యవైశ్య సంఘం పక్షాన డిప్యూటీ స్పీకరు కొలగట్ల వీరభద్రస్వామి ఘనంగా సత్కరించారు. సంబరాల సం దర్భంగా పలు కళా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## ఇండొనేసియాలో భారీ భూకంపం

5.6గా నమోదయింది. భూకంప తీవ్రత తక్కువగానే ఉన్నప్పటికీ మృతులసంఖ్య ఒక్కసారిగాపెరిగిపోయింది. క్షతగాత్రుల సంఖ్యకూడా అధికంగానే ఉందని ఉపద్రవ నివారణ సంస్థ చీఫ్ జావా గవర్నర్ రిద్వాన్ కమీల్ వెల్లడించారు. సియాంజూరును భూకంప కేంద్రంగా గుర్తించారు. కొద్ది రోజుల క్రితమే ఇండొనేషియాలోని బాలి ప్రావిన్స్‌లో జి-20సదస్సు జరిగింది. ఇప్పుడదే ఇండొనేషియా రాజధాని జకార్తాలో భూకంపం కారణంగా విధ్వంసం జరిగింది. పలు భవనాలు నేలమట్టమయ్యాయి. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. ఇండొనేసియాలో కీలక పట్టణాలైన జావా, సియంజుర శిథిలాల దిబ్బగా మారిపోయాయి. వందలుకాదు, వేల సంఖ్యలో భవనాలు నేలమట్టం అయినట్లు చెబుతున్నారు. దీంతో ఎటు చూసినా గాయపడ్డవారే కనిపిస్తున్నారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని కాపాడడానికి సహాయక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. గత ఫిబ్రవరిలో కూడా ఇండొనేషియాలో భూకంపం వచ్చింది. అప్పుడు 6.2 తీవ్రత నమోదయింది. ఇప్పుడు వచ్చింది 5.6 తీవ్రతే అయినా నగరానికి సమీపంలో రావడంతో పెద్దఎత్తున ప్రాణనష్టం సంభవించింది. మధ్యాహ్నం సంభవించిన భూకంపం పశ్చిమజావా సమీపంలోని సియాంజూర్‌కేంద్రంగా సంభవించిందిని అమెరికా భూగర్భసర్వేశాఖ వెల్లడించింది. ఇప్పటికీ అనేకమంది శిథిలాలకింద చిక్కుకున్నారు. మరికొందరు మృతిచెంది ఉంటారని, మరింతగా గాయపడిన వారి సంఖ్య పెరిగేఅవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. మృతుల్లో అత్యధికంగా భవనాలు కుప్పకూలడం వల్లనే చనిపోయారని అధికారులు ధృవీకరించారు. భూకంపసమయంలో స్థానికంగా ఉన్న సాయాంగ్ ఆసుపత్రిలో విద్యుత్‌లేదని, దీనితో వైద్యులు తక్షణమే బాధితులకు సేవలందించడంలో జాప్యం జరిగిందని తేలింది. రోగులసంఖ్య పెరుగుతుండటంతో హెల్త్‌వర్కర్లు కూడా అదనపు సంఖ్యలో అవసరం అయింది. గవర్నర్ కామిల్ మాట్లాడుతూ లెక్కకుమించిన భూచరియలు విరిగిపోయి రోడ్లను రెండుగా చీల్చాయని, కొన్ని ప్రాంతాల్లో బుల్‌డోజర్ల సాయంతో రోడ్లపై పడిన అడ్డంకులను తొలగిస్తున్నట్లు తెలిపారు. సియాంజూర్‌పట్టణంలో వందలాది భవనాలు పైకప్పులుకూడా ధ్వంసం అయ్యాయి. ఇండొనేసియా ఉపద్రవ నివారణ చీఫ్ సుహార్యాంతో మాట్లాడుతూ ఇప్పటికీ మృతులు, గాయపడిన వారిసంఖ్యపెరుగుతూనే ఉందన్నారు. 2200 వరకూ ఇళ్లు దెబ్బతిన్నాయి. 5300 మం దికిపైగాప్రజలు నిరాశ్రయులయినట్లు రిద్వాన్ వెల్లడించారు. అయితే ఆయన అంచనాలప్రకారం 13 వేలమంది నిరాశ్రయులయినట్లు చెపుతున్నారు. సియాంజుర్‌లో ఏర్పాటుచేసిన వివిధ సురక్షిత కేంద్రాలకు వీరందరినీ తరలించారు. ప్రస్తుతం విద్యుత్‌సరఫరానిలిచిపోయింది. కమ్యూనికేషన్ వ్యవస్థ స్తంభించిపోయింది. భూకంపం పదికిలోమీటర్ల లోతున సంభవించిందని భూగర్భశాస్త్రవేత్తల అంచనాగా ఉంది. భూకంపం తర్వాతకూడా 88 సార్లు ప్రకంపనలు వచ్చాయని, భారీ వర్షాలకారణంగా మరిన్ని భూచరియలు విరిగిపడ్డాయని గవర్నర్ రిద్వాన్ వెల్లడించారు.

## తోడుగా నిలవండి

టెండర్లు పిలవనున్నామన్నారు. దేశంలో కేరళలోనూ తమిళనాడు లోనూ రెండు ఆక్వా యూనివర్సిటీలు ఉంటే ఎ.పి.లో 3వ ఆక్వా యూని వర్శిటీని నరసాపురంలో ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడ నుండి 13 కి.మీ. దూరంలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీ మం జూరు చేయడం జరిగిందన్నారు. ఆయన మాట్లాడిన గంటసేపులో దాదాపు 40 నిమిషాలు అభివృద్ధి పనులను వివరించారు. చివరి సమయంలో మాత్రం చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. బాబు అధికార భగ్నప్రేమికుడని తాము అనుకున్నది జరగనప్పుడు కొంతమంది సెల్ టవర్ ఎక్కి, రైలుకిందపడి, పురుగుల మందు తాగి ఏ విధంగా అయితే భయపెడతాలో చంద్రబాబు కూడా ఆ టైపులో భయపెడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. ప్రజలు తనకు ఓటు వేయకపోతే ఇక రాజకీయాల నుండి విశ్రమిస్తానని చంద్ర`బాబు బెదిరిస్తున్నానన్నారు. ఇవే తనకు చివరి ఎన్నికలంటూ భయపెడుతున్నారని ఇదంతా విని ప్రజలు ఇదేం ఖర్మరా.. బాబూ అని కుంటున్నారని ఎద్దేవా చేసారు. జగన్‌పై ఇదేం ఖర్మ అనుకుంటూ చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తిప్పికొట్టారు. ఆయన తన ప్రతిబింబాన్ని చూసుకొని ఈ అంశాన్ని వివరిస్తూ ఇదేం ఖర్మరా..బాబూ అని చంద్రబాబునే అనుకుంటున్నారని పదేపదే చెప్పారు. తెలుగుదేశంపార్టీ అంటే బూతుల పార్టీగా మారిందన్నారు. ఆయన దత్తపుత్రుడు పార్టీ రౌడీ సేనగా వ్యవహరిస్తున్నదన్నారు. జనం వారిని చూసి ఇదేం ఖర్మరా..బాబూ అనుకునే వరం వల్లనే దత్తపుత్రుణ్ణి సొంత పుత్రుణ్ణి కూడా ఓడించి బైబై చెప్పారని విమర్శించారు. బాబుకు కుప్పంలో కనీసం సర్పంచ్ పదవి కూడా దక్కనియ్యలేదని బైబై బాబూ అంటూ గుడ్‌బై చెప్పారన్నారు. 1995లో కూడా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన బాబు ను చూసి ఆనాడు ఎన్టీఆర్ కూడా ఇదేం ఖర్మరా..బాబూ అను కుని పుంటారని వ్యంగ్య బాణం విసిరారు. తాను అసెంబ్లీకి వెళ్లాలంటే మీరే గెలిపించాలంటూ బాబు భయపెడుతుంటే ప్రజలంతా ఇదేం ఖర్మరా..బాబూ అనుకుంటున్నారన్నారు. వారంతా అధికారంలో ఉండగా దోచుకో..పంచుకో..తినుకో అనే పద్ధతిలోవుండే వారని వాటిగురించి మాత్రం కొన్ని పత్రికలు రాయనేరాయరని విమర్శిం చారు. రాజకీయాల్లో కొలమానం ఒక్కటేనని వైఎస్సార్ పార్టీ వల్ల ప్రజలకు మంచి జరిగిందా..లేదానేది చూసుకోవాలని మంచి జరిగితేనే తనకు తోడుగా నిలవాలన్నారు. దత్తపుత్రుణ్ణి వారి మీడియాను నమ్మనే నమ్మవద్దన్నారు. తొలుత ముఖ్యమంత్రి మాటాడుతూ మత్స్యకారుల అభివృద్ధి అంశాలను వివరించారు. ఆక్వా యూనివర్శిటీతో పాటు కొల్లేరు 5వ కాంటూరు వరకు మంచినీరు నిలిచివుండేలా ఉప్పుటేరుపై రెగ్యులేటర్ నిర్మిస్తానన్నారు. బియ్యపుతిప్ప వద్ద హార్బర్ నిర్మాణం వల్ల మత్స్యకారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఆక్వా యూని వర్శిటీకి రూ.330 కోట్లు మంజూరు చేసా మన్నారు. కాకినాడ, కోనసీమ ప్రాంతాల్లో ఓఎన్‌జిసి వల్ల నష్టపోయిన మత్స్యకారుల కోసం 23450 మందికి రూ.108 కోట్లు ఇవ్వడం ఇక్కడనుండే జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మీది మీకు తోడుగా నిలుస్తుందన్నారు. దర్భరేవు ప్రాంతంలో బ్రిటిష్ కాలం తరువాత కంపెనీ భూములకు భూమిహక్కు పత్రాన్ని ఇచ్చిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. 1780 ఎకరాలను 1623 మంది రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. రూ.188 కోట్లతో రెగ్యులేటర్ కమ్ బ్రిడ్జ్ కమ్ లాక్‌ను ఉప్పుటేరుపై నిర్మిస్తున్నామన్నారు. నరసాపురం ట్రెజరీ భవనానికి శంకుస్థాపన చేసారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.32 కోట్లు ప్రకటించారు. దీనివల్ల నాలుగు మండలాలకు నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. తన పాదయాత్రలో గోదావరిజిల్లాల్లో స్వచ్ఛమైన నీరు అందుబాటులో లేక తీరప్రాంత ప్రజలు ఎన్నో ఇబ్బందులుపడుతున్నారని గుర్తించానని ఇందుకోసం విజ్జేశ్వరం నుండి పశ్చిమ, ఏలూరు, కృష్ణా జిల్లాలకు ఉపయోగపడేలా రూ.1400 కోట్లతో వాటర్‌గ్రిడ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా 1178 గ్రామాల్లోని 18.50 లక్షల మంది ప్రజానీకానికి మేలు జరుగుతుందన్నారు. నరసాపురంలో అండంగ్రౌండ్ డ్రయినేజి పనులకు రూ.87 కోట్లు మంజూరుచేసామన్నారు. అలాగే ఏటిగట్టు పటిష్టతకు రూ.26 కోట్లు, శిథిలావస్థలోవున్న స్లూయిస్‌లకు రూ.9 కోట్లు, శేషావతారం ఛానల్‌కు రూ.7 కోట్లు, వియ్యర్ ఛానల్‌కు రూ.24 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్క నరసాపురం గురించి ఇన్ని కోట్ల రూపాయలు పనులు మంజూరుచేస్తూ చెప్పడానికే తనకు ఇంత సమయం పట్టిందని రాష్ట్రంలో మిగతా ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధి జరుగుతున్నదో మీరే గమనించాలని కోరారు. ఆయన తన ప్రతి మాటలోనే మీ బిడ్డగా, అన్నగా, చిన్నారులకు మావయ్యగా తనను ప్రతి అంశంలోనూ అక్కున చేర్చుకున్నారని అందుకే ఇంటింటికి అభివృద్ధి మనిషిమనిషికి అభివృద్ధిని తాను గుర్తించి అమలుచేసానన్నారు. నా ఎస్సీలకు అన్నప్పుడు హర్షధ్వానాలు మిన్నుముట్టాయి. బిబిటి ద్వారా మూడున్నర సంవత్సరాల్లో లక్షా 76 వేల కోట్లు నేరుగా లంచాలతో పనిలేకుండా జమచేయడం జరిగిందని అన్నారు. చంద్రబాబు 45 ఏళ్ల రాజకీయ చరిత్రలో వారి ఊహకందని విధంగా మీ బిడ్డగా నిలబడి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. తనను గెలిపించిన కుప్పం ప్రజలకే న్యాయం చేయలేని బాబు ఈ మద్య నోటికెక్కువగా పదును పెట్టారని విమర్శించారు. తొలుత మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు, పశ్చిమగోదావరిజిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడారు. ఎటుచూసినా జన సముద్రం కనబడటంతో ముఖ్యమంత్రి వారిని పదేపదే అభివాదం చేసారు. చినమామిడిపల్లిలో హెలాపాడ్ దిగిన తరువాత బారిగేట్స్ వైపు నిలబడిన మహిళలు పెద్ద ఎత్తునపూలు చల్లి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు మంత్రులు అధికారులు ప్రజా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సభ ఆరంభంలో భయపెట్టినవర్షం ఆ తరువాత కరుణించింది. దీంతో జగన్ సభకు శుభం కార్డు పడింది.

### వారం - వర్జ్యం

**22-11-2022 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి అనూరాధ
త్రయోదశి ఉ.06-35; త.చతుర్దశి తె.05-40
స్వాతి రా.10-34
వర్జ్యం తె.04-02 ల 05-35
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** శత్రువులు మిత్రులవుతారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** వృధా ఖర్చులుంటాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కన్య:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

**తుల:** స్త్రీలకు శుభ యోగం. ధార్మిక చింతన అలవడుతుంది. ఆకస్మిక ప్రయణ సూచన.

**వృశ్చికం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడు తుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**ధనుస్సు:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడు తుంది. ప్రారంభించిన పనులు పూర్తి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవు తుంది. తీర్థ యాత్రలు చేస్తారు.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**మీనం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:21/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 455837
2nd Prize Rs.7000/- 73415
3rd Prize Rs.3500/-
05542 18505 45601 46545 53788
57464 67487 77179 92066 95954
4th Prize Rs.200/-
0384 3367 5451 6317 6402 7301 8957
9091 9810 9979
5th Prize Rs.100/-
0600 0893 1031 1079 1182 1286 5989
6733 7254 9773
6th Prize Rs.50/-
0029 1968 3499 4957 6241 7262 8794
0130 2099 3590 5080 6318 7543 8851
0176 2411 3698 5097 6434 7544 9011
0317 2503 3833 5373 6442 7550 9457
0325 2593 3861 5520 6539 7600 9478
0365 2599 3897 5521 6584 7939 9523
0567 2756 3951 5604 6586 7960 9739
0568 2851 4017 5608 6604 8006 9740
0806 2860 4104 5653 6623 8072 9777
0878 2966 4201 5712 6649 8222 9848
1016 2967 4395 5823 6730 8281
1109 3058 4438 5984 6830 8366
1504 3254 4567 6045 7006 8494
1540 3403 4737 6099 7047 8555
1565 3408 4897 6142 7099 8719

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 953526
2nd Prize Rs.7000/- 92103
3rd Prize Rs.3500/-
33116 36020 40288 40776 43787
47725 53291 76844 93225 95044
4th Prize Rs.200/-
0026 1647 3808 3901 4871 5158 6895
7317 8065 9096
5th Prize Rs.100/-
4975 6836 7281 7479 7542 7697 7883
7976 8722 9467
6th Prize Rs.50/-
0122 1890 3320 4715 7142 8260 9268
0155 1909 3545 4889 7170 8328 9287
0183 2000 3599 5292 7459 8348 9295
0329 2052 3641 5389 7533 8413 9333
0566 2100 3646 5400 7687 8768 9350
1021 2120 3700 5494 7769 8841 9604
1088 2261 3919 5568 7780 8899 9655
1284 2267 4026 5659 7816 9027 9702
1338 2345 4316 5729 7926 9056 9708
1416 2531 4320 5783 7990 9065 9711
1444 2532 4350 6287 8099 9079
1653 2697 4459 6330 8133 9120
1723 2779 4520 6591 8187 9175
1854 2936 4563 6622 8207 9217
1870 2948 4672 6764 8253 9244

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:21/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 243185
2nd Prize Rs.7000/- 09612
3rd Prize Rs.3500/-
16333 27455 27553 33006 36597
39669 42809 62221 68275 77007
4th Prize Rs.200/-
0980 2634 3344 3790 3930 5887 6560
8817 8843 9656
5th Prize Rs.100/-
1108 2061 3097 3491 6562 6741 7777
8307 8410 9543
6th Prize Rs.50/-
0027 1482 2552 4412 6293 7912 9009
0037 1589 2553 4426 6352 7916 9032
0105 1683 2656 4427 6474 7925 9175
0243 1785 2854 4530 6480 7956 9188
0307 1826 2898 4592 6544 7985 9376
0389 1872 2968 4703 6548 8146 9438
0586 2030 3084 4874 6589 8259 9882
0687 2049 3229 5202 6600 8462 9907
0747 2063 3258 5556 6805 8470 9977
0754 2069 3377 5670 6922 8688 9978
0856 2100 3658 5682 7056 8726
1013 2173 3733 5702 7075 8762
1020 2239 3768 5952 7425 8812
1207 2275 4003 6039 7426 8902
1454 2539 4203 6167 7463 8943

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 615642
2nd Prize Rs.7000/- 68082
3rd Prize Rs.3500/-
08878 20078 28611 37805 60998
69621 70156 79372 84315 86653
4th Prize Rs.200/-
0305 0376 1671 2360 2747 3061 3295
5019 7080 9792
5th Prize Rs.100/-
0064 2944 3315 3339 3559 4614 4759
6222 7068 7168
6th Prize Rs.50/-
0099 1870 3094 4192 5357 6833 8655
0349 1908 3142 4204 5371 7297 8920
0416 2162 3143 4220 5687 7352 9280
0522 2224 3209 4393 5758 7362 9344
0546 2233 3409 4403 5849 7413 9729
0567 2417 3452 4497 5875 7511 9735
0880 2438 3585 4565 5888 7686 9846
0893 2479 3759 4603 6091 7954 9903
0894 2516 3803 4781 6199 8075 9921
0966 2572 3973 4943 6209 8176 9933
1082 2580 4034 4950 6667 8240
1316 2674 4056 4988 6726 8347
1570 2941 4100 5041 6769 8370
1819 2973 4144 5048 6806 8525
1833 3055 4182 5314 6812 8580

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:21/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 382314
2nd Prize Rs.7000/- 73502
3rd Prize Rs.3500/-
11807 13638 20053 21068 31950
34507 46888 52137 77157 88729
4th Prize Rs.200/-
3483 4398 5176 6240 6558 6682 7467
7583 8707 8943
5th Prize Rs.100/-
0024 0487 0873 1776 3366 4136 5245
6175 8211 8345
6th Prize Rs.50/-
0138 2043 4007 5076 6059 6881 8972
0152 2075 4026 5080 6061 6988 9021
0185 2102 4085 5091 6101 6992 9058
0228 2288 4336 5158 6274 7026 9190
0254 2380 4344 5449 6281 7061 9599
0354 2595 4492 5659 6302 7509 9613
0369 2691 4622 5660 6338 7657 9726
0456 2744 4674 5670 6344 7708 9872
0742 2764 4745 5691 6600 7742 9919
0793 3067 4759 5769 6608 7969 9948
0853 3353 4789 5827 6639 8009
1073 3427 4845 5848 6720 8121
1322 3755 4852 5864 6747 8149
1361 3788 4936 5942 6780 8172
1528 3838 4969 5983 6822 8332

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 584639
2nd Prize Rs.7000/- 38236
3rd Prize Rs.3500/-
04384 30050 33409 45364 46109
47190 73529 74068 74769 95452
4th Prize Rs.200/-
1633 3932 4194 4895 5230 5251 7399
7795 8368 9614
5th Prize Rs.100/-
1110 2907 3065 4588 5326 6177 6706
7334 8865 9347
6th Prize Rs.50/-
0002 1083 2506 4091 5170 7431 9226
0052 1106 2519 4242 5864 7706 9280
0236 1211 2527 4255 6015 7726 9304
0406 1216 2762 4285 6160 7764 9416
0434 1240 2988 4411 6166 7835 9558
0480 1319 3060 4436 6460 7882 9791
0528 1691 3071 4496 6541 7886 9821
0554 1795 3083 4583 6578 8095 9882
0656 1906 3264 4699 6582 8102 9883
0683 2002 3369 4778 6643 8181 9943
0703 2033 3437 4933 6699 8188
0854 2130 3480 5029 6945 8795
0979 2226 3780 5038 7000 8901
1024 2370 3939 5100 7163 9083
1061 2430 4056 5136 7172 9101

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:21/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 417190
2nd Prize Rs.7000/- 69833
3rd Prize Rs.3500/-
12586 12778 18769 19313 20951
73770 85936 86714 86919 92147
4th Prize Rs.200/-
0542 0545 0722 0883 2433 4262 4772
5505 6106 6267
5th Prize Rs.100/-
0108 1393 2855 3076 3793 4188 4373
6061 6674 6925
6th Prize Rs.50/-
0293 2328 3878 5041 6756 8169 9457
0485 2422 3918 5093 6767 8205 9473
0524 2886 3955 5213 6771 8231 9513
0658 2903 4049 5289 6840 8287 9599
0762 2981 4199 5623 6900 8484 9623
0922 3028 4256 5796 7024 8681 9658
1046 3044 4265 5817 7177 8694 9758
1223 3298 4271 5844 7223 8870 9944
1369 3349 4521 5941 7323 8874 9960
1539 3391 4661 6125 7434 8908 9996
1654 3578 4674 6312 7634 9081
1666 3642 4789 6377 7916 9155
2096 3792 4807 6594 7942 9187
2232 3851 4901 6649 7976 9271
2322 3867 5039 6696 8119 9371

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 726577
2nd Prize Rs.7000/- 05350
3rd Prize Rs.3500/-
05125 11316 15624 19301 34575
39879 46298 91900 92641 96725
4th Prize Rs.200/-
1894 4684 5110 5668 6362 7512 7683
7691 7754 9016
5th Prize Rs.100/-
3936 4062 4246 6156 6192 6262 6309
7244 7595 9710
6th Prize Rs.50/-
0097 1231 2856 4403 5905 8151 9267
0232 1273 3041 4471 6469 8232 9408
0326 1278 3307 4577 6689 8322 9511
0330 1326 3325 4612 6874 8527 9541
0390 1428 3722 4619 6908 8572 9550
0399 1528 3841 4718 6909 8833 9591
0506 1537 3965 4846 7066 8844 9693
0577 1562 4025 4892 7250 8869 9714
0614 1891 4032 5067 7700 8935 9768
0735 1972 4051 5147 7735 9001 9894
0809 2086 4060 5167 7813 9042
0823 2092 4100 5174 7854 9060
0974 2270 4161 5352 7877 9108
1069 2373 4189 5509 7900 9226
1157 2768 4341 5773 8044 9262

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:21/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 336570
2nd Prize Rs.7000/- 23363
3rd Prize Rs.3500/-
01779 11041 26798 30533 44635
63552 95138 95775 96138 98734
4th Prize Rs.200/-
0219 1534 2357 2592 4207 4593 7812
7897 8195 9752
5th Prize Rs.100/-
0798 1204 2602 2807 4305 4583 4659
4926 7722 9276
6th Prize Rs.50/-
0060 1294 2757 4632 6208 7340 9137
0199 1581 2771 4683 6360 7499 9210
0239 1617 2837 4734 6384 7572 9237
0318 1655 3181 4766 6396 7893 9303
0350 1724 3265 4822 6461 7925 9305
0374 1807 3424 5005 6486 7958 9596
0447 1853 3440 5076 6508 7977 9660
0527 1866 3596 5097 6581 8137 9737
0543 2142 3605 5174 6624 8261 9918
0566 2257 4109 5177 6672 8413 9938
0618 2374 4143 5493 6870 8424
0700 2379 4387 5799 6995 8599
0945 2403 4469 5897 7025 8887
1032 2409 4470 5982 7096 8996
1059 2492 4576 6204 7191 8999

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 232949
2nd Prize Rs.7000/- 62372
3rd Prize Rs.3500/-
18148 33569 36148 38039 41765
43031 52817 74633 81288 88238
4th Prize Rs.200/-
0482 0669 0921 2054 2182 3643 5462
5844 6783 8963
5th Prize Rs.100/-
0021 0413 2045 2595 2749 3882 5996
7002 9963 9985
6th Prize Rs.50/-
0126 1894 3705 5175 6523 8050 9014
0603 2131 3789 5204 7013 8062 9129
0632 2348 3811 5297 7345 8227 9316
0759 2390 3934 5408 7462 8252 9373
0857 2542 3963 5439 7491 8395 9493
0902 2640 4212 5484 7493 8445 9494
1008 2693 4228 5838 7571 8452 9508
1032 2813 4239 5867 7595 8488 9897
1075 2964 4263 5909 7615 8537 9921
1317 2978 4435 5918 7707 8540 9974
1396 3142 4515 6078 7730 8667
1439 3197 4566 6147 7733 8710
1507 3232 4879 6256 7735 8723
1679 3631 5069 6280 7776 8795
1724 3687 5144 6501 7975 9008

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:21/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 139227
2nd Prize Rs.7000/- 52904
3rd Prize Rs.3500/-
17746 28516 39436 39784 41603
52502 63220 74744 85614 96333
4th Prize Rs.200/-
3370 4026 4766 5361 6398 7127 7622
8726 9264 9558
5th Prize Rs.100/-
0520 0797 2079 5090 5489 6420 7088
8541 9157 9924
6th Prize Rs.50/-
0348 2220 3250 4639 6002 7928 9145
0533 2297 3282 4708 6155 7963 9190
0564 2358 3335 4773 6192 8178 9234
0712 2418 3344 4777 6229 8224 9373
0859 2577 3351 4809 6289 8428 9490
0957 2675 3540 4812 6709 8497 9748
1134 2917 3685 4828 6762 8512 9875
1175 2976 4032 4921 6788 8581 9891
1213 3029 4253 4922 6813 8608 9939
1232 3091 4349 4966 6836 8795 9983
1315 3127 4377 5015 6941 8836
1322 3159 4450 5022 7410 8931
1442 3167 4465 5395 7411 8940
1498 3225 4548 5484 7668 8946
1962 3237 4593 5627 7753 8991

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 527903
2nd Prize Rs.7000/- 49334
3rd Prize Rs.3500/-
16245 27523 38653 49843 51166
62294 73524 84120 84704 95312
4th Prize Rs.200/-
0558 1727 2215 5228 5811 6129 6543
6666 9384 9576
5th Prize Rs.100/-
0316 0899 2387 3958 4928 5427 5757
7065 9754 9810
6th Prize Rs.50/-
0034 1550 2727 3930 5286 7061 9032
0054 1559 2859 3946 5722 7109 9162
0062 1585 2908 3974 5896 7122 9619
0282 1645 2950 4024 5907 7273 9668
0287 1760 3115 4337 5949 7323 9703
0525 1767 3134 4477 5998 7658 9744
0822 1824 3311 4531 6016 7905 9762
0836 2012 3398 4589 6024 7965 9914
0869 2191 3404 4637 6066 8000 9919
1053 2298 3548 4733 6204 8163 9941
1157 2305 3665 4850 6263 8355
1196 2309 3739 4870 6617 8448
1218 2328 3789 4930 6667 8499
1260 2343 3798 5043 6679 8599
1300 2519 3853 5179 6951 8809


గోవాలో జరుగుతున్న 'ఇఫి' చిత్రోత్సవాలలో సోమవారం కళాకారులను సన్మానిస్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## డిసెంబర్ 17నుంచి పిసిసి పాదయాత్ర

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చట్టాలను, రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు అన్నీ దోచుకుని దాచుకుంటున్నారని ఆరోపించారు. వాస్తవాలను ఈ రాష్ట్రప్రజలకు వివ రించడానికి ప్రజాచైతన్యం పేరుతో పిసిసి పాదయాత్రను డిసెంబర్ 17వ తేదీ అనంతపురం జిల్లా నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నవరత్నాల పేరుతో జగన్ ప్రజలను మోసం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో పిసిసిఅధ్యక్షుడు పాదయాత్ర అన్నిపార్టీలకు మరణశాసనం అవుతుందని అన్నారు. 2024లో రాష్ట్రంలో టిడిపి, వైసిపిలకు ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నా, పేదబడుగుబలహీనవర్గాలు అభ్యున్నతి జరగాలన్నా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావాలని చెప్పారు. ఈ సందర్భంగా సోమవారం పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్ సమక్షంలో పిసిసి ఎస్సీ విభాగం కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో వైసిపి తిరుపతి పార్లమెంట్ ఎస్సీ విభాగం జిల్లా కార్యదర్శి చిత్తూరు శంకర్ 30మంది అనుచరులతో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి శైలజానాథ్ స్వాగతం పలికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో పిసిసి ఎస్సీ విభాగం కో ఛైర్మన్ శంకర్, కాంగ్రెస్‌పార్టీ చిత్తూరుజిల్లా అధ్యక్షురాలు ప్రమీలమ్మ, తిరుపతి నగర అధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలు 'ఇదేం ఖర్మ'

అంశంపై టిడిపి అధినేత మరో ట్వీట్ చేశారు. రాయలసీమలో నాడు మేము తెచ్చిన పరిశ్రమలు నేడు ఎందుకు వెళ్లిపోయాయి? పెట్టుబడులను తరిమేసంది ఎవరు? సీమ ద్రోహులు ఎవరు? సీమకు పరిశ్రమలు తెచ్చిన మేమా...లేక కాసులకు కక్కుర్తిపడి కంపెనీలను వెళ్ళగొట్టిన మీరా? అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఇక ప్రకాశం జిల్లాలో గిరిజనుల స్మశాన స్థలాన్ని వైసీపీ నేతలు ఆక్రమించడంపై దారుణం అని చంద్రబాబు అన్నారు. ప్రకాశం జిల్లాలో స్మశాన స్థలంపై వైసీపీ పిశాచాలు పడ్డాయి. వైసీపీ స్థానిక నేతలు సమాధులను తవ్వేసి స్మశానాన్ని కబ్జాచేస్తే అధికారులంతా ఏం చేస్తున్నారు? వ్యవస్థలు సమాధి అయిన చోట వచ్చే ఫలితాలు ఇవే అన్నారు. కనీసం ఉన్నతాధికరులైనా ఎలాంటి ఒత్తిళ్ళకు తలొగ్గకుండా చర్యలకు దిగాల్సి ఉందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు. ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి అంటూ హ్యాష్ ట్యాగ్‌తో నారా చంద్రబాబు నాయుడు ట్వీట్లు చేశారు.

### కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.32కోట్లు
మరణాలు-66.26 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 406
మరణాలు - 12

**తెలంగాణలో**
తాజా కేసులు- 7
మృతులు -0

# తిరుపతి ప్రసూతి ఆస్పత్రిలో అమానుషం!



## పురిటినొప్పులతో వచ్చిన మహిళకు నిరాదరణ, ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవం

**తిరుపతి, నవంబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్య హబ్‌గా తయారవుతున్న తిరుపతినగరంలో ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వైద్యులు పురిటి నొప్పులతో వచ్చిన మహిళను తోటి మహిళ వైద్యులు నిరాదరణకు గురిచేశారు. గర్భవతి యువతితో సహాయకులు లేరనే సాకుచెప్పి అడ్మిషన్‌కు నిరాకరించారు. తీవ్రమైన నొప్పులు రావడంతో ఆస్పత్రి ప్రాంగణంలోనే తోటి మహిళ సహాయకుల సాయంతో దుప్పట్లు కనుమరుగు నడుమ ఆమె చిన్నారిపాపకు జన్మనిచ్చింది. అయితే పురిటినొప్పులతో వచ్చిన నిండుగర్భిణిని ఆస్పత్రి వైద్యవర్గాలు సకాలంలో చేర్చుకోలేకపోవడం పట్ల అటు ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు, రాజకీయపార్టీలో విమర్శలు గుప్పించాయి. గర్భిణి అనే ఆదరణ కూడా లేకుండా మానవత్వం మరచి ఈ నిరాదరణకు కారణమైన ఆస్పత్రివైద్యులపై ప్రజలు కూడా ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ మహిళ వలస వచ్చిన కార్మికురాలిగా తెలుస్తోంది. ఈ ఘటన ఆదివారం సాయంత్రం తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి వద్ద జరిగింది. సోమవారం ఉదయం ఈ విషయం వెలుగు చూడటంతో తిరుపతి టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆస్పత్రికి చేరుకుని బాధిత మహిళను పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఇదే విషయంపై తిరుపతి జిల్లా డిఎంహెచ్‌ఓ డాక్టర్ యు.శ్రీహరి కూడా సకాలంలో స్పందించి ఆస్పత్రి వర్గాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసవం జరిగిన తరువాత మహిళను, చిన్నారిపాపను ఆస్పత్రిలోని వార్డుకు తంలించారు. ఈ సంఘటనకు కారణమైన బాధిత ఉద్యోగులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని, పురిటినొప్పులతో వచ్చే మహిళలకు సహాయకులు లేకున్నా ఆస్పత్రిలో అడ్మిషన్ చేసుకునేలా సూచనలు చేస్తామని డాక్టర్ శ్రీహరి మీడియాకు తెలిపారు. ఏది ఏమైనా ఆధ్యాత్మిక, యాత్రాస్థలం తిరుపతి నగరంలో ఈ సంఘటన మాత్రం సంచలనం రేకెత్తించింది.

# మహిళపై సామూహిక అత్యాచారయత్నం

## దిశ యాప్ కాల్‌తో కాపాడిన పోలీసులు
## ముగ్గురు వ్యక్తుల అరెస్ట్
## కావలి డిఎస్పీ ఎం.వెంకట రమణ

**కావలి(నెల్లూరు), నవంబరు 21 ప్రభాతవార్త:** ఓ మహిళపై సామూహిక అత్యాచారయత్నం జరిగింది. బాధితురాలు దిశ యాప్ కాల్ చేసింది. 15 నిమిషాలలో కావలి రూరల్ పోలీసులు ఆ మహిళను కాపాడిన సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ సంఘటన సోమవారం తెల్లవారు జామున శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కావలి మండలం తుమ్మలపెంట సన్‌రైజ్ బీచ్ రిసార్ట్స్‌లో జరిగింది. తీవ్ర సంచలనం సృష్టించిన ఈ ఉదంతంపై కావలి రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో కావలి డిఎస్పీ వెంకట రమణ ఆసక్తికరమైన వివరాలు వెల్లడించారు. కావలి మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఆవుల ప్రసాద్‌కు పరిచయం వున్న నెల్లూరుకు చెందిన ఓ మహిళను ఫోన్ ద్వారా బుక్ చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. 8 వేల రూపాయలకు మాట్లాడుకున్నాడని తెలిపారు. అడ్వాన్స్‌గా మూడు వేల రూపాయలు ఆమెకు ఫోన్‌పే ద్వారా పంపించాడు. ఆదివారం రాత్రి 9గంటలకు ఆ మహిళ నెల్లూరు నుంచి కావలి ఆర్టీసి బస్టాండ్‌కు బస్సులో వచ్చిందని తెలిపారు. కావలి ఆర్టీసి బస్టాండ్ నుంచి ఆవుల ప్రసాద్ తన మోటార్‌సైకిల్‌పై తుమ్మలపెంట గ్రామంలోని సన్‌రైజ్ బీచ్ రిసార్ట్స్‌కు తీసుకెళ్లి 110 గది గల రూమ్‌లో వుంచినట్లు తెలిపారు. కొంత సమయం తర్వాత కావలి మండలం చినరాముడుపాళెం గ్రామానికి చెందిన కొండూరు వెంకటేశ్వర్లు, కాటంగారి శంకరయ్యలు మహిళను వుంచిన గదిలోకి వెళ్లారన్నారు. ఇద్దరు వ్యక్తులు ఆ మహిళను చేతులతో కొట్టి తలను గోడకు వేసి కొట్టి గాయపర్చారన్నారు. ఆ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్నారు. తమతో గడపకు పోతే చంపి సముద్రంలో పారవేస్తామని బెదిరించారన్నారు. ఆమెను గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేసి అత్యాచారయత్నానికి పాల్పడ్డారన్నారు. భయపడిన ఆ మహిళ బాత్‌రూమ్‌లోకి వెళ్లి దిశ ఎస్‌వోఎస్ బటన్‌ను ప్రెస్ చేసిందన్నారు. అది చూసిన ఈ యువకులు ఫోన్ లాక్కున్నారన్నారు. దిశ ఎస్‌వోఎస్ కాల్ సెంటర్ నుంచి ఆమె సెకండ్ ఆప్షన్ క్రింద పెట్టి వున్న స్నేహితుడు మిద్దే శ్రీనాధ్‌కు దిశకాల్ వెళ్లగా అతను పోలీసులకు ఫోన్ కనెక్ట్ చేసి బాధితురాలితో మాట్లాడించార న్నారు. సమాచారం అం దుకున్న పోలీసులు ఆఘమేఘాలపై 12 కిలోమీటర్ల దూరంలో వున్న రిసార్ట్స్‌కు 15నిమిషాలలో చేరుకొని కామంధుల వలలో చిక్కుకున్న ఈ మహిళను రక్షించడం జరిగిం దన్నారు. ఆమె ఫిర్యాదును పురస్కరించుకొని కావలి మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఆవుల ప్రసాద్, కొండూరు వెంకటేశ్వర్లు, కాటంగారి శంకరయ్యలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆపదలో వున్న వారికి దిశ యాప్ కాల్ ఏ విధంగా పనిచేస్తుందో ఈ సంఘటనే ఓ పెద్ద ఉదాహరణ అని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు వారివారి సెల్‌లలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల న్నారు. ఎటువంటి సమస్య ఎదురైనా దిశ కాల్‌కు వచ్చిన క్షణాల్లోపోలీసులు రంగప్రవేశం చేసి రక్షిస్తారన్నారు.

**పోలీసులకు ఎస్పీ రివార్డులు:** సామూహిక అత్యాచారయత్నం నుంచి ఓ మహిళను రక్షించిన సంఘటనలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, కావలి రూరల్ ఎస్‌ఐలు యం.



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ వెంకటరమణ

వెంకట్రావు, జి.వీరేంద్రబాబు, ఎఎస్‌ఐ ఎ.శివయ్య, కానిస్టేబుళ్లు జి.మురళి, ఎస్.రాజేష్, ఎన్.వి. కృష్ణమ్మ, ఎస్.కె.షర్మిల, యం.విష్ణులను కావలి డిఎస్పీ వెంకట రమణ ప్రత్యేకంగా అభినందించారు. వీరందరికి జిల్లా ఎస్పీ రివార్డులు ప్రకటించారని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీతో పాటు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం. రాజేష్, కావలి రూరల్ ఎస్‌ఐలు యం.వెంకట్రావు, జి.వీరేంద్రబాబులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సిఎం జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ, నవంబరు 21 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఏపీ సీఎం జగన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో మత్స్యఉత్పత్తి, మార్కెటింగ్ రంగంలో రాష్ట్రాన్ని ముందంజ నింపేందుకు నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు అడుగులు వేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ స్పష్టంచేసారు. ఆక్వారంగంలో అద్భుతమైన ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

మత్స్యకారులకు అత్యంత ప్రయో జనాన్ని కల్పించే దిశలో రూ.3000కోట్లు వ్య యం తో ఎనిమిదిఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తున్నట్లు తెలి పారు. మత్స్య కారులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేసారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు: మంత్రి సీదిరి అప్పలరాజు

**సచివాలయం. నవంబరు 21 ప్రభాతవార్త:** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టడం శుభపరిణామమని పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అనా న్నరు. మత్స్యకార భరోసా, డీజిల్ సబ్సిడీ, ఎక్స్‌గ్రేషియా లాంటి అనేక పథకాలను మత్స్యకారులకు అందజేస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఉపాధి కోసం ఏ మత్స్యకారుడు వలస వెళ్ల కూడదనే మంచి ఉద్దేశంతో హార్బర్‌లు మంజురు చేసిన ప్రజానాయుడు సీఎం జగన్ అన్నారు. ఇప్పటికే నెల్లూరు జిల్లా జువ్వలదిన్నెలో , బాపట్ల జిల్లా నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడలో హార్బర్‌ల నిర్మాణాలు ప్రారంభమైనాయన్నారు. అందులో భాగంగానే బియ్యపుతిప్ప హార్బర్‌ల నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. ఈ హార్బర్ నిర్మాణానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వలేమంటే, సీఎం జగన్ ఒక ్క మాట చెప్పారు. కేంద్రం సహకరిస్తే వారి సహకారంతో చేద్దాం, లేకుంటే పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో చేద్దామన్నారన్నారు. ఆక్వారంగంలో ఒడిదుకుడులు చూస్తున్నాం, అన్ని రాష్ట్రాలల్లో ఇదే పరిస్థితి. అయితే రైతులకు మంచి జరగాలనే ఉద్దేశంతో ఖచ్చితమైన ధర నిర్ణయించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అన్నారు. ప్రతి రైతు అభివృద్ధి చెందుతూ లాభాల్లో ఉండాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆక్వాయూనివర్సిటీ మత్స్యకారుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఏపీ ప్రపంచానికే దిక్సూచిగా మారబోతుందని మంత్రి సీదిరి అన్నారు.

# వివేకా హత్య కేసు బదలీపై సుప్రీం తీర్పు 28న

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు దర్యాప్తును మరో రాష్ట్రానికి బదిలీ చేయాలనే పిటిషన్‌పై ఈ నెల 28న తీర్పు ఇవ్వనున్నట్లు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది, వాస్తవానికి ఈ రోజు తీర్పు ఇవ్వనున్నట్లు గతంలో సుప్రీంకోర్టు గతంలో వెల్లడించింది. అయితే మరో పర్యాయం వారంపాటు తీర్పును వాయిదా వేసింది. ఈ మేరకు జస్టిస్ ఎంఆర్‌షా జస్టిస్ ఎంఎం సుందరేష్‌ల ధర్మాసనం వెల్లడించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌ను కూడా సుప్రీం కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ రద్దు విషయం కూడా హత్య కేసు దర్యాప్తు బదిలీ అంశంతో ముడిపడి ఉన్నందున అదే రోజు విచారణ చేపడతామని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఎంఎంవిఐల పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసిన హైకోర్టు

**విజయవాడ,నవంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ విడుదలచేసిన రోడ్డు రవాణా సంస్థలో ఎంవీఐల పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర హైకోర్టు తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ పరీక్ష ప్రశ్నా పత్రం ఆంగ్లంలో ఉంటుందన్న నోటిఫికేషన్‌లోని కీలకంశాన్ని సవాల చేస్తూ కాశీ ప్రసన్నకుమార్ అనే యువకుడు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా ప్రశ్నా పత్రాన్ని ఇస్తా మనడాన్ని ఫిర్యాదుదారు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకుని వెళ్ళారు. ప్రశ్న పత్రం ఇంగ్లీషులో ఇవ్వడంమ రాజ్యాంగ విరుద్ధమని ఫిర్యాదు తన న్యాయవాది ద్వారా హైకోర్టులో వాదనలు విన్పించారు. న్యాయవాది వాదనలతో ఏకీభవించిన హైకోర్టు ధర్మాసనం నోటిఫికేష్ తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. దీనిపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను హైకోర్టు ఆదేశించింది. దీంతో సహాయ మోటర్ వాహన ఇన్‌స్పెక్టర్ భర్తీకి ఆటంకం ఏర్పడింది. హైకోర్టు విచారణను వాయిదా వేసింది. తదుపరి విచారణలోపు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కౌంటరు దాఖలు చేయాల్సి వుంది.

# కార్తీక మాసం చివరి సోమవారం పోటెత్తిన భక్తులు



సోమవారం గేట్ల వద్ద హోంగార్డుతో వివాద పడుతున్న భక్తులు

## అడ్డదారి దర్శనాలపై శివమెత్తిన భక్తులు, హోంగార్డుపై తిరగబడ్డ భక్త జనం

**శ్రీకాళహస్తి, నవంబరు 21 ప్రభాతవార్త:** కార్తీక మాసం అంటే మహిళా భక్తులకు ఎంతో భక్తిభావం. కార్తీకమాసంలో శివాలయంలో దీపం వెలిగిస్తే ముక్తి మార్గం అని భావిస్తారు. అయితే ఈ ఏడాది కార్తీక మాసం నాల్గవ సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. అయితే ఇక్కడ గతంలో వ్యవస్థ నేడు గాడి తప్పింది. సంస్కరణల ముసుగులో పలు మార్పులు చేర్పులు ఓ వైపు. ఇక అదే స్థాయిలో గత రెండేళ్లలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారి వ్యవస్థ వేళ్లు నాటుకుంది. రెగ్యూలర్ అధికారులు, ఉద్యోగుల్ని ఉచిత సేవకులు నిలదీసే దుస్థితికి చేరుకుంది. ఈ నేపధ్యంలో సోమవారం గేట్లను మూసివేయటంతో ప్రత్యేక దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు హోంగార్డుపై తిరగబడ్డారు. ఉన్న ఒకే దారితో కొందరు దళారులు, పిఆర్‌ఓ కార్యాలయం సిబ్బంది పదుల సంఖ్యలో తీసుకెళుతుండగా గంటల తరబడి గేట్ల వద్ద నిరీక్షిస్తున్న భక్తుల ఓపిక నశించింది. ఒక్క సారిగా తిరగబడ్డారు. అయితే అక్కడే పర్యవేక్షిస్తున్న ధర్మకర్తల మండలి చైర్మెన్ ప్రేక్షక పాత్ర వహించారు. తప్ప భక్తుల తిరుగుబాటును నివారించలేకపోయారు. కార్తీకమాసంలో సోమవారాలు ఆలయాలు మహిళా భక్తులతో దీపాల శోభతో కళకళలాడాయి. నాలుగో సోమవారం భక్తులు సునామిలా తరలి వచ్చారు. దాంతో నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఆలయంలో సంస్కరణలు భక్తులకు వెతలు మిగిల్చాయి తప్ప సుదర్శనం అవకాశం కల్పించలేదు.

**శివాలయాలకు నిలయం తూర్పు మండలాలు:** పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు శివాలయాలకు నిలయంగా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నెలరోజులు మహిళా మనోభావాలకు అనుగుణంగా దీపాల ఏర్పాటుకు ప్రత్యేక అవకాశం కల్పించారు. కార్తీకపౌర్ణమికి ఆలయం నిర్వహించే కార్యక్రమాలు కూడా ఈఏడాది సంపూర్ణ చంద్రగ్రహణంతో నిర్వహించలేక పోయారు. నారదపుష్కరణిలో అఖండ దీపం, భక్తకన్నప్ప కొండపై దీపాల వెలిగింపు నిర్వహించలేక పోయారు. మొక్కుబడిగా సాగాయి. అఖండదీపారా ధన ఊసేలేదు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్ర మాలో కార్తీకమాసం ఆకట్టుకుంది.

**గుడిమల్లం..**నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం గుడిమల్లం పరశురామేశ్వరాలయంకు కార్తీకమాసంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు విశేషసంఖ్యలో వచ్చారు. కాగా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసంపాళెంలో శివాలయం, చుట్టుపక్కల గ్రామాలకు కేంద్రంగా ఉంది. ఇక ఊరందూరులోని నీలకంఠేశ్వరాలయం ఉంది. రెండేళ్ళుగా కరోనా, వర్షాలతో హాజరు కాలేని మహిళలు ఈ ఏడాది సోమవారం ఒక్క సారిగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. ఇక తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలిలో వెలసిన అగస్త్యేశ్వరాలయం, స్వర్ణముఖి పరీవాహక ప్రాంతంలో ఉన్న అర్ధనారీశ్వరాలయం, చిన్నసింగమాలలోని వీరభద్రస్వామి ఆలయం, కాసరంలోని శివాలయం, తొట్టంబేడులోని పురాతన శివాలయంలో భక్తులు పొట్టెత్తారు. వరదయ్యపాళెం మండలంలోని శివాలయాలు కూడా భక్తులతో కళకళలాడాయి.



# వసంతమండపంలో శాస్త్రోక్తంగా ధన్వంతరి పూజ

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ధార్మిక సంస్థ టిటిడి చేపట్టిన విష్ణుపూజల్లో భాగంగా సోమవారం తిరుమల వసంతమండపంలో ధన్వంతరి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు వసంతమండపంలో శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామిని కొలువుదీర్చి అభిముఖంగా ధన్వంతరిస్వామిని వేంచేపుచేశారు. వైఖానస ఆగమసలహాదారుడు ఎన్వీ మోహనరంగాచార్యులు ఆధ్వర్యంలో విష్ణుపూజా సంకల్పం చేసి ప్రార్ధనాసూక్తం, సంకల్పం చేశారు. ఆ తరువాత ధన్వంతరి అష్టోత్తర శతనామావళి, ధన్వంతరి మంత్ర పారాయణం నివేదన, హారతి సమర్పించారు. అనంతరం క్షమాప్రార్ధన, మంగళంతో పూజ ముగించారు.

క్షీరసాగర మథనంలో చివరగా శంఖు చక్రాలు, అమృతకళశంతో ఉద్భవించిన ధన్వంతరి స్వామి ఆయుర్వేద విద్యకు ప్రసిద్ధి. శ్రీమహావిష్ణువు అవతారం. ధన్వంతరి పూజల వల్ల ప్రాణికోటికి హాని కలిగించేవి నశించి సంపూర్ణ ఆరోగ్యం, సౌభాగ్యాలు చేకూరుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపాఠశాల వేదపండితులు, ఆలయ అర్చకులు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఇఓ సతీమణి పాల్గొన్నారు.

# పులికాట్ సరస్సులో దారితప్పిన బోటు

- 50 మందికి తప్పిన ప్రమాదం
- అందులో 30 మంది బడిపిల్లలు
- సోమవారం మధ్యాహ్నం గంటసేపు హాహాకారాలు

**తడ, నవంబరు 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సరిహద్దుల్లో సోమవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా తడ మండలానికి చెందిన 50 మంది ప్రయాణికులు, బడిపిల్లలు పులికాట్ సరస్సులో దారితప్పారు. తుపాను వాతావరణ హెచ్చరికలు ఉన్నప్పటికీ తమ బతుకు కోసం, బడి కోసం దీవిని దాటుకొని గట్టుకు వచ్చి తిరిగి వెళ్లే సమయంలో వీరు ప్రమాదంలో చిక్కుకున్నారు. భారీ వర్షంకురవకపోయినా ఈదురుగాలులు, చలిగాలుల మధ్య పడవ ప్రయాణం ప్రమాదకరమే అయినా, అధికార యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసినా వారికి అంతకన్నా దిక్కులేదు. తడ మండలం భీములవారిపాలెం నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు ఇరకం దీవిలోని తిరువెంకటనగర్ కుప్పానికి ప్యాసింజర్ బోటు పయనమైంది. అందులో ఆరంబాకం, బీవీపాలెంలలో చదువుకునే 30 మంది పిల్లలు, తడ, గుమ్మిడిపూడి ప్రాంతాల్లో చేపలు విక్రయించుకునేందుకు వచ్చి తిరిగి వెళుతున్న 20 మందికి పైగా మహిళలు ఉన్నారు. వీరితో పాటు కూరగాయలు, బియ్యంబస్తాల వంటివి ఈ పడవలో వేసి గాలిలోనే పయనమయ్యారు. బీవీ పాలెం, ఇరకం దీవుల మధ్య 7కిలోమీటర్ల దూరం ఉంటుంది. 45నిమిషాల ప్రయాణం. అయితే సరస్సు మధ్యలోకి ఈబోటు వెళ్లేసరికి బోటుకు సంబంధించిన ఫ్యాన్ ఊడిపోయినట్లు ప్రయాణికులు తెలిపారు. దీనితో ఈ బోటు దిశమారింది. గాలి వేగం పెరగడంతో ఒక కిలోమీటరు దూరంపాటు గాలిలోనే కొట్టుకెళ్లిపోయింది. బోటులో ఉన్నవారు కాపాతుంగో..కాపాతుంగో అంటూ తమిళంలో కాపాడండి..కాపాడండి అని కేకలు పెట్టారు. పడవలోని వారు ఈ దృశ్యాలను వీడియోకూడా తీశారు. ఇరకం దీవికి టెలిఫోన్‌లో సమాచారం అందించి మరో బోటును రప్పించుకునే ప్రయత్నం చేశారు. బోటులో చిన్న పిల్లలు ఉన్న కారణంగా, ప్రస్తుతం పులికాట్ సరస్సు సముద్రంలాగా ఉధృతంగా ఉండటంతో ఈ సంఘటన గురించి తెలుసుకున్న వారుభయపడ్డారు. ఎట్టకేలకుబోటు ఫ్యాన్‌ను పడవ సిబ్బంది సిద్ధం చేసి దిశను మళ్లీ మార్చుకొని తిరువెంకటనగర్ పడవల రేవువరకు తీసుకెళ్లడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

ఈ వారం వ్యవధిలో ఇరకందీవి వాసులు ప్రమాదంలో చిక్కుకోవడం ఇది రెండోసారి. ఇటీవల తమిళనాడు లోని సున్నాంబు గోళం పాఠశాలకువెళ్లి ఇరకందీవి పిల్లలు వెనుతిరిగి వస్తుండగా బోటులో చిక్కుకుపోయారు. రాత్రిపూట మాత్రమే వారికి తిరిగి గట్టును చేరే అవకాశం లభిం చింది. ఇరకందీవిలోని తిరువెంకటనగర్‌లో బడి ఉన్నా, అందులో పాఠాలుచెప్పడానికి టీచర్లు ముందుకు రావడంలేదు. డిప్యుటేషన్ల మీద అక్కడికి అయ్యోర్లను పంపిస్తున్నామని అధికారులు చెప్తున్నప్పటికీ అది కార్యరూపం దాల్చడంలేదు. ఈ కారణంగా దీవికి రెండువైపులా సున్నాం బుగోళం, ఆరంబాకం, భీముల వారిపాలెంలలో చదువుకుంటున్నారు. ఈ సంఘటనల తర్వాతఅయినా ఉన్నతాధికారులు స్పందించి ఇరకందీవి బాగోగులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.



# అన్నమయ్యకాలిబాట అభివృద్ధికి కృషి

## ప్రభుత్వం, టిటిడి బోర్డు సానుకూలత: కడప జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి

**తిరుమల,నవంబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** పదకవితాపితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యులు తిరుమలకొండకు అనేక దఫాలుగా నడచివచ్చిన కాలిబాట (అన్నమయ్యమార్గం)మార్గాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా కృషి జరుగుతోందని వైఎస్‌ఆర్ కడపజిల్లా జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి ఉద్ఘాటించారు. పవిత్రమైన ఈ మార్గాన్ని భక్తులకు ఉపయోగకరంగా తీసుకురావాలనే సంకల్పంతో గత రెండు దశాబ్దాలుగా రాజంపేట నుంచి తిరుమలకు శేషాచలం అటవీప్రాంతంలో వేలాదిమంది భక్తులతో కలసి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా దీక్షతో కాలినడకన ఏడుకొండలకు చేరుకుంటున్నామన్నారు. ఇప్పటికే అన్నమయ్య నడచివచ్చిన ఈ మార్గాన్ని అభివృద్ధి చేసే విషయంలో గత ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డికూడా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆ తరువాత ముఖ్యమంత్రులు వచ్చినా తమ కాలి నడకను మరవలేదన్నరు. 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కడప జిల్లాకు చెందిన తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావడంతో ,టిటిడి పాలకమండలి దృష్టికి అన్నమయ్యకాలిబాట మార్గం అభివృద్ధి విషయంగా తెలియజేశామన్నారు. అటు ప్రభుత్వం ఇటు టిటిడి పాలకమండలి సానుకూలంగా స్పందించి, కాలిబాట మర్గాన్ని అభివృద్ధిచేసేందుకు చొరవ తీసుకున్నారని అన్నారు. ఇదే సంకల్పంతో ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, రాబోయే తరాలు వాళ్ళు కాలిబాటను వినియోగించుకునేలా చూస్తామన్నారు. తనతో బాటు ఎంతో భక్తితో కాలినడకన అన్నమయ్య మార్గంలో వేలాదిమందితో నడచివస్తున్న రాజంపేట పరిసరాల వాసులకు దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కలగాలని, అందరితో కలసి ఆ స్వామిని దర్శించుకుంటామని ఆకేపాటి అమరనాధరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం కడపజిల్లా కుక్కలదొడ్డి నుంచి అటవీమార్గంలో నడచివచ్చిన వీరికి రాజంపేట ఎమ్మెల్యే, టిటిడి పాలకమండలి సభ్యుడు మేడా వెంకట మల్లికార్జునరెడ్డి ,ఆకేపాటి కుటుంబసభ్యులు సాదర స్వాగతం పలికారు. ఆ వేంకటేశ్వరునిపై 32వేలు సంకీర్తనలు రచించిన అన్నమయ్య జ్ఞాపకార్థం కాలిబాటను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకుంటామని అన్నారు.

# సౌండింగ్ రాకెట్ నుంచి.. ప్రైవేటు రాకెట్ దాకా

## భారత్‌లో తొలి ప్రయోగం జరిగి 60యేళ్లు

**శ్రీహరికోట (తడ), నవంబరు 21 ప్రభాతవార్త:** అది 1963 నవంబర్ 21. కేరళలోని సముద్రం ఒడ్డున తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషన్ నుంచి భారత తొలి సౌండింగ్ రాకెట్ ప్రయోగం జరిగిన రోజు. ప్రకృతి రమణీయత మధ్య కేరళలో ఈ రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లినప్పుడు దేశం మొత్తం ఆసక్తిగా ఆ ప్రయోగంపై దృష్టి పెట్టింది. ఆ గఘన చరిత్ర జరిగి సోమవారానికి 59 ఏళ్లు పూర్తయి 60వ ఏడు మొదలైంది. ఈ నెల 18న శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి భారతీయ మొట్టమొదటి ప్రైవేటు రాకెట్ విక్రమ్-ఎస్ అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లి మరో చరిత్రకు నాంది పలికింది. మొదటిది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో జరిపిన ప్రయోగం కాగా, రెండోది హైదరాబాద్‌లోని స్కై రూట్ స్టార్టప్ సంస్థ స్వయంగా తయారు చేసి ఇస్రో రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి ప్రయోగించింది. ఈ రెండు రాకెట్ల ప్రయోగాల మధ్య భారత అంతరిక్ష పరిశోధన యజ్ఞం ఎన్నో కొత్త పుంతలు తొక్కింది. సౌండింగ్ రాకెట్లతో మొదలుపెట్టి శ్రీహరికోటలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం ఏర్పడింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట దీవుల్లో షార్ కేంద్రం ఏర్పడిన తర్వాత ఇస్రో ఎన్నో గఘన విజయాలు సాధించింది. అనంతరం సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్‌గా షార్‌కు పేరు మారింది. కేరళలోని తుంబా రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రతిష్టాత్మకమైన విక్రమ్ సారాభార్ స్పేస్ సెంటర్‌గా దినదినాభివృద్ధి చెందింది. అక్కడ రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన కీలక చర్చలు, పరిశోధనలు ఎప్పటికప్పుడు జరుగుతుంటాయి. ఇటు షార్‌లో స్వదేశీ, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలతో పాటు ప్రస్తుతం ప్రైవేటు రాకెట్లను కూడా ప్రయోగించే సామర్థ్యం కలిగి ఉంది. ఈ రెండు సౌండింగ్ రాకెట్లు అతి చిన్నవే అయినప్పటికీ ఇస్రో అభివృద్ధి ఎస్‌ఎల్‌వీ, ఎఎస్‌ఎల్‌వి, పిఎస్‌ఎల్‌వి, జిఎస్‌ఎల్‌వి, మార్క్3, ఎస్‌ఎస్‌ఎల్‌వి వంటి విభిన్న అతి పెద్ద రాకెట్ల ప్రయో గంతో ప్రపంచ అగ్రదేశాలకు పోటీ ఇస్తున్నాం.

ఈ కారణంగా సోమవారం భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటతో పాటు దేశంలోని వివిధ ఇస్రో విభాగాలలో కూడా తమ మొదటి సౌండింగ్ రాకెట్ ప్రయోగం గురించి చర్చించుకున్నారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి 60వ సంవత్సరం ప్రారంభమైన కారణంగా దీన్ని ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు.




1963 నవంబర్ 21న తుంబా లాంచ్‌ప్యాడ్‌పై మన తొలి సౌండింగ్ రాకెట్, సముద్రం ఒడ్డున అంతరిక్షంలోకి దూసుకెళ్తున్న 1963 నాటి రాకెట్

వార్త

సముద్రతీరాన్ని దాటిపోయేవారు భిన్న ప్రదేశాలను మారుస్తారే కానీ, తమ అభిప్రాయాన్ని మాత్రం మార్చుకోరు.

-హోరేస్

# రాజకీయ అవినీతే అసలు సమస్య!

అవినీతి,అభివృద్ధి కలిసిపయనించలేవు. అవినీతి పెరిగేకొద్దీ అభివృద్ధికి తూట్లు పడక తప్పదు. అభివృద్ధి ముందుకు నడిచేకొద్దీ అవినీతి వెనక్కి గుంజుతూ ఉంటుంది. కానీ అభివృద్ధి ఎక్కడ ఉంటుందో అవినీతి కూడా అక్కడే ఏదో ఒక రూపంలో ఉంటుంది. అభివృద్ధిపనులు,సంక్షేమకార్యక్రమాలు చేపట్టి నిధులు వెచ్చించకపోతే అసలు అవినీతి తలెత్తే ప్రసక్తే ఉండదు.అలాని సంక్షేమ ప్రభుత్వాలుప్రజాహిత కార్యక్రమాలు అభివృద్ధికి సోపానాలైన రహదారులు, పరిశ్రమలు, ప్రాజెక్టులు తదితర విషయాల్లో చొరవ తీసుకొని నిధులు కేటాయించి కార్యక్రమాలు చేపట్టకపోతే అసలు ప్రజాస్వామ్యానికే అర్థం ఉండదు.అయితేఇందులో ప్రజాధనం ఏమాత్రం దుర్వినియోగంకాకుండా పక్కదారి పట్టకుండా కాపాడాల్సిన గురుతర బాధ్యత అటు పాలకులకు, ఇటు అధికారగణంపైనే.కానీ అందులో అటు పాలకులు ఇటు అధికారగణం విఫలమవుతున్నారనే విషయం చెప్పకతప్పదు.చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. కేసుల మీద కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ అవినీతిని అడ్డుకోలేకపోతున్నాయి సరికదా పొగమంచులా అవినీతి సర్పం విస్తరించిపోతున్నది. అందులోనూ కీలక బాధ్యతలు నిర్వహించే పాలక పెద్దలే అవినీతిలో కూరుకుపోతున్నారు. కంచె చేను మేసినట్లుగా ప్రజాధనానికి కాపలా ఉండాల్సిన కొందరు పెద్దలే అవినీతి బకాసురులుగా అవతారం ఎత్తుతున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న రాజకీయ పెద్దలు ఈ అవినీతి కుంభకోణాల్లో ఇరుక్కుపోయి కేసుల దర్యాప్తుపేరుతో ఏళ్లతరబడి కాలం గడుపుతున్నారు. న్యాయస్థానాల్లో కూడా చాలీచాలని సిబ్బంది, తదితర కారణాలుగా దశాబ్దాల తరబడి కేసులు కొనసాగుతున్నాయి.తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలితకు సంబంధించిన ఆదాయానికి మించిన అక్రమాస్తుల కేసులో ఆమె మరణించిన తర్వాత తీర్పురావడంతో ఆమె పేరు తొలగించి అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళతోపాటు మరో ఇద్దరికి పదికోట్ల రూపాయల జరిమానా, నాలుగేళ్ల జైలు శిక్షలు అత్యున్నత న్యాయస్థానం విధించింది. ఒక్క తమిళనాడులోనే కాదు దేశంలోని అనేక మంది నాయకులు, ముఖ్యమంత్రులుగా పనిచేసినవారు అవినీతికేసులు ఎదుర్కొంటున్నవారిలో ఎందరో ఉన్నారు.గడ్డికుంభకోణం ఆరోపణలు ఎదుర్కొని ముఖ్యమంత్రి పదవితోపాటు రాజకీయ ప్రాబల్యాన్ని, ప్రజాభిమానాన్ని కోల్పోయిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఇప్పటికీ ఆరోపణల నుంచి బయటపడలేకపోతున్నారు. హర్యానాలో 2000 ప్రాంతంలో ఉపాధ్యాయుల నియామకంలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పటి ముఖ్యమంత్రి ఇండియన్ నేషనల్ లోక్‌దళ్‌పార్టీ ఓంప్రకాశ్ చౌతాల విచారణ ఎదుర్కోవలసి వచ్చింది. 2013లో ఓంప్రకాశ్ చౌతాలతో పాటు ఆయన కుమారుడిని,మరికొందరిని దోషులుగా నిర్ధారించింది.అంతకుముందు కర్ణాటక గనుల కేటాయింపులో అప్పటి ముఖ్యమంత్రిపై కూడా ఆరోపణలు వెలువడ్డాయి. అయితే కేసు రుజువు కాకపోవడంతో కొట్టివేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి వీరభద్రసింగ్ ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలకు విచారణ ఎదుర్కొన్నారు. ఇక జార్ఖండ్ ముఖ్యమంత్రి మధుకోడపై కూడా బొగ్గు గనుల కేటాయింపులో ఆరోపణలు ఎదుర్కొని జైలుపాలయ్యారు. మొన్న తాజాగా అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ కీలకనేత పార్థా ఉపాధ్యాయుల నియామకంలో భారీఎత్తున ముడుపులు వసూలు చేశారని అరెస్టు అయ్యారు. ఆయన ఇంకా జైలులోనే ఉన్నారు. అయితే మొన్న తాజాగా ఆయనకు జైలులో అందుతున్న సౌకర్యాలపై వీడియో ఒకటి బయటకు రావడంతో కలకలం రేపింది. ఇవి కేవలం బయటపడిన రాజకీయ అవినీతి కేసులు మాత్రమే. ఇక వెలుగుచూడని కుంభకోణాలు ఎన్ని ఉన్నాయో చెప్పలేం.ఇటీవల కాలంలో ఇది శృతి మించిపోతున్నది. మొన్న తెలంగాణలో ఎమ్మెల్యేలను కొనుగోలుకు వందల కోట్లు చెల్లించేందుకు సిద్ధమైన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు జరుగుతున్నది. ఏదిఏమైనా దేశంలో రాజకీయ అవినీతి రానురాను పరాకాష్ఠకు చేరిపోతున్నది. ఇందుకు ముఖ్య కారణం కష్టపడకుండా డబ్బు సంపాదించాలనే దురాశ పెరగడమేకావచ్చు.కీలక పదవులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు,మరికొందరు రాజకీయనాయకులు, దళారులు ఈ దురాశకు అతీతులు కాకపోవడం వల్లనే ఈ దుష్ప్రభావం సమాజంపై పడుతున్నది. దీనికితోడు రాజకీయాలు అత్యంత ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ముందు పెట్టుబడి, ఆ తర్వాత రాబడి, తిరిగి పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా రూపాంతరం చెందాయి. మొన్న మునుగోడు ఎన్నికల్లో కేవలం యేడాదిలోపే ఉండే కాల పరిమితికి ఏకంగా అందరూ కలిసి ఐదు వందల కోట్ల రూపాయలకుపైగా ఖర్చుపెట్టారంటే ప్రజాస్వామ్యం ఎంతగా వర్ధిల్లుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అన్నిటికంటే ముఖ్యంగా రాజకీయ అవినీతిని కట్టడి చేస్తే కిందిస్థాయిలో నియంత్రించడం అంత పెద్ద కష్టంకాకపోవచ్చు. అమెరికా, జపాన్ లాంటి దేశాల్లో లంచాల కేసులపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. చైనాలో లంచగొండినేతలకు అధికారులకు భారీ జరిమానాలతోపాటు కొన్ని సందర్భాల్లో మరణశిక్ష కూడా విధిస్తున్నారు. ఒక్కటి మాత్రం వాస్తవం. ఎంత అభివృద్ధి చేసినా, ఎన్ని పథకాలు ప్రకటించినా వేల, లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా అవినీతిని అదుపుచేయకపోతే వ్యర్థమనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

> ప్రతిభ గనిలోని బంగారం వంటిది అయితే, తెలివి ఆ బంగారాన్ని బయటకు తెచ్చే కార్మికుని వంటిది.




బ్లెస్సింగ్టన్

> యుద్ధ కాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ

## ప్రజావాక్కు



### రాహుల్ అసందర్భపు వ్యాఖ్యలు

కాంగ్రెస్‌పార్టీ నేత రాహుల్‌గాంధీ తనభారత్ జోడో యాత్రలో స్వాతంత్ర్య సమరయోధుడు వీర సావర్కర్ అండమాన్ జైలు శిక్ష తగ్గింపు కొరకు బ్రిటిష్ ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పాడంటున్న అసందర్భ వ్యాఖ్యలుసరికాదు. ప్రజలకు సంబంధం లేనిసమస్యలను వదిలి పాతచరిత్రలు తవ్వుకుంటే లాభమేమిటి? సిద్ధాంతాలను, వివాదాలను పక్కన పెడితే వీర సావర్కర్ స్వాతంత్ర్య పోరాట యోధుడే గాని నేరస్తుడు కాదు. ఆనాటి జైళ్లు నరకానికి నకళ్లు.ఇప్పటిలాపరపతిని బట్టి సకల సౌకర్యాలు పొందే అవకాశాలు లేవు. కొంత ఛాందస భావాలున్నా సామాజిక సేవా కార్య క్రమాల్లో విపత్తులు సంభవించినప్పుడు కూడా ఆసంస్థ తనవంతుసేవలు అందిస్తూనేఉంది. ఇక లౌకికవాదులు ఉమ్మడి పౌర చట్టం,హిజాబ్ వంటి విషయాల్లోనూ హిందూ వ్యతిరేకులుగా కనిపిస్తారు.ఫలితంగా నేడు సామాన్య హిందువులు సైతం బిజెపిని తమ మద్దతుదారుగా భావిస్తుంటే మైనార్టీలు కూడా బిజెపిని గుడ్డిగా ద్వేషించడం లేదు.

-తిరుమలశెట్టి సాంబశివరావు, నరసరావుపేట

### ఇదీ ఒక గెలుపేనా?

మునుగోడు ఉప ఎన్నికలలో గెలిచినందుకు టి.ఆర్.ఎస్ శ్రేణులు గ్రాండ్‌గా విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు. వారి సంబరాలు అంబరాన్నిఅంటాయి.అయితే న్యాయంగా, ధర్మంగా గెలిస్తే వాళ్ల పండగ చేసుకోవడంలో తప్పు లేదు కానీ అధికార దుర్వినియోగం,అక్రమాలకుపాల్పడి ఓటర్లకి డబ్బులు, మద్యం, మాంసం పంచి పెట్టి, టి.ఆర్.ఎస్ చేసిన పనులన్నీ బిజెపికూడా చేసింది.ఎలాగైనా గెలవాలని తీవ్రంగా ప్రయత్నించింది. ఈ ప్రయత్నాలకు మునుగోడులో రాజగోపాల రెడ్డికి గల పేరు ప్రతిష్ఠలు అక్కడి ప్రజల ప్రేమ,అభిమానం,తోడవడంతో ఆయనకి 86 వేలకుపైగా ఓట్లు పోలయి రెండోస్థానం దక్కింది.అయితే ఏడాదిభాగ్యం కోసం అధికార, ప్రతిపక్ష పార్టీలు వారు ఇంత కష్టపడడం ఎందుకో అర్థం కావడం లేదు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

### వివరాలు చెప్పడానికి ఇబ్బంది ఎందుకు?

మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో అనుమతించిన మొత్తంకంటే అధికంగా అప్పుతీసుకోగా,రాష్ట్ర ఆర్థిక మంత్రి అన్నిరాష్ట్రాలు అప్పు చేస్తున్నాయని సమర్థించుకుంటున్నారు.అలా అయితే తీసుకువచ్చిన అప్పు వివరాలు గోప్యంగా ఉంచవల్సిన అవసరం ఏముంది? కేంద్ర తనిఖీ సంస్థ కాగ్ అడిగిన సమాచారం కూడా సమగ్రంగా ఇవ్వకుండా దాయడమెందుకు? అభివృద్ధి కార్యక్రమాల జాడలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### విచారణ ప్రక్రియ వేగవంతం కావాలి!

హెటిరో,అరబిందో సంస్థలకు జెడ్చర్ల ఎస్.ఈ.జడ్‌లో భూకేటాయింపుల్లో క్విడ్ ప్రొకోజరిగిందని సుప్రీంకోర్టు తాజాగా వెల్లడించిన తీర్పులో చెప్పడం జరిగింది.ఈ కేటాయింపులు జరిగి పది సంవత్సరాలైనా కేసులు ఇంకా విచారణ దశలోనే ఉండటం మన న్యాయవ్యవస్థ బలహీనతకు అద్దం పడుతు న్నది. మరోవైపు ప్రధానమంత్రి అవినీతిపరులను వదలొద్దని నొక్కివక్కాణిస్తుంటే అవినీతి ఆరోపణలనెదుర్కొంటున్న వారు తమ అక్రమ సంపాదనతోమరింత బలవంతులుగా ఎదిగి వ్యవస్థలనే శాసిస్తున్నారు. ఇప్పటికైనా వివిధ న్యాయస్థానాల్లో జడ్జిల పోస్టులు పూర్తిగా భర్తీ చేసి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రజాప్రతినిధులకేసులను సత్వరమే పరిష్కరించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రహదారి మీద ధాన్యం ఆరబోత

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న ప్రధాన రహదారులు, వివిధ పట్టణాలు, నగరాలు, మండలాలను కలిపే రహదారుల మీద వ్యవసాయ దారులు ధాన్యం ఆరబోసి, వాని పక్కన బండరాళ్లు పెడుతుండడంతో ఆయా మార్గంలగుండా ప్రయాణించేవారు ప్రమాదానికి గురిఅవుతూ, మరణించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం వద్ద రోడ్ మీద ధాన్యం ఆరబోయడం అదే మార్గంలోకార్‌లో ప్రయాణిస్తూ నలుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. అలాగే ప్రతీరోజూ ఏదో ఒక చోట ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయి. రాత్రివేల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.ఏ సీజన్‌లో వేసే పంటను ఆ సీజన్‌లోరోడ్ల మీద ఆరబోస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు, పోలీసు శాఖ స్పందించి రైతులు ధాన్యాన్ని ఆరబోయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వెకిలి వ్యాఖ్యలు అవసరమా?

రాష్ట్రంలో ప్రతిపక్ష నేత పర్యటనలకు వస్తున్న స్పందన చూసి పాలక పక్షనేతలు చాలా ఒత్తిడికి గురవుతున్నారు. చంద్రబాబు మాటలుప్రజలునమ్మరని,ఆయననైరాశ్యంలో ఉన్నారని మంత్రులు ఏవేవో వెకిలి, చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారు. అదే నిజమైతే ఆయన పర్యటనలను అడ్డుకోవడమెందుకు? ఆయనపై రాళ్లు వేయించడమెందుకు? మూడున్నర సంవత్సరాలుగా ప్రజలకు చేసినమేలు,రాష్ట్రాభివృద్ధికి ఏమిచేశారోచెప్పుకోలేక ముఖ్యమంత్రి మెప్పు కోసం నానా తంటాలు పడుతున్నారు. ఇలాంటి పోకడలతో ప్రజలకు మరింత దూరం అవుతున్నారు!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# మిడ్ డే మీల్స్‌కు నిధుల కొరత!

**మిడ్ డే మీల్ ఏజెన్సీలు నిర్వాహకులు సమస్యల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాల్సి ఉంది. వంట కార్మికులకు పెండింగ్‌లోఉన్న వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా కృషిచేయాలి.వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలి. పెండింగ్ బకాయి వేతనాలు, బిల్లులు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించాలి.గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు స్కూళ్లలో కల్పించాలి. మిడ్ డే మీల్ నిర్వాహకులపై రాజకీయ వేధింపులు ఆపాలి. మిడ్ మే మీల్ నిర్వాహకులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి.**



వాసిలి సురేష్

విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం పూట భోజన సదుపాయం కలిపించే ప్రభుత్వ విధానాన్ని మధ్యాహ్న భోజన పథకం అంటారు. పేద బాలబాలికలు, పేదరికం కారణంగా పాఠశాలకు వెళ్లడం మానివేయకూడదనే ఉద్దేశంతో అన్నిరాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్రప్రభుత్వ పథకం ఇది.పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకాన్ని మరో అయిదేళ్ల కొనసాగించాలని ప్రధాని మోడీ నేతృత్వంలో సెప్టెంబర్‌లో సమావేశమైన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. 2021-22 నుంచి 2025-26 వరకు ఇది కొనసాగుతుంది. ఇందుకోసం కేంద్రప్రభుత్వం రూ. 54,061.73 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 31,733.17 కోట్లు ఖర్చు చేయనున్నాయి. కేంద్రం ఆహార ధాన్యాలపై అదనంగా రూ.45వేల కోట్లు వెచ్చించింది. దీంతో అయిదేళ్ల కాలానికి ఈ పథకంపై ప్రభుత్వాలు చేసే మొత్తం ఖర్చు రూ. 1,30,794.90 కోట్లకు చేరనుంది. ఈ పథకం కింద అయిదేళ్లపాటు ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుంచి ఎనిమిదవ తరగతి వరకు పిల్లలకు తాజాగా వండిన వేడివేడి భోజనం అందిస్తారు. దేశవ్యాప్తంగా 11.20లక్షల పాఠశాలల్లో చదివే 11.80కోట్ల మంది పిల్లలకు దీనివల్ల ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలుపుతోంది. మధ్యాహ్నభోజనం ఇకపై పిఎం పోషణ్‌శక్తి నిర్మాణ్ స్కీమ్ (పిఎం పోషణ్)గా కొనసాగనుంది.ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతో నడిచే పూర్వప్రాథమిక, బాలవాటికల్లో చదివే పిల్లలకూ దీన్ని వర్తింపచేస్తారు. 'తిథి భోజనం' పేరుతో స్థానిక ప్రజలను భాగస్వాములను చేసి ప్రత్యేక సందర్భాలు,పండుగల సమయంలో పిల్లలకు ప్రత్యేక భోజనం అందించేలా చూస్తారు. పాఠశాలల్లో పోషకాహార పంట తోటలను అభివృద్ధిచేస్తారు. విద్యార్థులకు తోటల పెంపకంతోపాటు, ప్రకృతితో మమేకమయ్యే విధానాన్ని ప్రోత్సహిస్తారు. ఈ తోటల నుంచి వచ్చే ఆకుకూరలు, కూరగాయల ద్వారా పిల్లలకు మరిన్ని సూక్ష్మ పోషకాలు అందించడానికి వీలవుతుందని ప్రభుత్వం పేర్కొంది.ఇప్పటికే మూడు లక్షల పాఠశాలల్లో ఇలాంటి తోటలు ఉన్నట్లు తెలిపింది. అన్ని జిల్లాల్లో ఈ పథకానికి సామాజిక ఆడిట్ను తప్పనిసరి చేసింది. రక్తహీనత సమస్య అధికంగా ఉన్న జిల్లాలు, ఆకాంక్షిత జిల్లాల్లో పిల్లలకు అనుబంధ పోషకాలు అందిస్తారు. సంప్రదాయ వంటకాలు, స్థానికంగా అందుబాటులో ఉండే దినుసులు, కూరగాయలతో సరికొత్త వంటకాలను ప్రోత్సహించడానికి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వంటల పోటీలు నిర్వహిస్తారు. పథకం అమలులో రైతు ఉత్పత్తి సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తారు. స్థానిక,ఆర్థిక వ్యవస్థకు చేయూతనిచ్చేందుకు స్థానిక సంప్రదాయ వంటకాలను ప్రోత్సహిస్తారు. ప్రముఖ విశ్వవిద్యాలయాలు, సంస్థలకు చెందిన విద్యార్థులు, రీజినల్స్



ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్,డిస్ట్రిక్ట్ ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (డైట్)కు చెందిన ట్రెయినీ టీచర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఈపథకం అమలు తీరును పరీక్షించనున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వస్కూళ్లలో చదువుతున్న విద్యార్థులకు పిఎం పోషణ్-జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజనం అందిస్తున్నది. కుకింగ్‌కాస్ట్ 1 నుండి ఐదు తరగతుల వారికి ఐదు రూపాయల 88 పైసలు, యూపి, హైస్కూల్ విద్యార్థులకు ఎనిమిది రూపాయల 57 పైసలు చెల్లిస్తున్నారు. ఐదురూపాయలు, ఎనిమిది రూపాయలకు ఎలా భోజనం వండిపెట్టడం సాధ్యమవుతుందో ప్రభుత్వం ఆలోచనచేయాలి. కుకింగ్ కాస్ట్ పెంచాల్సిన అవసరం ఉంది. మధ్యాహ్నభోజనం కుకింగ్ కాస్ట్, గౌరవ వేతనాలు చెల్లింపులో జాప్యం జరుగుతున్నది. మూడు నెలల నుంచి ఆరు నెలల వరకూ చెల్లింపుల్లో ఆలస్యమవుతున్నది. దీంతో మిడ్ డే మీల్స్ ఏజెన్సీలు, నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో పిల్లలకు భోజన మెనులో మార్పులు చేస్తున్నది. పిల్లలు తినేందుకు ఇష్టపడని కిచిడీ పెట్టకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకూ మెనూలో వారంలో ఒకరోజు కిచిడీ ఉండగా దాన్ని పూర్తిగా తొలగించింది. మెనూలో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త మెనూ ప్రకారం పాఠశాలల్లో సోమవారం పొంగలి, ఉడికించిన గుడ్డు లేదా వెజ్ పలావు, గుడ్డుకూర, చిక్కీ. మంగళారం పులిహోర, టమాటా లేదా, దొండకాయ చట్నీ ఉడికించిన గుడ్డు. బుధవారం వెజిటేబుల్ రైస్, ఆలూ కుర్మా ఉడికించిన గుడ్డు, చిక్కీ. గురువారం సాంబారన్నం, ఉడికించిన గుడ్డు. శుక్రవారం అన్నం, ఆకుకూర, పప్పు, ఉడికించిన గుడ్డు, చిక్కీ. శనివారం ఆకుకూర అన్నం, పప్పుచారు, పొంగలి పెట్టాలని తాజా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షించడానికి విద్యాశాఖ అధికారులతోపాటు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులూ, ప్రజాప్రతినిధులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.దీంతో దాదాపు రాష్ట్రవ్యాప్తంగా ఎటువంటి లోటుపాటులు లేకుండా జరుగుతున్నది. పరిశీలకులు భోజనాన్ని స్టాక్ రూమ్‌ను పరిశీలిస్తున్నారు. చిన్నారులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడని విధంగా పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నారు. పట్టిక ప్రకారం రోజువారీ మెనూను సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా పర్యవేక్షిస్తున్నారు. మెనూ అమలుపై వివరాలను, ఫొటోలను జగనన్న గోరుముద్ద యాప్‌లో స్కూళ్ల హెచ్ఎంలు అప్‌లోడ్ చేస్తే ఆ వివరాలు సిఎం డ్యాష్‌బోర్డులో కనిపించే విధంగా ఏర్పాటు చేశారు. వాటి ఆధారంగా పథకం అమలును అధికారులు సమీక్షిస్తున్నారు. అయితే మిడ్ డే మీల్ ఏజెన్సీలు నిర్వాహకులు సమస్యల్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవాల్సి ఉంది. వంట కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల అయ్యేలా కృషి చేయాలి. వర్కర్లకు హెల్పర్లకు కనీస వేతనం ఇవ్వాలి. బిల్లులు, వేతనాలు ప్రతినెలా 5వ తేదీలోపు చెల్లించాలి. పెండింగ్ బకాయి వేతనాలు, బిల్లులు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా చెల్లించాలి.గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. గుర్తింపుకార్డులు ఇవ్వాలి. పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు. మధ్యాహ్నభోజన పథకం అమలుకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు స్కూళ్లలో కల్పించాలి. మిడ్ డే మీల్ నిర్వాహకులపై రాజకీయ వేధింపులు ఆపాలి. మిడ్ మే మీల్ నిర్వాహకులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ధరల పెరుగుదలకు అనుగుణంగా బడ్జెట్ పెంచాలి. ●

# ఆదర్శరహిత రాజకీయాలే అనర్థహేతువులు

ఒబ్బిని సన్యాసిరావు

మనం జాతీయ రహదారిలో ఉన్నాం. వాతావరణ నరకానికి అని ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్స్ ఈజిప్ట్‌లో జరుగుతున్న కాప్-27 సదస్సులో వ్యాఖ్యానించడం జరిగింది. అలాగే పారిశ్రామికీకరణకి ముందున్న ఉష్ణోగ్రతల కన్నా, ఒకటిన్నర సెంటీగ్రేడ్ డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలని ఉండేటట్టు చూడాలని గత సదస్సుల్లో చేసిన వాగ్దానాలు,ఒక్క అంగుళం కూడా ముందుకు సాగలేదన్న అభిప్రాయాలూ వెల్లడయ్యాయి. ప్రపంచమంతటా, ఈ విధమైన మానవ ప్రస్థానంలో, ఆదర్శ రాజ్యమన్నదే అగుపడదా అన్న వాస్తవం సామాన్య మానవుడికి కలిగే ప్రథమ సందేహం. ఇన్నితరాల, ఇన్ని యుగాల సంచిత నాగరికతా జ్ఞానం బతుకు భయాన్ని మాపడం లేదేమిటని సంశయాలతో సతమతమవుతున్నాడు సామాన్యుడు. పురివిప్పిన ప్రగతి అంతాస్వార్థ, వ్యామోహ, లాభాపేక్ష గుణాలతో వ్యవహరించే వ్యక్తుల అన్యాక్రాంతం అవడం చూసి అవాక్కవుతున్నాడు మామూలు మనిషి. అంతరిక్ష యానాలు చేస్తూ, గ్రహాల మీది నివాసాలకోసం పునాదులు వేస్తూ, నేల మీది మనిషిని మాత్రం ఆకలితో అనారోగ్యంతో, అష్టకష్టాలతో పెనుగులాటకు గురి చేయడం చేసి లోకం మీద నమ్మకానికి తిలోదకాలు ఇవ్వాలన్న నిర్ణయానికి కూడా వచ్చేశాడు నేటి మానవుడు. దైనిక బాధల కన్నా మనుష్యబాధలే లోకాన్ని ఎక్కువగా కృంగదీస్తున్నాయని, అందునా రాజకీయాలోని వారేఎక్కువ ప్రమాదకరంగా పరిణమిస్తున్నారని, ఆయుధ, జీవాయుధ యుద్ధాలతోనే కాకుండా సమస్త సంకటాల యుద్ధాలతో సామాన్యుల నడ్డివిరుస్తున్నారని లోకాభిప్రాయం నిశ్చయమైపోయింది. రాజకీయాలకీ, ఆదర్శాలకీ చుక్కెదురు అని వింటూ ఉంటాం. నేటి ప్రపంచ అగ్రరాజ్యాలూ,వాటి ఆధిపతులనూ పరిశీలించినప్పుడు ఇదే విషయం ధృవపడుతుంది. శాశ్వత నాయకత్వం ఆపాదించుకోవడం, యుద్ధకాంక్షలతో చెలరేగిపోవడం, ప్రకృతి సంపదని వికృతపోకడలతో విష వాతావరణంగా మార్చడం ప్రథమ వాంఛగా మారిపోయింది. ఇరుగుపొరుగు దేశాలని పరిశీలించినప్పుడు,ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తూ సైనిక పాలన చేపట్టడమూ, అవినీతి, బంధుప్రీతి, అనైతిక చర్యలతో దేశాన్ని అప్పులపాలు చేసి, ఆకలి కేకలకీ గురి చేయడమూ ఇంకోపక్క మత ఛాందస భావాలతో ఆటవిక న్యాయాలకి తెర తీస్తూ, అంతరంగాల వికాసాలని, సంస్కార నాగరికతలని అడ్డుకోవడమూ జరుగుతుంది. ఇక స్థానిక రాజకీయాల వ్యవహారాలకొస్తే చెప్పక్కరనే లేదు. రాజకీయ మీడియా సమావేశాల్లోని సంఘటనలే అందుకు సాక్ష్యం.ఈ మధ్య జరిగిన ప్రముఖ రాజకీయనాయకులు మీడియా సమావేశాల్లో చేతులతో చూపించిన చెప్పులు, మాటల్లో చూపించిన చెప్పులూ సిగ్గుని చిలకొయ్యకి తగిలించే సన్నివేశాలే. ఎంతసేపటికి రెండు వ్యాపార వర్గాలు, రెండూ రౌడీ ముఠాలు ప్రవర్తించినట్లే ఈ రాజకీయులు ప్రవర్తించడం కద్దు. సామాజిక సమస్యలూ, సామాన్యుని సమస్యలూ ఓట్ల రుతువులకే అంకితం చేయడం తప్ప ప్రజల భవిష్యత్తుని ఏ కోణాన దృష్టిలో పెట్టుకోవడం జరగదు.అవసరమైన సమస్యల మీద మీడియా సమావేశాలు ఉండవు. అనవసరమైన సమస్యల మీద, కక్షపూరిత ఎత్తుగడల రాజకీయాలతో ప్రజలని హింసిస్తూ గంటల తరబడి మెదల్లని తొలిచేస్తుంటారు.మానసిక రోగులని చేస్తుంటారు. అంతెందుకు ఏయే తిట్లతో తమ మాతృ భాషలో అనర్గళంగా ఎదుటి పక్షాలని సమర్థవంతంగా తిట్టగలుగుతున్నారో ఆ భాషే వాళ్ల మాతృభాష అస్తిత్వ సమస్యని ఎదుర్కొంటున్నా, కనుమరుగైపోతున్నా, పట్టించుకునే నాథుడే లేడు. జాతి మూలాలు,పునాదులు, సంస్కృతికి తర్పణాలు వదిలేస్తున్నారు. ప్రతిపక్షాల గొంతులకి ఎన్నిగాట్లు పెట్టాలో అన్ని గాట్లు పెడుతుంటారు.అధికార దుర్వినియోగంలో ఆర్థిక, దుర్వినియోగంతో తాజాగా జరిగిన ఉప ఎన్నికలో సరాసరి ఓటుకు తొమ్మిదివేలు లెక్కనచెల్లించి కోట్లాది రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని ఓ ప్రజాసంస్థ కేంద్ర ఎన్నికల సంస్థకి ఫిర్యాదు చేయడం కూడా జరిగింది.ఇక వాతావరణ సమస్యని తీసుకుంటే ఇప్పుడిప్పుడే ఢిల్లీ తేరుకుని స్వచ్ఛవాయువుని పీలిస్తుంది అని వార్తలు చూస్తున్నాం. తీవ్రమైన వాయు కాలుష్యం బారినపడి. తద్వారా జనజీవనం ఎలా స్తంభించిందో మనంచూశాం.బడులు మూసేయడం దగ్గర నుంచి రోజు తప్పించి రోజు వాహనాల నియంత్రణవరకూ. ఇదంతా రాజకీయ దూరదృష్టి లేకపోవడమే. వికేంద్రీకరణ సమస్యని తప్పుడుభాష్యాలతో, పాక్షిక నిర్వచనాలతో చూసి, ప్రజలని తిరోగమన దారిపట్టించడంలో మన రాజకీయులది అందెవేసిన చేయి.కాలం సమసమాజ దిశగాప్రయాణం సాగిస్తుంది.అందుకు నిత్యపోరాటాలు జరుగుతుండడం చూస్తూనే ఉన్నాం. మనదేశా నికివస్తే స్వాతంత్ర్యం అనంతరం రాష్ట్రాలుగా వికేంద్రీకరణ జరిగింది. సామాజికంగా రిజర్వేషన్స్ ద్వారా వికేంద్రీ కరణ జరుగుతున్నది. అలాగే రాష్ట్రాల్లో మండలాలు, జిల్లాలు ప్రాతిపదికన మరింత వికేంద్రీకరణ జరుపుతున్నారు. ఇంకా ఆర్థికంగా కూడా వికేంద్రీకరణ అంశంగా విభిన్న పథకాలు రచించి,అమలు చేస్తు న్నారు. అయితే రాజ్యాంగ బద్ధంగా నియమించబడిన నిపుణుల కమిటీ సిఫార్సుల మేరకు మూడు రాజధానుల వికేంద్రీకరణ అమలుకి సంబంధించి ఎంతరాద్ధాంతం జరుగుతుందో చూస్తూనే ఉన్నాం. ●

# కల్లుగీత వృత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి



కోట దామోదర్

పురాతన కాలం నాటి గ్రంథాలన్నీ తాళపత్రాలే అంటే తాటాకుల మీద రాసినవే. అవి నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయంటే ఆ ఆకులోని వైశిష్ట్యం ఏమిటో తెలుస్తోంది. పురాణాలు, ఇతిహాసాలలో తాటిచెట్టు గురించిఎంతో గొప్పగా వివరించబడింది. అన్నమయ్య కీర్తనలు, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానం లాంటి అమూల్యమైన విషయాలెన్నో తాళపత్ర గ్రంథాలపైనే రాయబడింది. అలాగే తాటిచెట్టు నుండి లభించే కల్లును ప్రకృతిఔషధంగా పురాణాలలో సురాపానం పేరుతో ప్రస్తావించడం చాలా గొప్ప విషయం. స్వర్గలోకంలో అమృత భాండం ఒలికి జారిన అమృతపు చుక్కభూమి మీదపడి తాళవృక్షమై మొలిచిందట. ఈ మాటలో ఎంత నిజముందో తెలియదుకానీ మానవ జాతి మనుగడలోను కల్లుపాత్ర కీలకమైనది. తాటి చెట్టు అనగానే ఠక్కున గుర్తుకొచ్చేది కల్లు. అది మానవుని నుంచి ఆధునిక మానవుని వరకు కల్లుసేవించడం ఆనవాయితీగా వస్తుంది. తాటికల్లు అత్యంత ఆరోగ్యదాయకమైన ప్రకృతి సిద్ధమైన పానీయం. ఒకప్పుడు ప్రజలు పొద్దున్న నుండి సాయం కాలం వరకు చేసిన శ్రమ నుండి ఉపశమనం పొందడానికి కల్లుని సేవించేవారు. ఒకప్పుడు ఇంటికి బంధువులొస్తే కల్లు,గుగ్గిలతో మర్యాద చేసేవారు. శ్రమ జీవులకు, కల్లుకు విడదీయరాని బంధం ఉండేది. అలాంటిది కాలక్రమేపి నేడు మద్యం అమ్మకాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహంతో లిక్కర్, బ్రాందీ, విస్కీ,రమ్ము, శీతలపానియాలు (థమ్స్అప్, కోకోకోలా, స్ప్రైట్, మాజా) అనేకం రావటంవలన కల్లు తాగేవారి సంఖ్య గణనీయంగా తగ్గింది. అందు ఫలితంగా దీనిపై ఆధారపడ్డ లక్షలాది మంది గీతకార్మికుల బతుకులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. అందుకు కారణం ప్రభుత్వమే. ఎందుకంటే ప్రైవేట్ సంస్థలు శీతలపానీయాల మీద టీవీలలో అడ్వర్‌టైజ్‌లు ఇచ్చి ఆకట్టుకుంటుంటే ప్రభుత్వం మాత్రం కల్లు ఆరోగ్యానికి ఏవిధమైన మేలు చేస్తుందో ప్రజలకు అడ్వర్‌టైజ్ రూపంలో చెప్పకపోవడం ఇందుకు ముఖ్యకారణం అనేచెప్పాలి. నేటి యువత మద్యానికి ఇచ్చిన ప్రాధాన్యత కల్లుకు ఇవ్వకపోగా దానిని చులకన చేసి చూడటం అత్యంత బాధాకరమైన విషయం. అంతేగాక వ్యవసాయం వంటి ఇతర రంగాల్లో అభివృద్ధి సాధించినప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా కల్లుగీత వృత్తిలో ఎలాంటి అధునిక పద్ధతులను, విధానాలను తీసుకురాకపోవడంతో ఆ వృత్తి దెబ్బతింటోంది.ప్రభుత్వం పట్టించుకోనప్పటికీ గౌడన్న తన సంప్రదాయ వృత్తిని బతికించుకోవడానికి ఎంతో ప్రయాసపడుతున్నాడు. పూటగడవడం కోసం గౌడన్న పొద్దుపొద్దుగాల కత్తుల పొదితో మోకేసుకొని తాళ్లల్ల ప్రత్యేక్షమవుతాడు. సుమారు 10 నుండి 18



మీటర్ల ఎత్తున చెట్లని తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అవలీలగా ఎక్కడంతోపాటు పెద్దపెద్ద కల్లుకుండలను వెదురుబద్దల సహాయంతో ఎర్రటిఎండలో ఒంటినిండా చెమటతో వాటినిమోయగలిగే అసలైన బహుబలి అంటే గౌడన్నే, వెదురుబద్దతో కుండలను మోయడం కేవలం గౌడన్నకే సాధ్యం. చెట్టెక్కిన తరువాత ఏదైనా అకస్మాత్తుగా సంభవిస్తే ఇక తన ప్రాణాలు గగనమే. తాటి చెట్టుపైన కొన్ని విషపూరితమైన పాములు, తేలు, ఉడుములు వంటి ప్రమాదకరమైన జీవులతో పోరాడుతాడు. అనుకోకుండా అవి కాటేస్తే కిందకు దిగేవరకు తాను బతికే అవకాశం ఉండదు. అడవిలో అప్పటికప్పుడు చికిత్స అందించేవారు కూడా ఉండరు. ఇలాంటివృత్తిని ఎంతో ధైర్యంతో కొనసాగిస్తున్న గౌడన్నని అభినందించాల్సిందే. నిజానికి వీరి వృత్తిచావుతో పోరాటమే అనటంలో అతిశయోక్తిలేదు. కల్లుగీత కార్మికుల పరిష్కారానికి నోచుకోని సమస్యలు ఎన్నోఉన్నాయి. తెంగాణ ఏర్పాటు తర్వాత గౌడన్న చెట్టుపై నుండి పడిచనిపోతే వారి కుటుంబానికి ఐదు లక్షల నష్టపరిహారం అందచేయడం సంతోషకరమైన విషయమే అయినప్పటికీ మేము బతుకున్నప్పుడే మంచి మార్గాన్ని చూపే పథకాలుంటే బాగుంటుంది అనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వం వీరిని అన్ని విధాలా ఆదుకోవాలని, వారి వృత్తికి సరిపడా నూతన పరికరాల కోసం అధ్యయనం చేసి వృత్తి కొనసాగించే విధంగా నీరా కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా తెలంగాణలోని గ్రామాలలో శుభకార్యాలకే గాక అన్ని రకాల కార్యాలకు, వేసవి కాలంలో కల్లుసేవించేవారి సంఖ్యఎక్కువ. విందు, వినోదాలకు స్నేహితులతో కలిసి తాళ్లల్ల ముచ్చటిస్తూ కల్లుతాగే మధురమైన జ్ఞాపకాలు పల్లెవాసులు ఎన్నటికీ మరువలేనవి మరుపురానివి. గ్రామాలలో కల్లు మాత్రమే కాకుండా తాటి ఆకులను వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తుంటారు. పేదవాడిగూటికి పైకప్పుగా ఈ తాటికమ్మలు వాడేవారు. వేసవికాలంలో విలాసవంతమైన భవంతులకంటే పూరిగుడిసెల్లో వేడి తీవ్రత తక్కువ. పెళ్లిపందిరికి, చాపలు, బుట్టలు, సంచులు, విసనకర్రలు, టోపీలు, గొడుగులు, తయారుచేసుకోవడానికి తాటాకులు ఉపయోగపడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో తాటి మొద్దులతో ఇళ్లనిర్మాణం సర్వసాధారణం. అంతేగాక వేసవిలో తాటిముంజలు అమితమైన చలవనివ్వడంతోపాటు తక్షణ శక్తిని, దాహార్తిని తీర్చడానికి బాగా ఉపయోగపడతాయి.ఇది ప్రకృతి సిద్ధమైన సహజ పానీయం.నీరాలో ఉండే ప్రోబయాటిక్స్ రోగనిరోధక శక్తిని పెరగడానికి దోహదం చేస్తుంది. లీవర్ లేదా కాలేయసంబంధిత వ్యాధులకు నివారిణిగా పనిచేస్తుంది. కిడ్నీలో రాళ్లను నివారించడంతోపాటు అప్పటికే ఏర్పడిన రాళ్లను కరిగిస్తుంది. తాటిబెల్లం, తాటి పంచదారవల్ల కూడా మంచి ప్రయోజనాలున్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన తాటిచెట్లు కనుమరుగవుతున్నాయి. కొందరి స్వార్థప్రయోజనాల కోసం చెట్లని నరికేస్తున్నారు. ఇలాంటి కల్పతరువు వంటి తాటిచెట్లు కనుమరుగు అవుతుంటే గ్రామీణ ప్రాంతాల ప్రజల మనుగడ ప్రశ్నార్థకమవుతుందనే ఆవేదన నెలకొంది. వంద సంవత్సరాలకుపైగా జీవించే తాటిచెట్టు పేదవాడి కల్పతరువు. గౌడన్నల బతుకుతెరువు. ఈ విషయం ప్రభుత్వం గుర్తిస్తే గౌడన్నలకు ఆదరువు. ●

గుంటూరు
వార్త

# 'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం: కలెక్టర్

**గుంటూరు, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** 'స్పందన' కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వినతులను పరిశీలించి సత్వరమే నరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజలనుంచి ఫిర్యాదులు స్వీకరించే 'స్పందన' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.. జిల్లా నలుమూలన ఉంచి వచ్చిన 115 మంది అర్జీదారులు స్పందనలు పలు సమస్యల పరిష్కారం కోసం వినతులను అందజేశారు. కార్యక్రమంలో జెసి జి.రాజకుమారి, అసిస్టెంట్



కలెక్టర్ శివనారాయణశర్మ, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జడ్పీ సిఇఒ శ్రీనివారెడ్డి, డిఆర్డీఏ , డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్లు హరిహరనాథ్, యుగంధర్‌కుఉమార్,డిపిఒ కేశవరెడ్డి,సాంఘీక సంక్షేమ శాఖ డిడి మధుసూదనరావు, డిటిసి షేక్ కరీం, డిఎంహెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్, డిఇఒ శైలజ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబర్చిన వైద్యాధికారులకు కలెక్టర్ సత్కారం

**గుంటూరు, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫ్యామిలీ ఫిజీషయన్‌కాన్సెప్ట్ కార్యక్రమం అమలులో అత్యున్నత ప్రతిభ కనబర్చిన 6గురు మెడికల్‌అధికారులకు సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి,అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలిసి శాలువాలుకప్పి సన్మానించారు. గుంటూరజిల్లాలోని మున్నవ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గాపనిచేస్తున్న షేక్ మహమ్మద్ హుస్సేన్,దుగ్గిరాల



**ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమం అమలులో ప్రతిభ కనబర్చిన వైద్యాధికారులను సత్కరించిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆపీసర్ డాక్టర్ సి.ఇందిరా, పొన్నెకల్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.తిరుమలదేవి, కొర్నెపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌బి.శివని, పెదపలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.అశ్విన్, డాక్టర్ ఝాన్సీ బాయ్‌లనుజిల్లా కలెక్టర్ శాలువా కప్పి సన్మానించారు. జిల్లా ఆరోగ్యశాఖ అధికారులతపాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామూహిక 'శ్రీ సత్య'వ్రతపూజ

గుంటూరు కల్చరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : స్థానిక ఆర్.అగ్రహారంలోని శ్రీ కన న్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో కార్తీకమాసం చివరి సోమవారం సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతపూజ శ్రీబుద్ధు సాయి విశ్వనాథ్(విశ్వం) పంతులుగారి పర్యవేక్షణలో 100మంది



జంటలు వ్రత పూజలో పాల్గొన్నారు.ఆలయ చైర్మన్ దేవరశెట్టి సత్యనారాయణ (చిన్ని)తోపాటు టిఎల్‌వి ఆంజనేయులు,శ్రీదేవి,నేరెళ్ళ హరి,మున్నలూరి గౌరీశంకర్,మద్దాళి సుధాకర్,బాపారావు,కోట శేషగిరి, అయోధ్య రాంబాబు,దేసు రవి,రామకృష్ణ, సురేష్, విఎమ్మార్ నాగేశ్వరరావు,సామ్రాజ్య లక్ష్మీ,నాగ కుమారి, పబ్బిశెట్టి చైతన్య సీత,ధనలక్ష్మీ,జవ్వాజి జ్యోతి,అనురాధలు భక్తులకు కావాల్సిన పూజా సామాగ్రితో పాటు పూజానంతరం భోజన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



**దివ్యాంగుల బ్యాక్‌లాక్ ఖాళీల భర్తీ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌ను బటన్ నొక్కి ప్రారంభించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)**

# ఘనంగా కృష్ణా మీనోత్సవం

తాడేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త : మత స్యకారుల దినోత్సవం సందర్భంగా ఉండవల్లి పడవల రేవు వద్ద కృష్ణానదిలో పదిలక్షల చేపపిల్లలను వదిలిన జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి,ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ వచ్చే సంవత్సరం మత్స్య దినోత్సవం నాటికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతాయని,తాడేపల్లిలో ఫిష్ మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని

## కృష్ణానదిలో చేపపిల్లలను వదిలిన కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

హామీ ఇచ్చారు.సముద్రతీర ప్రాంతంలో ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు చేపలు గుడ్లు పెట్టే సమయంలో వేటకు వెళ్ళకుండా ఉన్న సమయంలో ప్రభుత్వం మత స్యకార కుటుంబానికి నెలకు





10వేల రూపాయలు ఆర్థికసాయాన్ని అందిస్తుందని,అలాగే నదీ పరివాహక ప్రాంతాల్లో మత్స్యకారులకు కూడా ఈ పథకం వర్తించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.కార్యక్రమంలో తాడేపల్లి తహసీలా ్ధర్ ఎం.శ్రీనివాసులురెడ్డి,మత్స ్యశాఖ అధికారులు,స్థానిక మత స్యకారుల సొసైటీ సభ్యులు పాల్గొనా ్నరు.

# సిటీలో రోడ్లు విస్తరణ పనులు వేగవంతం

గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 21, ప్రభాతవార్త : నగరంలో రోడ్ల విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని పనులు నిర్ధేశిత గడువులోగా పూర్తయ్యేలా ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు నేరుగా పర్యవేక్షణ చేస్తునా ్నరని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.సోమవారం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫాతోకలసి ఇటీవల రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేసిన కొత్త పేట శివాలయం నుండి నె హ్రూనగర్ రైల్వే గేటు వరకు రూ.125.50లక్షలతో 420మీటర్ల పొడవు సిసి



రోడ్డు,390మీటర్ల డ్రైన్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో సుదీర్ఘకాలం నుండి పెండింగ్‌లో ఉండి ప్రజలకు ఇబ్బందిగా ఉన్న రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేశామన్నారు.ఇప్పటికే పెద్దపలకలూరు రోడ్డు,నందివెలుగురోడ్డు, కొత్తపేట శివాలయం రోడ్ల విస్తరణ పనులు,నగర పాలక సంస్థ నండి చేపట్టాల్సిన పనులు పూర్తి అయ్యాయని,ఆయా రోడ్లలో ప్రస్తుతం డ్రైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విస్తరణ పనులు వలన రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ వలన ప్రజలకు ఏర్పడే ఇబ్బందులు తొలగుతాయన్నారు.కొత్తపేట శివాలయం రోడ్డు విస్తరణ చాలాకాలం నుండి పెండింగ్‌లో ఉందని,రోడ్డుపనులు పూర్తికావడంతో జిల్లా నలుమూలల నుండి వైద్యం కోసం కొత్తపేట వచ్చేవారికి ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజిలా,5వ వార్డు కార్పొరేటర్ యాట్ల రవికుమార్,ఈఈ కోటేశ్వరరావు,డిఈఈ శ్రీనివాసరెడ్డి,ఏఈ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి యువజోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ

గుంటూరు, నవంబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి: ఈనెల 26వ తేదీన గుంటూరు కన్వెన్షన్ హాలులో జరిగే యువజనోత్సవ కార్యక్రమానికిపకడ్బందీగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి స్టెపి సిఇఒ వెంకటనారాయణను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో



జరిగిన కార్యక్రమలో యువజనోత్సవాల కార్యక్రమం ఏర్పాట్లపై కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులతో సమీక్షించారు. యువతలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయటానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయన్నారు.15-18 సంవత్సరాల లోపు ఉన్న యువతకు వివిధ సాంస్కృతి అంశాల్లో జిల్లాస్థాయిలోపోటీలను జిల్లా యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నవంబర్26న నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంతో మంత్రి రోజా ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు.. అనంతరం యువజన సంక్షేమం అందేందుకుకృషిచేయాలన్నారు. అనంతరం యువజనసంక్షేమ శాస,స్పెఫ్ స్వశక్తివారు రూపొందించి కరపాత్రలు,గోడ ప్రతులనుజిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి జెసి జి.రాజకుమారి సంయుక్తంగా విడుదల చేశారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికే 'స్పందన'

## తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ

తెనాలి, నవంబర్ 21, ప్రభాతవార్త : ప్రజా సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తోందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఇందులో ఇంటి స్థలం, స్మశాన వాటిక కొరకు పెదరావూరు ప్లాట్ల అభివృద్ధి, పోలీసు విభాగంనకు సంబంధించినవి సీనియర్ సిటిజన్స్ విదేశీ విద్య, కమ్యూనిటీ హాల్, పౌర సరఫరాలుకు సంబంధించి వైఎస్ఆర్ చేయూతకు సంబంధించి మొత్తం 11అర్జీలను సంబంధించిన అధికారులకు అందజేశారు. సంబంధిత అధికారులు సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని, లేనియడల చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# నేరాల కట్టడికి తుళ్లూరులో విజిబుల్ పోలీసింగ్

తుళ్లూరు, నవంబర్21, ప్రభాతవార్తః గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలతో పాటు విజిబుల్ పోలీసింగ్‌ను నిర్వహిస్తున్నట్టు తుళ్లూరు సీఐ ఆనందరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన తుళ్లూరులో వాహన తనిఖీలు, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. నేరపూరిత, అసాంఘిక కార్యక్రమాల కట్టడికి తుళ్లూరు పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. రోడ్డుకు ఇరువైపులా



ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న తోపుడు బండ్లను తొలగించాలని వారికి సూచించారు. వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అవగాహన కల్పించారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలను ఉంచుకోవాలన్నారు. ప్రజలతో సామరస్యంగా, సఖ్యతతో మెలగాలని స్టేషన్ సిబ్బందికి సూచించారు.

# అవగాహన...లో ప్రపంచ టెలివిజన్ దినోత్సవం

గుంటూరు కల్చరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : బహుముఖంగా జరుగుతున్న సమాజాభివృద్ధిలో టెలివిజన్ పాత్ర అనన్య సామాన్యమని,ఒకప్పుడు ధనికవర్గానికి సొంతమనుకున్న టివి నేడు అతిసామాన్యుడికి కూడా అందుబాటులోకి రావడం మంచి పరిణామమని అవగాహన సంస్థ నిర్వహించిన ప్రపంచ టెలివిజన్ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ




విశ్వమానవాళి గత సాంప్రదాయాలను వర్తమాన పోకడలను భవిష్యత్ నవ్య నాగరిక జీవనసరళిని స్పష్టతతో కళ్ళకు కట్టినట్లు చూపగల ఆధునిక శాస్త్ర సాంకేతిక దృశ్య శ్రవణ విప్లవ ఫలితమే టెలివిజన్ అనబడే టివి ఆవిష్కరణ అన్నారు. 1927లో 21ఏండ్ల ఫిలోటెయిలర్ ఫోర్నవర్త్ అనే యువకుడు మొదటి ఎలక్ట్రానిక్ టీవిని కనుగొన్నాడన్నారు.సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా 90శాతం గృహాలకు టివి సౌకర్యం ఉందని రేడియో ప్రాధాన్యతను తగ్గించిన టెలివిజన్‌తో అనేక ప్రయోజనాలతో పాటు దుష్ప్రభావాలు కూడా పొటుచేసుకుంటున్నా యన్నారు. విశ్రాంత అధికారి డి.ప్రసాద్,వాణిజ్యవేత్త వెంకటరత్నం, రవిబాబు తదితరులు ప్రసంగించారు.

# బాలుడి ప్రాణాలు బలిగొన్న ఎలుక!

## గుంటూరులో విషాదం

గుంటూరు క్రైం, నవంబరు 20, ప్రభాతవార్తః అప్పటి దాకా తల్లిదండ్రులతో కలసి ఆటపాటలతో ఉల్లాసంగా ఉన్న ఆ బాలుడు(6) కానరాని లోకానికి వెళ్లాడు. తన కుమారునికి ఏమైదోనని తెలుసుకునే లోపే సమయం గడచిపోయింది. ఓ ఎలుక అతని పాలిట మృత్యువుగా మారింది. వారికి మగ దిక్కుగా ఉన్న ఏకైక సంతానం లోకం విడిపోవడంతో తల్లిదండ్రులు తల్లిడిల్లిపోయారు. ఎలుక బాలుడు ప్రాణం తీసిన ఘటన ఇది. అది చనిపోవడంతో బాలుడు మృతికి కారణమైనది. వివరాల్లోకి వెళితే... గుంటూరు రూరల్ మండలం చల్లావారిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన ఉసుర్తి నాగేశ్వరరావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ ఉంటాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల కుమార్తె మిస్సి అనారోగ్యానికి గురైనది. ఈ నేపథ్యంలో అతనితో పాటుగా భార్య లక్ష్మి, కుమారుడు ప్రభ దివ్యతేజ వైద్యశాలలో ఉండాల్సి వచ్చింది. మిస్సి ఆరోగ్యం కుదుట పడటంతో సుమారు 10 రోజుల తరువాత ఈనెల 19న ఇంటికి వచ్చారు. అనంతరం భార్యాభర్తలు ఇరువురూ ఇంటి పనులు చక్కపెట్టే



పనిలో నిమగ్నమైనారు. ఒక్కసారిగా బాలుడు దివ్యతేజ వాంతులు చేసుకుంటూ అనారోగ్యానికి గురయ్యాడు. ఏమైందో తెలియక తికమక పడ్డారు. అదే సమయంలో ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని వారు గుర్తించారు. అంతా వెతగ్గా మంచి నీటి బిందెలో ఎలుక చనిపోయి ఉంది. వెంటనే ఆ నీటిని బయట పారబోశారు. బిందెలో నీటిని తాగావా? అంటూ కుమారుడిని ప్రశ్నించగా తాగానని బదులిచ్చాడు. వెంటనే బాలుడ్ని తీసుకొని చికిత్స నిమిత్తం ప్రభత్వ వైద్యశాలకు వెళ్లారు. బాలుడు పరిస్థితి విషమించడంతో వైద్యం అందించినా ఫలితం దక్కలేదు. మరుసటిరోజు దివ్యతేజ మృత్యువాత పడ్డాడు. కుమారుడి మృతతో తల్లిదండ్రుల రోదనలు అందరినీ కలచివేశాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ఐ నరహరి తెలిపారు.

# స్పందన....కు నాలుగు అర్జీలు

**పొన్నూరు, నవంబర్ 21,ప్రభాతవార్త:** తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి నాలుగు అర్జీలు అందినట్లు తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాథ్ తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన వచ్చిన అర్జీలను ఆయాశాఖలకు పరిష్కారం నిమిత్తం పంపినట్లు చెప్పారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి, జవాబుదారీ తనానికి స్పందన కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతి సచివాలయంలో నిత్యం సాయంత్రం 3గంటల నుండి 5గంటల వరకు స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి అక్కడ కూడా సంప్రదించవచ్చని, అర్జీలు దాఖలు చేయవచ్చని చెప్పారు. ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సీడీపీఓ ఎస్. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



**స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న తహశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్ ఇతర అధికారులు**

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**పొన్నూరు, నవంబర్ 21,ప్రభాతవార్త:** ఇటీవల హత్యకు గురైన బర్లబాన్ కుటుంబానికి రెవెన్యూ అధికారులు బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. బర్లబాన్ కిడ్నాప్, ఆపై హత్యకు గురవడం, పోలీసులు దర్యాప్తు చేసి నిందితులు కొంత మందిని అరెస్టు చేయడం వంటివి జరిగాయి. ఎస్సీ, ఎస్టీ అ ట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధితులు పక్షాన పలు సంఘాలు, పార్టీలు డిమాండ్ చేయడం కూడా జరిగింది. ఈ నేపథ్యంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకొని బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ మారుమడి విక్టర్ ప్రసాద్ ఆదివారం బర్లబాన్ కుటుంబాన్ని పరామర్శించారు. కేసుకు సంబంధించిన వివరాలను అధికారులతో మాట్లాడారు. ఆ సందర్భంగా అట్రాసిటీ కేసు నమోదైతే బాధితులకు అందించాల్సిన సౌకర్యాల గురించి అడిగారు. అందులో మొదటి ఎఫ్ఐఆర్ నమోదు కావడంతోనే బియ్యం, నిత్యావసరాలు అందించాల్సి ఉంటున్నారు. అయితే ఇక్కడ నెల రోజులు కావస్తున్నా ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. దీంతో అధికారులు ఆఘమేఘాలపై బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. రెండు మూడు రోజుల్లో బాధిత కుటుంబానికి రూ.4,12,500లను అందజేయాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ సబ్ కలెక్టర్‌ను ఆదేశించారు. కేసును పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించడం జరిగింది.



**బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసరాలను అందజేస్తున్న రెవెన్యూ అధికారులు**

# రెవరెండ్ పాస్టర్ బెంజిమెన్‌కు మాజీ ఎమ్మెల్యే ఘన నివాళి

**పొన్నూరు, నవంబర్ 21,ప్రభాతవార్త:** నిడుబ్రోలు 13వ వార్డుకు చెందిన వేమూల బెంజిమెన్(రెవరెండ్ పాస్టర్) మృతి చెందారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ బెంజిమెన్ స్వగృహానికి వెళ్ళి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. నరేంద్రకుమార్ వెంట ఎద్దు సోంబాబు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.



## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా స్పందన అర్జీలను పరిష్కరించాలి

**బాపట్ల,నవంబర్21,ప్రభాతవార్త:** జిల్లాలో స్పందన అర్జీలు ప్రభుత్వం విధించిన సమయంలో గా పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిప్పవద్దన్నారు. మండల ,నియోజకవర్గ ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో గడప గడపకు కార్యక్రమంలో మంజూరు చేసిన పనులనుత్వరిత గతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గృహనిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.అనంతరం జిల్లాలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన నలుగురు వైద్యులను ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెసి శ్రీనివాసులు,జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీశివజ్యోతి,సిపిఓ భరత్ కుమార్,డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్,ద్వామా పిడి శంకర్‌నాయక్,వ్యవసాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్,పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు,రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా పంచాయితి అదికారి రమేష్,పంచాయితీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్,ఫౌరసరఫరాల శాఖ డిఎస్ఓ విలియమ్స్,డిఎం శ్రీలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.



**ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్**

# వృద్దులకు అన్నదానం

**తెనాలి, నవంబర్ 21, ప్రభాతవార్త :** జిడిసిసి విశ్రాంత ఉద్యోగి దివంగత అమిరినేని సాంబశివరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు వెంకట శివరామప్రసాద్, మిత్ర మండలి వృద్దులకు అన్నదానం నిర్వహించారు. స్థానిక మహాత్మగాంధీ సేవ శాంతి ఆశ్రమంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో దర్శకుడు కనపర్తి రత్నాకర్, వాసిరెడ్డి బదరిప్రసాద్, గోగినేని గోపిచంద్, కె.వెంకటేష్, రజని, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. సాంబశివరావు సేవలను ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి కొనియాడారు.



# ఆలయంలో వెండి శతచ్ఛిద్ర ధారాపాత్ర అందజేత

**కొల్లూరు, నవంబరు 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులో వేంచేసియున్న శ్రీ గంగాపార్వతి సమేత అనంత భోగేశ్వరమల్లేశ్వరస్వామి ఆలయంలోని పార్వతి అమ్మవారికి అభిషేకాలు చేసేందుకు రావినూతల సూర్య నారాయణ ప్రసాద్ వారి సోదరీమణులు రూ.70వేల విలువైన 1100 గ్రాముల వెండి శతచ్ఛిద్ర ధారాపాత్రను సోమవారం సమర్పించుకునా న్నరు. దేవాలయ అర్చకులు కొమ్మూరు వెంకటశివప్రసాద్ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కార్యదర్శి కల్లూరి వెంకటసూర్యనారాయణమూర్తి చేతులమీదుగా అర్చకస్వామికి సమర్పించారు.



# పేదల సంక్షేమమే వైకాపా ధ్యేయం

**కర్లపాలెం, నవంబర్21,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పనిచేస్తున్నారని శాసన సభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి తెలిపారు.మండలపరిదిలోని యేట్రా వారిపాలెంలో సోమవారం గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా కోనా మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు మాత్రమే కాకుండా ఓసిలకు సైతం ఈబిసి నేస్తం అనే పధకాన్ని ప్రవేశపెట్టి వారికి కూడా చేయూతనందిస్తున్న ఘనత సిఎంకే దక్కుతుందన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని విమర్శలు చేసినప్పటికి పేదల అభివృద్ధే దే ్యయంగా వైకాపా ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు.గడప గడపకు తిరిగి గత మూడు సంవత్సరా లుగా అయా కుటుంబాలకు చెందిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల బ్రోచర్‌ను అందించారు.గ్రామంలో అంతర్గత రహదారుల నిర్మాణానికి పలు వినతులు వచ్చాయన్నారు. వాటిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా కర్లపాలెం మార్కెట్‌లోపలికి ఆవులు వెళ్ళకుండా గెటులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జాతీయ రహదారి వెంబడి ఏర్పాటు చేసిన గేట్ల విషయం పై ఐదు షాపులకు ఒక గేటు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు సీతారామిరెడ్డి,బాపట్ల మండల పార్టీ అద్యక్షులు రాఘవరెడ్డి,ఎంపీటీసీలు సత్యనారాయణరెడ్డి,అసీఫ్ అలి,అమీర్‌బేగ్,తాండ్ర సాంబశివరావు,మండల ఉపాధ్యక్షులు సుబ్బారావు,సర్పంచ్‌లు అదాం శ్రీనివాసరెడ్డి,నాగాంజనేయ రెడ్డి,బానుప్రసాద్,నాయకులు పేరాల సురేష్,సుబ్బారావు ,శ్రీనివాసరెడ్డి,జయభరత్‌రెడ్డి,కాజా ప్రసాద్‌రెడ్డి,తహశీల్దార్ కేశవనారాయణ,ఎంపిడివో ఎలిషాబాబు,ఎఈలు దీలిప్,మల్లెల కుమార్,శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



**గడప గడపకు కార్యక్రమంలో ప్రభుత్వ పధకాలను వివరిస్తున్న కోనా రఘుపతి**

# స్పందన.....కు 30 పిర్యాదులు

**బాపట్లరూరల్,నవంబర్21,ప్రభాతవార్త:** స్పందన కార్యక్రమంలో వచ్చే పిర్యాదులను అధికారులు త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ప్రజల నుంచి పిర్యాదులను స్వీకరించి పరిష్కరించెందు కు నిర్వహించే స్పందన కార్యక్రమంలో 30 పిర్యాదులను స్వీకరించ క్షుణంగా పరిశీలించడం జరిగిందన్నారు. స్పందన పిర్యాదులను అధికారులు అధిక ప్రాధాన్యత నిచ్చి నిర్ణిత సమయంలోగా చట్ట పరిదిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.స్పందన కార్యక్రమంలో కుటుంబ తగాదాలు,ఆస్తీ తగాదాలు,చీటింగ్ పిర్యాదులు నమోదయ్యాయన్నారు. వీటన్నిటిని సంబందిత అధికారులకు పంపించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ పి.మహేష్,స్పందన సెల్ ఇన్స్‌పెక్టర్ మాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



**స్పందన కార్యక్రమంలో పిర్యాదు దారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

# శాసన సభ్యులు కులం,బలం అనే పదాలను వాడటం హాస్యాస్పదంగా ఉంది

**బాపట్ల, నవంబర్21,ప్రభాతవార్త:**

బాపట్ల పట్టణ నడిబోడ్డులో దాత పేరం గరుడాచలం నాయుడు పేద ప్రజల కర్మకాండలకు ఇచ్చిన భూమి అన్యాక్రాంత అవుతుందని దానిని నిలువపుదల చేయాల్సిన పాలకులు,అధికారులు చోద్యం చూస్తూన్నారని జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో




**మాట్లాడుతున్న జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి నామన వెంకటశివన్నారాయణ**

ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రయోజనాల కోసం కాదని ప్రజల ప్రయోజనాల కోసమే పోరాటం చేస్తున్నామన్నారు. తూర్పు సత్రంలో పిండ ప్రధానాలకు,కర్మకాండలకు అడ్డంగా ఉన్న మిల్లర్లు తొలగించాలంటూ వివిధ పార్టీ నాయకులు ఎండోమెంట్ ఈవో వి.వెంకటేశ్వర్లుకు కోరగా రెండు,మూడు రోజుల్లో తొలగిస్తామని చెప్పి ఇంత వరకు తోలగించలేదన్నారు. దానికి తోడు నూతనంగా రేకులతో నిర్మాణాలు చెపట్టారన్నారు.మిల్లర్లు ఇంత వరకు ఎందుకు తొలగించలేదని అడిగితేతొలగించేది లేదని అధికారులు సమాదానం చెప్పటం బాధాకరం అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం మిక్సర్‌ను తొలగించాలని అందోళన చేస్తుంటే అదికారులు,ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదన్నారు.శాసనసభ్యులు మాటల్లో కులం,బలం విషయాలు ఎందుకు వస్తున్నాయో అర్థం కావడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుల గొట్టిపాటి శ్రీకృష్ణ,గోగిని అధిశేషు,ఎస్‌కే అసీఫ్,తదితరులు పాల్గోన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో సత్యవతికి సత్కారం

**తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త :** నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరికథా భాగవతారిణి వేములవాడ సత్యవతిని తెలుగుదేశం పార్టీ నాయకులు దివి అనిత, కె.సునీత, గౌరీ సునీత, లక్ష్మీ ప్రసన్నలు, వాలువ పూలమాలలు జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, పి.పి.రాజు, డి.భవాని, జి.ప్రసాద్, ఎం.రాఘవరావు, డి.శెట్టి భాస్కర్, డి.సత్యం, ఘంటసాల లక్ష్మణరావు, శ్యామ్, నాగరాజు, శ్రీనివాస్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు. నేడు అప్పుచేసి పప్పుకూడు సినిమా ప్రదర్శింపగా, రేపు మంగళవారం తెనాలి రామకృష్ణ కవి చిత్ర ప్రదర్శన ఉంటుందని, ప్రతి రోజు ఉదయం 8.30గంటలకు ఈ ఉచిత సినిమా ప్రదర్శనలు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు పాటు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.



# మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా వైకాపా పనిచేస్తుంది

**బావట్ల,నవంబర్21,ప్రభాతవార్త:** మత ్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వం పనిచేస్తుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు.ప్రపంచ మత్స్యకారుల సంక్షేమదినోత్సవం సందర్బంగా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశపు మందిరంలో లబ్దిదారులకు నగదు చెక్కులను పంపిణి చేసి సమావేశాని ్న నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి మాట్లాడుతూ మత్స్యసంపద పై అదారపడి జీవిస్తున్న మత్స్యకారుల జీవితాలు ప్రభుత్వ చర్యలతో పూర్తిగా మారిపోయాయన్నారు.మత్స ్యకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్ తీసుకుంటున్నసాహసోపేతమైన నిర్ణయాలతో మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తున్నాయన్నారు.మత్స్యకార రంగంలో వచ్చే మార్పులకు తగినట్లుగా ప్రభుత ్వం నూతన నిర్ణయాలు తీసుకుని మత్స్యకారుల జీవన శైలి మారే విధంగా పనిచేస్తుందన్నారు.అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యే గుర్తింపు పొందిన వృత్తిగా మత్స్యకార వృత్తి నిలిచిందన్నారు.మత ్స్యకారుల ధినోత్సవాన్ని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించటం అబినందనీయమన్నారు. వ్యవసాయ రంగంతో సరిసమానంగా అక్వారంగం గురి ్తంపు పొందిందన్నారు. ఈ మెరకు ప్రభుత్వం అక్వారంగానికి కూడా ప్రోత్సాహం అందిస్తుందన్నారు.మత్సకారుల జీవన విధానం మార్చడానికి ప్రభుత ్వం విషేశంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు.ప్రభుత్వం పపంణి చేస్తున్న యూనిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి చెందాలన్నారు. మత్స ్యకారులకు అదిక స్థాయిలో రాయితీలు ప్రభుత్వం కల్పించడం సంతోషదాయకమన్నారు.తీర ప్రాంతాలు,మత్స్యకారుల అభివృద్దికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు.సముద్ర ఉత్పత్తులు పెంచడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. చీరాల ,నిజాంపట్నం ఒడరేవుల అభివృద్దికి ప్రభుత్వం శ్రీకారం చుట్ ్టిందన్నారు.తీర ప్రాంతాలు గతంలో అద్వానంగా ఉండేవని ఈ ప్రభుత్వంలో అభివృద్ది బాటలో పయనిస్తున్నాయన్నారు.చీరాల ఒడరేవు వద్ద కొన్ని సమస్యలు ఉండటంతో మత్స్యకారులు ఇబ్బ ందులు పడుతున్నారని, అ సమస్యలను పరిష్కరిండానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.మత ్స్యకారుల జీవితాల్లో మార్పులు తెచ్చెందుకు విషేశంగా కృషి చేస్తుందని జెసి కె.శ్రీనివాసులు తెలిపారు.ప్రభుత్వం పంపిణి చేసిన పధకాలను మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి పి.సురేష్,మత ్స్యకార సొసైటీ అధ్యక్షులు మామిడయ్య, అనంత నగేష్,సొసైటీ డైరెక్టర్ చెంచయ్య,ఏడుకోండలు,తదితరులు పాల్గొన్నారు.




**లైవ్ పిష్ ట్రాన్స్ పోర్టు వాహనాన్ని లబ్దిదారునికి అందిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి,కలెక్టర్ విజయకృష్ణన్**

# సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం

**కర్లపాలెం, నవంబర్21,ప్రభాతవార్త:** అపదలో ఉన్న వారిని అదుకోవడానికి సిఎం సహాయనిధి నగదు చెక్కు ఎంతగానో ఉపయోగ పడుతుందని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు. మండల పరిదిలోని తుమ్మలపల్లి గ్రామంలో సోమవారం లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కును అందిచారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తుమ్మలపల్లికి చెందిన దబ్బకూటి మత్తమ్మ వైద్యం ఖర్చుల నిమ్మితం రూ.48వేల నగదు చెక్కును అందించటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు సీతారామరెడ్డి, ఉపాధ్యక్షులు సుబ్బారావు,నాయకులు పేరాల సురేష్, కాజా, సత్యనారాయణరెడ్డి, మరకా పెద్దబ్బాయి ,సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.



# మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళాలి

## - ఎంపిపి భవనం పద్మలీల

**పొన్నూరు, నవంబర్ 21,ప్రభాతవార్త:** మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు మండలస్థాయి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి భవనం పద్మలీల కోరారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి పద్మలీల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని మన ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను పూర్తిస్థాయిలో నెరవేర్చడంలో అధికారుల కృషి ఎనలేనిదన్నారు. అధికారులంతా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. మండలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసే విధంగా అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకు సాగుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నవరత్నాలను ప్రవేశపెట్ట అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం ద్వారా పేదలు అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. జగనన్న కాలనీలలో ఇంటి నిర్మాణాలు వేగవంత చేసే విధంగా ఆయాశాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాబోయే రోజుల్లో వరి కోతలు కోసేందుకు రైతులు సిద్ధమవుతున్న నేపథ్యంలో వారి వద్ద ధాన్యాన్ని ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలన్నారు. రైతులు తక్కువ ధరకు విక్రయించుకోవద్దని, దళారులను ఆశ్రయించవద్దని ఎంపిపి పద్మలీల సూచించారు. రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించుకొనేందుకు రైత భరోసా కేంద్రాలను, వ్యవసాయాధికారుల సలహాలను తీసుకోవాలన్నారు.

**పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేపట్టాలి: తహశీల్దార్**

పేదలందరికీ ఇళ్ళు పథకంలో ఇంటి నివేశన పట్టా పొందిన ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కోరారు. ప్రతి ఒక్కరూ ఇంటి నిర్మాణాలు చేసుకొనేవిధంగా గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులైన ఎంపిటిసిలు, సర్పంచులు లబ్దిదారులకు అవగాహన కల్పించి చైతన్య పరచాలన్నారు. డిసెంబర్ 31నాటికి పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసే విధంగా అధికారులంతా ప్రణాళికా బద్దంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇంటి నిర్మాణాలు చేపట్టడంలో రాష్ట్రంలోనే పొన్నూరు మండలం చివరి స్థానంలో ఉందన్నారు. ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయంగా ముందుకు సాగితే మరింత మందితో ఇంటి నిర్మాణాలు చేపట్టవచ్చన్నారు. గ్రామాల్లోని గ్రామ కంఠ స్థలాలు రిజిస్ట్రేషన్‌కు తహశీల్దార్ కార్యాలయం నుంచి ఎలాంటి పత్రాలు ఇవ్వడానికి వీలు లేదన్నారు. ప్రభుత్వ పథకంలో ఇంటి నిర్మాణాలు చేపట్టేవారికి మాత్రం పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

**అడంగళ్, 1బిలు మూడేళ్ళే నుంచి పెండింగ్‌లో వున్నాయి: సర్పంచి**



**మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి భవనం పద్మలీల తదితరులు**

తమ మన్నవ గ్రామంలో అడంగళ్, 1బిలు ఆన్‌లైన్ కాక మూడేళ్ళ నుంచి పెండింగ్‌లో ఉన్నాయని సర్పంచ్ బొనిగల నాగమల్లేశ్వరరావు సమావేశంలో ప్రశ్నించారు. ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పొందిన పొలాలకు అడంగళ్, 1బిలు నమోదు కాకపోవడంతో ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా పొందేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. అంతేకాక రుణాలు పొందాలన్నా, ప్రభుత్వం నుంచి వచ్చే ఏ రాయితీ కూడా ఉపయోగించుకొనేందుకు వీలు లేకుండా పోతుందని ప్రశ్నించారు. అందుకు స్పందించిన తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ పరిశీలించి నిబంధనల మేరకు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**హెల్పర్ నియామకం చేపట్టాలి: సర్పంచి**

తమ గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉన్నప్పటికీ గ్రామానికి మాత్రం ఇంత వరకు హెల్పర్‌ను విద్యుత్‌శాఖ నియమించకపోవడం చాలా విచారకరమన్నారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాలను పరిష్కరించకుండా కొత్త అంశాలను ఏ విధంగా సూచించాలన్నారు. గ్రామంలో గ్రామంలో సింగిల్ ఫీడర్ ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని గత సమావేశంలో చెప్పినప్పటికీ ఇంత వరకు అధికారులు వాటిని చేపట్టకపోవడం ఇబ్బందికరంగా ఉందన్నారు. అందుకు స్పందించిన ఎఈ వెంకటనారాయణ త్వరలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

**డిసెంబర్‌లో కొనుగోలు కేంద్రాలు తెరుస్తాం: వ్యవసాయాధికారి వెంకట్రామయ్య**

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను తెరుస్తామని వ్యవసాయాధికారి వెంకట్రామయ్య చెప్పారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాలను పది క్లస్టర్లుగా విభజించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొందన్నారు. రానున్న రబీ సీజన్‌కు కూడా ఎరువులు ఆర్బీకే కేంద్రాలలో నిల్వ ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఆర్బీకే సెంటర్‌లో 10నుంచి20టన్నులు యూరియాను నిల్వ ఉంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఎరువులను నిల్వ ఉంచడం ద్వారా కొరతను కొంత వరకు నివారించవచ్చన్నారు. అన్నిశాఖల అధికారులు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలను, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని వివరించారు. సమావేశంలో ఎంపిడిఓ భవనం మారుతీశేషమాంబ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబటి రాఘవయ్య, వెంకటేశ్వరరమ్మ, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, ఇరిగేషన్ ఎఈ విజయరావు, డ్రెయినేజి జెఇ రమేష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

**చిలకలూరిపేట, నవంబర్21, ప్రభాతవార్త:** కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన 20మంది పేద విద్యార్ధిని, విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ5వేలు ఉపకార వేతనాలను సోమవారం పంపిణీ చేశారు. కార్తీక వనభోజన మహోత్సవ కార్య క్రమాన్ని బొప్పూడి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి కళ్యాణ మండపంలో వైభవంగా




పేద విద్యార్థినికి ఉపకార వేతనం అందిస్తున్న టుబాకో బోర్డు మాజీ ఛైర్మన్ యడ్లపాటి రఘునాధబాబు,కోటి రూపాయిల స్థలం దానంచేసిన గుంటు మస్తానయ్యను సత్కరిస్తున్న బెజవాడ వెంకట్రావు

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కాకతీయ సేవా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకట్రావు,టుబాకో బోర్డ్ మాజీ ఛైర్మన్ యడ్లపాటి రఘునాధబాబు, బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యడ్లపాటి స్వరూపరాణి, సంఘ గౌరవ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు,అధ్య క్షుడు పోట్రు పూర్ణచంద్రరావు, ప్రధాన కార్యదర్శి దండా గోపి, రాష్ట్ర కమిటి కార్యదర్శి వెలగా కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కనకమేడల శ్రీనివాస చక్రవర్తి, సంయుక్తకార్యదర్శి తమ్మినేని రమేష్‌బాబు, నంద్యాల జిల్లా అధ్యక్షులు పరూచూరి శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి మారెళ్ల ఇందిర,స్దానిక సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొని సేవా సమితి చేస్తున్న సేవాకార్యక్రమాలను అభినందించారు.కాకతీయ సేవాసమితికి కోటి రూపాయిలు విలువచేసే భూమిని దానం చేసిన గుంటు మస్తానయ్య ను రాష్ట్ర నాయకులు, స్దానిక సేవాసమితి నాయకులు ఘనంగా సత్కరించారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహనికి అతిధులందరూ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంగీత విభావరి కార్య క్రమం సభ్యులను ఆనంద డోలికలలో తేలియాడించింది. అనంతరం కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలని వినతి

**చిలకలూరిపేట, నవంబర్21, ప్రభాతవార్త:** వసతి గృహలలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స ్పందన కార్యక్రమంలో తహసిల్దార్ జి సుజాతకు ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీనునాయక్ తదితర నాయకులు వినతిపత్రం అందచేశారు. రాష్ట్రంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వసతి గృహలలో చదువుతున్నఎస్సీ,ఎస్టీ,బిసి, ముస్లిం మైనారిటి విద్యార్దుల పరిస్దితి



తహసిల్దార్ జి సుజాతకు వినతిపత్రం అందిస్తున్న ఏపి గిరిజన ఐక్య వేదిక నాయకులు

దయనీయంగా ఉన్నదని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యార్దులకు తక్షణమే నూలు దుప్పట్లు పంపిణీ చేయాలన్నారు. వసతిగృహలలో క్లీనిక్‌లు ఎర్పాటు చేయాలని, మండలంలోని మురికిపూడి గ్రామంలో ఉన్న వసతి గృహనికి మౌలిక వసతులు ఎర్పాటు చేయాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఏపి గిరిజన సంఘాల ఐక్యవేదిక పట్టణ గౌరవ అధ్యక్షుడు బాణావతు చిన్ననాయక్, అధ్యక్షులు పాలపర్తి శ్రీనివాసరావు, సహయ కార్యదర్శి దేవర, డేవిడ్, తన్నీరు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీనోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి

**చిలకలూరిపేట, నవంబర్21, ప్రభాతవార్త:**

కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బొమ్మ ముద్రించాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం తహసిల్దార్ జి సుజాతకు నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం తహసిల్దార్ కార్యలయం ఎదుట జాతీయ బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసు పృధ్వీరాజ్ ,



తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న జాతీయ బిసి సంక్షేమ సంఘన నాయకులు

ఎస్టీ సంఘ నాయకుడు దేవరకోండ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరహరదీక్షను ప్రారంభించారు. నిరహరదీక్ష శిబిరానికి ఏపి గిరి జన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ అధ్యక్షత వహించారు. దీక్షలో పాల్గొన్నవారిలో జాతీయ బీసి సంక్షేమ సం ఘం నియోజకవర్గ ప్రధాన సలహదారు లు కొండ్రముట్ల నాగేశ్వరరావు, తన్నీరు వీరాంజనేయులు, బత్తుల శ్రీనివాసరావు, ఆలా శివ, గోపి, పిట్టల అంజిబాబు, కొల్లి నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కలెక్టర్‌కు 'తెలుగు యువత' వినతి

**చిలకలూరిపేట, నవంబర్21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి మద్దిబోయినశివ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కార్యాలయంలో కలసి వినతిపత్రం అందించారు. నిరుద్యోగ యువత సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిబోయిన శివ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనారిటి



బ్యాక్‌లాగ్ పోస్టులు బర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న రాష్ట్ర తెలుగు యువత నాయకులు

యువతకు స్వయం ఉపాధి కార్పోరేషన్ ద్వారా జిల్లాల వారీగా పారిశ్రామిక కారిడర్ ఎర్పాటు చేయాలని, నిరుద్యోగులకు సంబంధించి వెంటనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను జగన్‌మోహన్‌రెడ్డి మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పల్నాడు జిల్లా అధ్యక్షుడు కుమ్మెత కోటిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత గంగయ్య, పొనుగోటి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు సైదా, సత్తెనపలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు చిన్నబోయిన రాఘవ, నరసరావుపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడు సాగర్‌బాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కరుణాకర్ మరియు తెలుగు యవత నాయకులు పాల్గొన్నారు.

# నేడు సచ్చిదానంద సరస్వతి రాక

**చిలకలూరిపేటటౌన్, నవంబర్21, ప్రభాతవార్త:** నేడ పట్టణానికి శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస ్వతి స్వామిజీ రానున్నారు. పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో వేంచేసిన శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్దానానికి ఉదయం 7 గంటలకు సా ్వమీజీ వస్తారని భక్తులు దేవాలయానికి వచ్చి స్వామీజిని దర్శించుకోవాలని ధర్మసంఘం సభ్యులు తెలియచేశారు.

# 'చైతన్య లిటిల్స్' విద్యార్థులకు బహుమతులు

**చిలకలూరిపేట, నవంబర్21, ప్రభాతవార్త:**

55వ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని స్దానిక జిల్లా గ్రంధాలయంలో గత వారంరోజుల నుంచి జరిగిన వివిధరకాల పోటీలలో చైతన్య లిటిల్స్ విద్యార్దులు పలు బహుమతులు సాధించారు. బహుమతులు సాధించిన వారిలో షేక్ హప్సా, యస్ జస్వంత్, పి శివ సుప్రజ్,ఎ చైత్రశ్రీ, షేక్ మెహతాజ్, ఆర్ మహేష్, ఎ చైతశ్రీ, టి సాత్విక, షేక్ యాస్మిన్, యం మోహన్‌సాయి, పి శామిల్ సందీప్, యస్‌కె షాహిద్,



యండి ఆసిఫ్, షార్జిల్, కె హర్సిణి తదితరులు వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్నారు. వీరందరిని పాఠశాలలో సోమవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో స్కూల్ డైరక ్టర్ఈదర వెంకట గిరీష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మీ, ఎఒ రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# భక్తులతో పోటెత్తిన కోటప్పకొండ

**నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ క్షేత్రం కార్తీక సోమవారం చివరి వారం కావడంతో భక్తులతో పోటెత్తింది. తెల్లవారుజాము నుండే భక్తులు తలంటుస్నానాలు ఆచరించి స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. చేదుకో కోటయ్య చేదుకో అంటూ...ఓం నమ:శివాయ శంభోశంకరా అంటూ స్వామివారి స్మరణ చేస్తూ స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని ప్రత్యేకంగా తెప్పించిన పూలతో సుందరంగా తీర్చిదిద్దారు. స్వామివారిని కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వామివారికి అర్చకులు వివిధ రకాల అభిషేకాలను, పూజలను నిర్వహించారు. మహిళా భక్తులు ఆలయ ఆవరణలో ఉన్న మర్రిచెట్టు వద్ద దీపారాధనలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా మెట్ల మార్గంలోనూ కుంకుమ పూజ చేసే భక్తుల సంఖ్య అధికంగా కనిపించింది. క్యూలైన్లలో భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరడంతో ఆలయ ఈఓ వేమూరి గోపి,



ప్రత్యేక అలంకరణలో శ్రీ త్రికోటేశ్వరస్వామి

సూపరింటెండెంట్ నాగిరెడ్డిలు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు దగ్గరుండి మరీ పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు. అదే విధంగా అన్నదానం నిర్వహించారు.

# గ్యార్మీ పండుగ మత సామరస్యానికి నిదర్శనం

**నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** గ్యార్మీ పండుగ మత సామరస్యానికి వేదిక అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. గ్యార్మీ వేడుకలలో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యార్మీ వేడుకల్లో పాల్గొన్న వారికి శుభాకాంక్షలు తెలిపరు. మతపెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలోని 1వ వార్డులో



గ్యార్మీ వేడుకల్లో ఎమ్మెల్యే గోపిరెడ్డి, ముస్లిం పెద్దలు

జెండా చెట్టు వద్ద ప్రతి ఏడాది సాంప్రదాయంగా పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కోలాహలంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అల్లా అందరిని సంతోషంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిశెట్టి కొండా, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ప్రయాణికుల సంతోష వారోత్సవాలు

**నరసరావుపేట టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త :** ప్రయాణికుల సంతోష వారోత్సవాలను స్థానిక డిపోలో సోమవారం డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. చిరునవ్వు తో వారిని గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అదే విధంగా ఆర్టీసీ సేవలను ఎప్పటికప్పుడు వారికి తెలియజే యాలన్నారు. ఆర్టీసీ కల్పించిన మొబైల్ యాప్, నెట్, ఆథరైజ్డ్ టిక్కెట్ బుకింగ్ ఏజెంట్స్, కాల్ సెంటర్, వాట్సాఫ్ తదితర సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయాణికులు ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ వీరాస్వామి కోరారు.

# అర్జీదారులకు అన్నదానం

**నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** స్పందన కార్యక్రమానికి సోమవారం హాజరైన అర్జీదారులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, విశ్వజనని ఫౌండేషన్ సభ్యులు బత్తుల మురళి, బొగ్గారపు బ్రహ్మానందం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్జీదారులకు సోమవారం పి.నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో భోజన వసతి కల్పించారు. ప్రతి సోమవారం దాతల సహకారంతో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులకు



ఇటువంటి సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న బత్తుల మురళి, బొగ్గారపు బ్రహ్మానందం, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లు అభినందించారు.

# బ్లాక్‌మెయిల్‌కు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** ఐడి కానిస్టేబుల్ నంటూ సిగరెట్లు విక్రయించే వ్యక్తిని బ్లాక్‌మెయిల్ చేసిన బి.గణనాధాన్ని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. సి.ఐ.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలు తెలియజేశారు. ఎన్.శ్రీనివాసరావు అనే వ్యక్తి పట్టణంలో సిగరెట్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో బరంపేటలోని కెఎస్ఆర్ ఫంక్షన్ ప్లాజా వద్ద సిగరెట్లు విక్రయిస్తున్న సమయంలో



గురిజేపల్లికి చెందిన బి.గణనాధం అతనికి వద్దకు వచ్చారు. శ్రీనివాసరావును దొంగ సిగరెట్ ప్యాకెట్లు విక్రయిస్తున్నావంటూ బ్లాక్‌మెయిల్ చేశాడు. కేసు పెట్టి స్టేషన్‌కు తీసుకెళ్తానని కానిస్టేబుల్‌గా చెప్పుకొని శ్రీనివాసరావును బెదిరించాడు. రూ.10 వేలు డిమాండ్ చేసి రూ.3 వేలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు రంగ ప్రవేశం చేసి నిందితుడు గణనాధంను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

# వనమా సుబ్బారావు విగ్రహావిష్కరణ

**రొంపిచర్ల, నవంబర్ 21 ప్రభాతవార్త :** సత్తెనపల్లి రోడ్డులోని మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్‌లో సోమవారం మార్కెట్ వ్యవస్థాపక అధ్యక్షులు వనమా సుబ్బారావు విగ్రహావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి అత్తులూరి వెంకటేశ్వర్లు, వారి కుమారులు వనమా శివ, వనమా శ్రీనుతో పాటు వనమా పవన్‌కుమార్, వనమా వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, బత్తుల మురళి, క్లాత్ మార్కెట్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ఎంతో ముందుచూపుతో వ్యాపారుల కోసం స్థలం సేకరించి తక్కువ సమయంలో మార్కెట్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ కాంప్లెక్స్‌లో వందలాది మంది వ్యాపారులు, గుమస్తాలు, టైలర్లు జీవనం పొందుతున్నారని తెలియజేశారు.

# భక్తులతో కిటకిట లాడిన శివాలయాలు

**యడ్లపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త :** కార్తీక మాసం చివరి సోమవారం కావటంతో తెల్లవారుజాము నుండే శివాలయాలు భక్తులతో నిండాయి. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. దేవాలయాల వద్ద కార్తీక దీపోత్సవాలను నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని శివాలయాలు సోమవారం భక్తులతో నిండాయి. ఉదయం నుండే ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వంకాయలపాడు గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామివారి దేవాలయంలో పంచామృతాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



# ఘనంగా సకలజనుల కార్తీక వన సమారాధన

## ముఖ్య అతిథిగా హాజరైన ఎంపి లావు కృష్ణదేవరాయులు

**వినుకొండ, నవంబర్21, ప్రభాతవార్త:** పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకొని వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి స్వామి సన్నిధిలో సోమవారం ఏర్పాటు చేసిన సకల జనుల కార్తీక వన సమారాధన కార్యక్రమంకు భక్తులు పోటెత్తారు. వినుకొండ నియోజకవర్గ ప్రజలుతోపాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కొండపైకి వచ్చే భక్తుల సౌకర్యార్ధం ఆర్టిసి బస్సులు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా రెవిన్యూ,మున్సిపల్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసులు పకడ్బందీ బందోబస్తు నిర్వహించారు. భక్తులు, ప్రజలు వేకువజాము నుంచే కొండపైకి చేరుకుని స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆయన సతీమణి ఆదిలక్ష్మి, కుమారుడు గిరిబాబు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. నర్సరావు పేట పారమెంట్ సభ్యులు లావు శ్రీ కృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు,



అభిషేకాలు చేసి రుద్రాభిషేకం, మహాచండీయాగం, శివపార్వతుల కళ్యాణోత్సవం వంటి విశిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సహపంక్తి వన భోజన కార్యక్రమాల్లో ప్రజలతో కలసి భోజనాలు చేశారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా యావత్ మానవాళి క్షేమాభివృద్ధి నిమిత్తం ఏర్పాటు చేసిన సకల జనుల వన సమారాధన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఎంపి కృష్ణదేవరాయలు అన్నారు. వినుకొండ రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని పల్నాడు ప్రాంతానికే కాక రాష్ట్రంలో గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. దేవాతిదేవుడు మహాశివుని ఆశీస్సులు, వినుకొండ ప్రజల అండదండలతో శరవేగంగా వినుకొండ ప్రాంతం అన్ని విధులుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# డ్వాక్రా గ్రూప్‌లో అవకతవకలపై ప్రాజెక్టు డైరక్టర్ పిర్యాదు

**దాచేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:** దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామంలోని స్రవంతి మహిళా గ్రూప్‌లో లావాదేవీలు అవకతవకలు జరిగాయని నర్సరవుపేటలోని ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో స్పందన కార్యాక్రమంలో వ్రాతపూర్వకంగా సోమవారం పిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్బంగా స్రవంతి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ గ్రూపు సభ్యులమైన మా నలుగురికి తెలియకుండా ఆర్ధిక లావాదేవీలు జరుగుతున్నాయని స్దానిక ఎపియం కు తెలియజేయగా మీ దిక్కున్నచోట చెప్పుకోమని దురుసుగా చెప్పడంతో చేసేదేమి లేక పల్నాడు జిల్లా డిఆర్డిఏ పిడి కార్యాలయంలో తమ గోడును వెల్లబుచ్చుకొన్నామన్నారు.గ్రూపు లోను



నర్సరావుపేటలో ప్రాజెక్టు డైరక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేస్తున్న గామాలపాడు మహిళలు

తీసుకునేందుకు వెళ్ళాలని సభ్యులు అందరూ నిర్ణయం తీసుకోగా గ్రూపు సభ్యుల్లోనే కొంతమందితో స్దానిక అధికారులు కుమ్మక్కై తప్పనిసరిగా ప్రతి సభ్యురాలు లోను తీసుకొన్న వెంటనే ఒక్కోక్కరూ నాలుగువేలు చెల్లించాలని స్దానిక విఓఏ ద్వారా లంచం అడగటంతో దానిని తిరస్కరించినందుకు మాకు ఈ గతి పట్టిందని బాధత మహిళలు వాపోయారు.మా నలుగురుకి తెలియకుండా పొదుపు ఖాతాలోని డబ్బులను డ్రా చేయడం జరిగిందని వాపోయారు.తేదీలను పొందుపరచి అధికారుల వద్ద ఆమోదం పొందని తీర్మానాలను బ్యాంకు అధికారుల వద్దకు తీసుకెళ్ళి గ్రూపు లోను తీసుకోవడం జరిగిందని ఇదేంటని అడిగితే గ్రూపు నుంచి మిమ్ములను తొలగించినామని అధికారులు,అధికారులతో కుమ్మక్కైన గ్రూపుకు చెందిన మరో మహిళ దురుసుగా సమాధానం చెప్పడంతో జిల్లా కార్యాలయం మెట్లు ఎక్కాల్సి పరిస్దితి వచ్చిందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్రవంతి మహిళా గ్రూపును పరిశీలించి మాకు తగిన న్యాయం చేయాలని అవకతవకలకు పాల్పడ్డ గ్రూపు సభ్యులపై వారికి సహాకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# స్పందన కార్యక్రమానికి వినతుల వెల్లువ

**నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :**

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో** ...బిసి సంక్షేమ సంఘం నాయకులు బాదుగున్నల శ్రీను, మురళి, ఆంజనేయులు, వడ్డెర సంఘం నాయకులు నరసింహారావు, రజక సంఘం నాయకులు మల్లికార్జున రావు, జైభీమ్ భారత్ పార్టీ నాయ కులు గోదా జాన్‌పాల్, ఎంఐఎం నాయకులు మౌలాలి, మస్తాన్‌వలి, ఎమ్మార్పీయస్ నాయకులు నగేష్ తదితరులు జాయింట్ కలెక్టర్‌కు



వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కొరకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ధర్నాచౌక్‌కు స్థలం కేటాయించాలన్నారు. త్వరితగతిన ఆ స్థలాన్ని కేటాయించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మార్పీయస్ ఆధ్వర్యంలో...**ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య ఆధ్వర్యంలో జేసి శ్యామ్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. గురవాయపాలెం గ్రామానికి చెందిన జి.రత్తయ్యకు సంబంధించి పెట్లూరివారిపాలెం పంచాయితీ పరిధిలో ఉన్న పొలం ఆక్రమణకు గురైందని, ఆ పొలాన్ని తక్షణమే స్వాధీనం చేయాలని కోరారు. పొలానికి సంబంధించిన రత్తయ్య మృతిచెందారన్నారు. వారి కుటుంబసభ్యులకు భూమిని అప్పగించాలని ఈ సందర్భంగా మీరయ్య కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, అంకమ్మరావు, రాణి, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

**నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి : తెలుగుయువత**

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని తెలుగుయువత నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు, కుమ్మెత కోటిరెడ్డి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బలహీన వర్గాల వారికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారిడార్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అజయ్, శివారెడ్డి, శివ, రాఘవ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి వర్గాలకు అధికారం తెదేపాతోనే సాధ్యం

## : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, నవంబర్ 21 ప్రభాతవార్త :** బలహీన వర్గాల వారికి అధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్దానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఎస్.టి.సెల్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఎస్.టి.సెల్ అధికార ప్రతినిధిగా కంద్రాతి సాంబయ్య, అధ్యక్షులుగా సింహాద్రి గంగాధర్, పట్టణ అధ్యక్షులుగా వెంకట్రావు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమానికి జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు కోటా నాయక్, ఉపాధ్యక్షులు శ్రీనునాయక్‌లు నూతన కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేసినట్లు తెలిపారు. నందమూరి తారక రామారావు స్దాపించిన తెలుగుదేశం స్దాపించిన



మాట్లాడుతున్న డాక్టర్ అరవింద్‌బాబు

నాటి నుండి బలహీన వర్గాల వారికి అండగా నిలిచిందన్నారు. నూతనంగా ఎంపికైన వారికి డాక్టర్ అరవింద్‌బాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కర్యాక్రమంలో నాయకులు విశ్వేశ్వరరావు, బాలకోటిరెడ్డి, కొట్టా కిరణ్, పులిమి రామిరెడ్డి, బడేబాబు, షరీఫ్ పాల్గొన్నారు.

# వర్షం..తీవ్ర చలిగాలతో కూడిన వాతావరణం

**యడ్లపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మండలంలో సోమవారం తెల్లవారుజాము నుండే తేలికపాటి వర్షంతో ప్రారంభమైంది. ఉదయం నుండి చిన్నపాటి చిరుజల్లులు సాయంత్రం వరకు పడుతూనే ఉంది. దీనికి తోడు అల్పపీడన ప్రభావంతో చలిగాలుల తీవ్రత అధికంగా ఉండటంతో జనసంచారం భారీగా తగ్గింది. రాత్రి సమయాలలో 18డిగ్రీల వరకు పడిపోవటంతో



చలితీవ్రత అధికంగా ఉండటం జరిగింది. అల్పపీడనంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. పొలాలలో పత్తితీతలు కూలీల సమస్యలతో మందకొడిగా సాగుతున్నాయని, దీని కారణంగా వర్షంకు అదికాస్తా తడిచిపోవటం వల్ల నాణ్యత తగ్గి ధర పడిపోతుందని అంటున్నారు. గత సంవత్సరం నవంబర్ ఇదే రోజులలో కురిసిన భారీ వర్షానికి పల్లపు ప్రాంత పొలాలు అన్నీ నీటిమయం కారణంగా పంట పూర్తిగా దెబ్బతిన్నది గుర్తుచేస్తున్నారు.

# గ్రామానికి రిక్రియేషన్ క్లబ్ కేటాయించండి

### ఎమ్మెల్యే పీఆర్కేకు వినతి

**విజయపురిసౌత్, నవంబరు 21 ప్రభాతవార్త:** స్థానిక రిక్రియేషన్ క్లబ్‌ను గ్రామానికి కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు ఊరే మార్కు సోమవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కోరారు. క్లబ్ గ్రామస్థుల అవసరాలకు ఎంతో ఉపయోగంగా ఉండేదని, ఏపీఆర్‌డీసీ కళాశాల వారు గ్రామస్తుల అనుమతి లేకుండా క్లబ్ స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ఎటువంటి కార్యక్రమాలు చేసుకోవాలన్నా ఆలయాల్లో నిర్వహించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. క్లబ్‌ను గ్రామానికి చెందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పీఆర్కే అధికారులను ఆదేశించడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# కన్న బిడ్డను కడతేర్చిన యువతి

### మాచర్లలో ఘోరం

**మాచర్ల, నవంబరు 21 ప్రభాతవార్త:** పెళ్లి కాకుండానే తల్లయింది.. నవమోసాలు మోసి జన్మనిచ్చింది.. పురిటి బిడ్డను కడతేర్చి యమలోకానికి పంపింది ఆ తల్లి.. ఈ సంఘటన మాచర్ల పట్టణంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పట్టణంలోని నెహ్రూనగర్‌కు చెందిన 20 యేళ్ల యువతి తన తల్లిదండ్రులు మరణించడంతో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటోంది. అయితే ఈమె పెళ్లి కాకుండానే తల్లయింది. సోమవారం ఆడ శిశువుకు జన్మనిచ్చింది. బిడ్డ పుట్టగానే ఆ బిడ్డను నీటి బక్కెట్‌లో ముంచి కడతేర్చింది. విషయం బయటకు పొక్కడంతో సచివాలయ మహిళా పోలీసు, ఆశావర్కర్ ఆ ఇంటికి చేరుకున్నారు. ఇంటి లోపలికి వెళ్లి చూడగా విగతజీవిగా పసిబిడ్డ కనిపించింది. దీంతో ఆ బిడ్డను పట్టణ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే బిడ్డ మృతిచెందింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



పసిబిడ్డ మృతదేహం

# రేపు సుందరరామిరెడ్డి విగ్రహావిష్కరణ

**మాచర్ల, నవంబరు 21 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పార్కు సెంటర్లో ఈనెల 23వ తేదీన స్వర్గీయ పిన్నెల్లి సుందరరామిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు లేళ్ల అప్పిరెడ్డి, నంబూరి శంకరరావు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు, కాసు మహేష్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు.

# కమిషనర్ రమణబాబుకు తెదేపా నేతల వినతి

**మాచర్ల, నవంబరు 21 ప్రభాతవార్త:** పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ రమణబాబును కలిసి టీడీపీ నేతలు వినతిపత్రం అందించారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని తమకు తెలియజేయాలని, ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం అందించలేదని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, సయ్యద్ అన్వర్‌బాషా, మున్నా రాంబాబు యాదవ్, మాచర్ల బాబు, చల్లా వెంకటేశ్వర్లు, కొమెర సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమ కోసం వైకాపా ఎప్పుడూ సిద్ధం

### గార్మీ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త:** ముస్లింలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు వైసీపీ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కారంపూడిలోని ముస్లింల బజారులో గార్మి పండుగ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసి మహబూబ్ సుభాని జెండాచెట్టును ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే పీఆర్కేను ముస్లింలు ఘనంగా సన్మానించారు. బస్టాండ్ సెంటర్ నుంచి జెండా చెట్టు వరకు గుర్రంపై ర్యాలీగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముస్లింల కోసం 4 శాతం రిజర్వేషన్ కల్పించి, మైనార్టీ విద్యార్థుల కోసం దుల్హాన్ పథకం కూడా ప్రవేశపెట్టిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల పార్టీ కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, షేక్ అక్బర్, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, షేక్ షాజన్, ప్రమీలాబాయి తేజానాయక్, షేక్ ఆరీఫ్, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య, షేక్ జానీబాషా, రిటైర్డ్ ఆర్అండ్‌బి వర్క్ ఇన్‌స్పెక్టర్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పీఆర్కేను గుర్రంపై ఎక్కించి ర్యాలీగా తీసుకొస్తున్న ముస్లింలు

# పల్నాటి వీరారాదన ఉత్సవాల సందర్భంగా జాతీయస్థాయి ఎడ్ల పందాలు

**కారంపూడి, నవంబరు 21 ప్రభాతవార్త:** పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని జాతీయస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు వైసీపీ పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య సోమవారం తెలిపారు. ఈనెల 23 నుంచి 29వ తేదీ వరకు వీర్ల దేవాలయ సమీపంలో జాతీయస్థాయి ఎడ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిల ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఎడ్ల పందాలు ఏడు భాగాలుగా జరుగుతాయని, ఉత్సాహవంతులైన రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎడ్ల పందాల ప్రారంభోత్సవానికి జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు, పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజని, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు శ్రీకృష్ణ దేవరాయలు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు.



వైసీపీ పట్టణ కన్వీనర్ బొమ్మిన అల్లయ్య

# టిజెఎస్ జిల్లా అధ్యక్షునిగా బాదినీడి నియామకం

**సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :** తెలుగు జన సేవాసమితి జిల్లా అధ్యక్షునిగా న్యాయవాది బాదినీడి శ్రీనివాసరావు నియమితులయ్యారు. సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరువ చేయడంలో టిజెఎస్ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. సమితికి అధ్యక్షునిగా తమను నియమించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా శ్రీనివాసరావు అన్నారు. త్వరలో గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను నియమిస్తామని ఆయన తెలియజేశారు.

# తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్ళటమే ప్రభుత్వ లక్ష్యం

### : ఎమ్మెల్యే పిఆర్కే

**విజయపురిసౌత్, నవంబర్ 21 ప్రభాతవార్త :** విజయపురిసౌత్ గ్రామంలో దేచవరం క్యాంప్ తండాలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సేవాలాల్ మహారాజ్, మహాలక్ష్మమ్మ స్వామి అమ్మవార్ల ఆలయ శంఖుస్థాపన, భూమిపూజ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సంవత్సరంలో గ్రామ పెద్దలు అడగటం జరిగిందని కానీ కరోనా ఉన్న నేపథ్యంలో నిర్మాణపనులు చేపట్టలేకపోయామన్నారు. మొన్న జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్యటిస్తుండగా పెద్దలు, ప్రజలు గుర్తు చేశారు. అతి త్వరలో దేవాలయం కట్టిస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం ఇక్కడ



ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

సుమారు రూ.25 లక్షల వ్యయంతో నూతన దేవాలయం నిర్మిస్తున్నామని, ఐదు నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇంటింటికి మంచినీటి కనెక్షన్ ఇచ్చేందుకు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుంటే నాయకుల దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించటమే ధ్యేయమని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ఇంకా ముమ్మందు రాబోయే రోజుల్లో ఈ దేచవరం క్యాంప్ తండాలో ఇంకా ఎన్నో మంచి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దేచవరం క్యాంప్‌కు విచ్చేసిన పిన్నెల్లికి అక్కడి ప్రజలు, నాయకులు, అభిమానులు బ్రహ్మరథం పడుతూ డప్పుల చప్పుళ్ళ నడుమ పూలమాలలతో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి సభ్యులు శౌరెడ్డి గోపిరెడ్డి, జెడ్పీటీసీ మల్లుస్వామి, సర్పంచ్‌లు గోగిరెడ్డి వెంకట్రావమ్మ, వెంకటేశ్వరరెడ్డి, మండల నాయకులు బూడిద శ్రీను, ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల ఛైర్మన్ బూడిద సైదులు, రామిరెడ్డి, కమనబోయిన కోటయ్య, విశ్రాంత డిఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ సురేష్ విజయ్‌కుమార్, డిఈఈ వెంకటసుబ్బయ్య, పంచాయితీరాజ్ ఏఈ సురేందర్, జెఈ బాబుమియా, నూతన దేవాలయ సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మహన్యాస ఏక రుద్రాభిషేకాలు

**పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో సోమవారం కార్తీక మాసం మాస శివరాత్రిని పురస్కరించుకొని భక్తులచే భక్తి శ్రద్ధలతో ఉదయం గణపతి పూజతో ప్రారంభించి పంచామృత అభిషేకాలతో అయోధ్యస్వామి ఉత్సవ విగ్రహానికి సమాధికి వేద పండపితులు నుదురుపాటి హనుమంతరావు శర్మ ఆధ్వర్యంలో వివిధ రకాల పూజలు నిర్వహించారు. అనంతరం శర్మ మాట్లాడుతూ ఏ గ్రామంలో ఏక రుద్రాభిషేకాలతో పంచామృత అభిషేకాలు నిర్వహిస్తారో ఆ గ్రామంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతరం భక్తులచే కోటి వత్తుల దీప ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ, రామకృష్ణ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి కబడ్డీ టీం కు ఎంపికైన జై భారత్ స్కూల్ విద్యార్థి మోతీలాల్ నాయక్

**క్రోసూరు నవంబర్ 21 ప్రభాత వార్త :** పెదకూరపాడులో జరిగిన నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలలో క్రోసూరు జై భారత్ విద్యా సంస్థలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి బి. మోతిలాల్ నాయక్ పాల్గొని అద్భుతమైన ప్రతిభ చూపించి జిల్లా స్థాయి కబడ్డి జట్టుకు ఎంపికైనట్లు జై భారత్ విద్యా సంస్థల డైరెక్టర్ టి. జైనేంద్రారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో జై భారత్ స్కూల్ విద్యార్థి మోతిలాల్ నాయక్ అత్యుత్తమ క్రీడా నైపుణ్యంతో జిల్లా స్థాయి కబడ్డీ జట్టుకు ఎంపికవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. అదేవిధంగా జై భారత్ స్కూల్ విద్యార్థులు ఒక్క చదువులోనే కాకుండా చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు, క్విజ్, డ్యాన్, కుంగ్‌ఫూ, కరాటే వంటి వాటిలో కూడా ప్రతిభ చూపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్‌ను డైరెక్టర్ జైనేంద్రారెడ్డి, పి.ఈ.టి కె. స్వాతి, ప్రధానోపాధ్యాయులు ఖదీర్‌బాబ,ఇతర ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో శానిటైజేషన్ వస్తువులు అందజేత

**సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ శానిటైజేషన్ వస్తువులను అందజేశారు. గత కొద్దికాలంగా ఆసుపత్రిలో పారిశుద్ధ్య వస్తువుల కొరత ఏర్పడిందని, వర్షాకాలంలో గర్భిణీ వార్డుల్లో ఇబ్బందులను గుర్తించిన ఆసుపత్రి ఆర్ఎంఓ శోభారాణి కమిటీ సమావేశంలో పారిశుద్ధ్య వస్తువుల అవసరాన్ని తెలియజేశారు. స్పందించిన డైరెక్టర్ రామకృష్ణ తన సొంత ఖర్చులతో రూ.10 వేల విలువ గల పారిశుద్ధ్య వస్తువులను ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ హెడ్ నర్సు మేరీ సుజాత, సూపర్‌వైజర్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత భోజనం

**సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత భోజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 66 రోజులుగా పేదలకు, కూలీలకు అన్న ఎన్టీఆర్ పేరుతో ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా వై.వి.ఆంజనేయులు అన్నారు.



# శివనామ స్మరణతో హోరెత్తిన శివాలయాలు

**క్రోసూరు, నవంబర్ 21 ప్రభాతవార్త :** క్రోసూరు పట్టణంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తి కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే భక్తులు పెద్ద ఎత్తున శివ దర్శనం కోసం బారులు తీరారు. ఓం నమ:శివాయ శంభోశంకరా అంటూ స్వామివారి స్మరణ చేస్తూ స్వామివారిని కనులారా వీక్షించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో ఆలయం భక్తులతో రద్దీగా కనిపించింది. మహిళా భక్తులు దీపారాధనలు వెలిగించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించారు.



# అభివృద్ధిని చూడండి...ఆశీర్వదించండి

### : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

**పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త :** మూడున్నరేళ్ళలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ సాయం చూడాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని పాటిబండ్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. మొదట గ్రామంలోకి అడుగుపెట్టగానే మహిళలు హారతులు పట్టి ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. రూ.60 లక్షలతో నూతనంగా నిర్మించిన సి.సి.డ్రైన్లు, సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎస్సీ కాలనీలో పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్ళి మూడున్నరేళ్ళలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. వాటి వివరాలతో కూడిన కరపత్రాలు అందజేశారు. సిఎం జగన్ అందిస్తున్న నవరత్నాల ద్వారా ప్రతి ఇంట్లో సంక్షేమ సాయం అందుతుండడంతో అన్ని వర్గాల ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తమైంది. సంక్షేమ పథకాలతో తమకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి మహిళలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ మూడున్నరేళ్ళలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నవరత్నాలు ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. పాటిబండ్ల సచివాలయ పరిధిలో మూడున్నరేళ్ళ కాలంలో రూ.12 కోట్లకు పైగా సంక్షేమ సాయం అందించామన్నారు. రూ.4.47 కోట్లతో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రజా పాలన సాగిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. పాటిబండ్లలో రూ.16.47 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

# ప్రధానోపాధ్యాయునికి అబ్దుల్ కలాం గురు పురస్కార అవార్డు

**సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని బట్లూరు కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తున్న కలపాల ప్రేమ్‌కుమార్‌కు డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం గురు పురస్కార్ అవార్డు లభించింది. ప్రేమ్‌కుమార్ విద్యార్థినులకు, సమాజానికి చేస్తున్న సేవలకు గాను సెబి గ్రూఫ్ ఆఫ్ స్కూల్స్, సుగుణ సైన్స్ అకాడమి, డాక్టర్ చివుకుల హనుమంతరావు ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త సౌజన్యంతో స్థానిక మాజేటి గురవయ్య కాలేజ్ కమ్యూనిటీ హాల్లో సోమవారం జరిగిన ప్రధానోత్సవం కార్యక్రమంలో ప్రేమ్‌కుమార్‌కు అవార్డును అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ భైరిశెట్టి మల్లికార్జునరావు, ఇస్రో హెడ్ డాక్టర్ కె.రామ్మోహన్‌రావు, కె.ఎల్.ప్రొఫెసర్ డాక్టర్ జె.వి.షణ్ముకుమార్ చేతుల మీదుగా ప్రేమ్‌కుమార్ ఈ అవార్డును అందుకున్నారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు తనకు రావడం తన జీవితంలో మర్చిపోలేని సంఘటన అని, అందుకు తాను ఎంతో ఆనందిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో చివుకుల సాంబశివరావు, పత్ర వేణుగోపాల్, పెద్దంటి నాగేశ్వరరావు, సి.హెచ్.అగస్టస్, పి.రమేష్, ప్రేమ్‌కుమార్‌లు పాల్గొని అభినందించారు.



# మృతుడు కుటుంబానికి జనసేన నాయకులు ఆర్థిక సహాయం

**రాజుపాలెం, నవంబర్ 21 ప్రభాతవార్త :** మండలంలోని రెడ్డిగూడెం గ్రామం వద్ద టిప్పర్ ఢీకొని మృతిచెందిన కాకర్ల వెంకట్రావు కుటుంబానికి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్‌లు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు మృతుని కుటుంబాన్ని పరామర్శించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర భంగా వారు వెంకట్రావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి తవిటి భవన్నారాయణ, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, గుంటూరు జిల్లా కార్యదర్శి యర్రంశెట్టి రామకృష్ణ, గుంటూరు జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ సభ్యులు శాఖమూరి శ్రీనివాసరావు, శిరిగిరి మణికంఠ, పెమ్మ అత్తిలేష్, కేదారి రమేష్, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న జనసేన పార్టీ నాయకులు

# ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శంకరరావు

**పెదకూరపాడు, నవంబర్ 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద మద్దూరు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయశాఖ సహకార సంఘం నిధులతో రూ.8 లక్షల వ్యయంతో ఆర్వో ప్లాంట్‌ను సోమవారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. పిఏసిఎస్ అధ్యక్షులు జాస్తి వెంకట్రావు (జేవీఆర్) సొసైటీ కమిటీ నెంబర్లు కుమ్మరి మికేల్ మంగిశెట్టి శ్రీనివాసరావు, ప్రత్తిపాటి శ్రీనివాసరావు, గుబ్బ వెంకటేశ్వరరావు కమిటీ ఆధ్వర్యంలో ప్లాంట్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ పెద్ద మద్దూరు గ్రామంలో ఫ్లోరైడ్ నివారణకు గ్రామ ప్రజల ఆరోగ్య సంరక్షణ కొరకు సొసైటీ ఆధ్వర్యంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన సొసైటీ అధ్యక్షులు జాస్తి వెంకటరావు అభినందనీయుడని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గంలోని పలువురు నేతలు ఈదా సాంబిరెడ్డి, సింగం పుల్లారెడ్డి, కోట హరిబాబు, నిమ్మ విజయసాగర్‌బాబు, బవిరిశెట్టి హనుమంతరావు, గ్రామ సర్పంచ్ జాస్తి శ్రీనాథ్, ఎంపిటిసి పర్చూరి రమాదేవి, సొసైటీ సిఈఓ ముతకనేని వెంకటేశ్వరరావు, కార్యదర్శి ప్రత్తిపాటి ప్రసాద్, పలు సొసైటీల సీఈఓలు పాల్గొన్నారు.




# వీధి కుక్కల దాడిలో ఐదుగురికి గాయాలు

**సత్తెనపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు వార్డుల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో పాదాచారులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర గాయాలపాలవుతున్నారు. సోమవారం 27వ వార్డు పరిసర ప్రాంతాల్లో వీధికుక్కలు దాడి చేయడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన పఠాన్ మస్తాన్‌వలిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కు తరలించారు. వెంటనే అధికారులు స్పందించి వార్డుల్లో స్వైరవిహారం చేస్తున్న కుక్కలను భారినపడకుండా రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# విజేతలకు బహుమతుల పంపిణీ

**రాజుపాలెం, నవంబర్ 21 ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ కార్యక్రమాలను, విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం గ్రంథాలయంలో జరిగిన ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథులుగా తహశీల్దార్ ఎ.శివారెడ్డి, ఎంపిడిఓ టి.శ్రీనివాసరావు, బి.మల్లికార్జునశర్మల చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.ఎస్.ఎస్.ప్రసాద్, జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూరిభాగాంధీ బాలికల విద్యాలయం, నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్ముడి హత్యకోసం

# గాడ్సేకు తుపాకీ సమకూర్చింది సావర్కరే

### గాంధీ మునిమనవడు తుషార్‌గాంధీ



**న్యూఢిల్లీ, నవంబరు21:** వినాయక్ దామోదర్ సావర్కర్ కొందరి దృష్టిలో వీర సావర్కర్..మరికొందరి దృష్టిలో పిరికివాడు. ఏది నిజమో తెల్చుకునేందుకు నేటి తరానికి అయోమయం కలిగిస్తోన్న కథనాలు.. ఇటీవల సావర్కర్‌పై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన విమర్శలపై ఓవైపు దుమారం రేగుతుండగా..మహాత్మాగాంధీ మునిమనవడు తుషార్‌గాంధీ మరో సంచలన ఆరోపణ చేశారు. గాంధీని చంపేందుకు గాడ్సేకు తుపాకీని సమకూర్చింది సావర్కరేనని తుషార్‌గాంధీ ఆరోపించారు. సావర్కర్ బ్రిటీష్‌వారికి సహకరించడమేకాదు, గాంధీని చంపేందుకు నాథూరాం గాడ్సేకు తుపాకీ సమకూర్చడంలో సహకరించారని తుషార్‌గాంధీ ట్వీట్ చేశారు. గాంధీ హత్యకు రెండు రోజుల ముందు వరకూ గాడ్సే వద్ద తుపాకీ లేదని అన్నారు. తాను చేస్తోంది ఆరోపణ కాదని, చరిత్రలో ఈ విషయం నమోదైందని తుషార్‌గాంధీ పేర్కొన్నారు. పోలీస్ రికార్డుల ప్రకారం 1948 జనవరి 26, 27 తేదీల్లో గాడ్సే, వినాయక్ ఆప్టేలు సావర్కర్‌ను కలిశారు. అప్పటివరకూ గాడ్సే వద్ద తుపాకీ లేదు. తుపాకీ కోసం ముంబయి అంతా ఆయన వెతికారు.

ఆ తర్వాత ఢిల్లీకి..అటు నుంచి గ్వాలియర్ వెళ్లారు. అక్కడ ఆయనకు తుపాకీ లభ్యమైంది. గాంధీ హత్యకు రెండు రోజుల ముందు ఇది జరిగింది.

ఇందులో కొత్తగా నేను చేస్తున్న ఆరోపణలేమీ లేవని తుషార్‌గాంధీ పేర్కొన్నారు.



## పనిమనిషిని హింసించినందుకు

### ఎన్ఆర్ఐ మహిళకు శిక్ష ఖరారు

**సింగపూర్, నవంబరు 21:** భారతీయ మూలాలున్న 64 ఏళ్ల మహిళ తన కుమార్తెవద్ద నియ మితులయిన పనిమనిషిని చని పోయేంతవరకూ కొట్టడంపై దాఖలయిన కేసులో ఆమెకు ఇపుడు శిక్ష ఖాయం అన్నట్లుగా ఉంది. సోమవారం ఆమె తాను నిర్దయగా వ్యవహరించానని, తనకుమార్తె పనిమనిషిపట్ల తాను అలా వ్యవహరించడం తప్పేనని కోర్టు ముందు అభ్యర్థించింది. ప్రేమా ఎస్ నారాయణసామి అనే ఈ మహిళ నేరం రుజువయింది. ఆమెపై 48 అభియోగాలు నమోదయ్యాయి. ఆమెకుమార్తెవద్ద పనిచేస్తున్న ప్యాంగ్ఎన్‌గైడాన్‌ను ఉద్దేశ్యపూర్వకంగానే కొట్టి గాయపరిచిందని, దీనితో ఆమెకు మెదడుపై తీవ్ర గాయం అయి రక్తంకూడా స్రవించిందని అలాగే ఆమెకు మెడవద్దకూడా తీవ్ర గాయం అయిందని దర్యాప్తులో నమోదయింది. 2016 జులై 26వ తేదీ ఈ సంఘటన జరిగిందని, ఈ మధ్యకాలంలో పదేపదే ఆమెను కొట్టి గాయప రిచిందని కూడా అభియోగాలున్నాయి. ఆమెపై నీళ్లుపోసి, తన్ని, గుద్ది, కొట్టడంచేసిందని, మెడపట్టుకుని గుంజడం, ఆకలితో అలవ ంటించేలా చేయడం వంటివిచేసిందని తేలింది. అంతేకాకుండా ఆమెజుట్టుపట్టుకుని ఈడ్చుకు వెళ్లేదని సిసిటివి ఫుటేజిలో నమోదయింది. ఇంట్లో ఉన్న సిసిటివికెమేరా ఫుటేజిలను తీసుకున్న సిబ్బంది ఆమె ఉద్దేశ్యపూర్వకంగానే ఈనేరాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. ప్రేమ కుమార్తె గాయత్రి మురుగాయన్ ఒక పోలీస్ అధికారి భార్య అయితే ఆమెకు 2021లో 30 ఏళ్లపాటు జైలుశిక్షను విధించారు. ఇపుడు 41 ఏళ్ల గాయత్రి పై 28 అభియోగాలు రుజువుకాగా మరో 87 అభియోగాలను కూడా కోర్టు పరిశీలిస్తోంది. పనిలోచేరే సమయానికి ఆమె ఇంట్లో ఉన్న పనిమనిషి నాంగ్‌గైడాన్ 39 కిలోల బరువు ఉండేదని, ఆమె చనిపోయానాటికి ఆమె 24 కిలోలకు తగ్గిపోయిందని కోర్టుకు దర్యాప్తు అధికారులు నివేదించారు. హైకోర్టు న్యాయ మూర్తి సీకీ ఊన్ మాట్లాడుతూ ఉద్దేశ్యపూర్వక నేరాల్లో అత్యంతఘోరమైనదిగా ఈకేసును పరిగణించాలని అభిప్రాయపడ్డారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 406, మృతులు 12

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,69,421

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 406 కేసులు నమోదయ్యాయి. 12 మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,69,421కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,32,433 మంది కోలుకోగా 6402 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,586కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,213కి చేరగా,79,85,998 మంది వరకు కోలుకున్నారు.1,48,404మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,270కి చేరింది.అందులో 67,51,899 మంది కోలుకున్నారు. 71, 472మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,789కి చేరింది. అందులో 40,28,933మంది కోలుకున్నారు. 40,302మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,93,862కి చేరింది. అందులో 35,55,332 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



### కేజ్రీవాల్ రోడ్‌షోలో మోడీ, మోడీ అంటూ నినాదాలు

### నచ్చిన నేతకు జైకొట్టవచ్చని

## సమర్థించిన ఆమ్ ఆద్మీ చీఫ్

**గాంధీనగర్, నవంబరు 21:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు వింత అనుభవం ఎదురయింది. రాష్ట్రంలోని పంచమహల్ జిల్లాలోని హాలోల్‌లో కేజ్రీవాల్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకచోట ప్రజలను ఉద్దేశించి కేజ్రీవాల్‌మాట్లాడుతున్నారు. ఒకవైపు ఆయన మాట్లాడుతుంటే కొంతమంది జనం మోడీ, మోడీ అంటూ నినాదాలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించగా కేజ్రీవాల్ వారిని నిలువరించి, వారికి ఇష్టమైన నేతలకు జైకొట్టనివ్వాలని సూచించారు. నినాదాలు చేసేవారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ కొంతమంది మిత్రులు ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నినాదాలు చేస్తున్నారు. కానీ వారి పిల్లలకు స్కూళ్లు నిర్మించి ఇచ్చేది మాత్రం ఈ కేజ్రీవాలే. మీరు ఎవరికి జైకొట్టినా మీకు ఉచిత విద్యుత్తు ఇచ్చేది మాత్రం ఈ కేజ్రీవాలే. మీరు ఎవరికి జైకొట్టినా మీకు ఉచిత విద్యుత్తుఇచ్చేది ఈ కేజ్రీవాలే అని చెప్పారు. మీకు నచ్చిన నేతకు జైకొట్టండి. మాకు ఎవరిపైనా శత్రుత్వం లేదు. ఏదో ఒకరోజు మీ మనసులను మేం గెలుచుకుంటాం. ఇప్పుడు మోడీ మోడీ అన్నట్లుగానే భవిష్యత్తులో ఒకరోజు కేజ్రీవాల్, కేజ్రీవాల్ అనిపించుకుంటామని ఆప్ చీఫ్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అన్ని పార్టీలు ప్రజల దగ్గరికి వస్తున్నాయన్న కేజ్రీవాల్. అందులో ఏ పార్టీ కూడా స్కూళ్లు, ఆసుపత్రులు కట్టిస్తానని చెప్పట్లే దని విమర్శించారు. ఉచిత విద్యుత్తు ఇస్తామని కానీ ఉద్యోగాల కల్పన గురించి కానీ నిరుద్యోగభృతి గురించి కానీ ఏ పార్టీ నేత కూడా మాట్లాడడని వివరించారు. ఒక్క ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రమే వీటి గురించి మాట్లాడుతుందని కేజ్రీవాల్ పేర్కొన్నారు. గుజరాత్‌ప్రజలకు తను చేసే విజ్ఞప్తి ఒక్కటేనని చెబుతూ 27 యేళ్ల పాటు వేరేవాళ్లకు అవకాశమిచ్చారు, మాకు ఒక్క అయిదేళ్లు అవకాశమిచ్చి చూడండి. ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే మరోసారి గుజరాత్ వైపు చూడను అని కేజ్రీవాల్ గుజరాత్ ప్రజలను అభ్యర్థించారు.

# పిడిఎస్ కుంభకోణం కేసు బదలీకి

# సుప్రీం ఓకే

### ఎన్‌ఫోర్స్ డైరెక్టరేట్ పిటిషన్‌పై విచారణకు సమ్మతి



**న్యూఢిల్లీ, నవంబరు 21:** ప్రజాపంపిణీ వ్యవస్థలో (పిడిఎస్) అవినీతి కుంభకోణం కేసును బదలీ చేయాలంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణకు సుప్రీం సమ్మతించింది. చత్తీస్‌గఢ్ వెలుపల చోటుచేసుకున్న ప్రజాపంపిణీ వ్యవస్థలోని అవినీతి కేసు బదలీపై సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత ్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ విచారణ చేపట్టనున్నది. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తున్న సీనియర్ అడ్వొకేట్ కపిల్‌సిబాల్.. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లిలతో కూడిన బెంచ్‌కు విన్నవిస్తూ జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని బెంచ్ ముందుకు సోమవారం ఇడి పిటిషన్ మళ్లీ విచారణకు వచ్చిందన్నారు. ఎటువంటి పరిస్థితుల్లో సోమవారం అదే బెంచ్ ముందుకు పిటిషన్ విచారణకు వచ్చిందో వివరిస్తూ.. దీన్ని తనతోపాటు జస్టిస్ అజయ్‌రస్తోగి, ఎస్. రవీంద్రభట్‌లతో కూడిన బెంచ్ నిర్దేశించిన రోజున విచారణ చేపడతామని సిజెఐ డివై చంద్రచూడ్ అన్నారు. ఈ అవినీతి కుంభకోణం కేసును జస్టిస్ షా నేతృత్వంలోని ఇద్దరు సభ ్యుల బెంచ్ విచారించడం తగదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం పేర్కొన్నదని, దీనిని ముగ్గురు సభ్యుల బెంచ్ విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేయడంతో సిజెఐ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ముందుకు సీనియర్ అడ్వొకేట్ సిబల్ దాఖలుచేసారు. చత్తీస్‌గఢ్‌లో బిజెపి నేతృత్వంలోని రమణ్‌సింగ్ ప్రభుత్వ హయాంలో 2015 ఫిబ్రవరిలో ప్రజాపంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చింది. నగరిక్ అపుర్తి నిగమ్ (ఎన్ఎఎన్) కార్యాలయాలపై ఎసిబి దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా ఎసిబి అధికారులు లెక్కల్లో చూపని నగదు రూ. 3.64 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్ర రాజధాని నయారాయ్‌పూర్‌లోని రాష్ట్ర పౌర సరఫరాల కార్పొరేషన్‌కు సంబంధించిన అధికారులు, ఇతర అధికారులు బియ్యం, ఇతర ఆహార ధాన్యాల సేకరణ, రవాణా సందర్భంగా అవినీతి కార ్యకలాపాలకు పాల్పడ్డారని ఆ ఎఫ్ఐఆర్‌లో అభియోగాలునమోదుచేసారు.

### నేతాజీ చరిత్రను వక్రీకరించకుండా

# చర్యలు చేపట్టాలి

### కేంద్రాన్ని ఆదేశించాలంటూ హైకోర్టులో బంధువుల పిల్



**కోల్‌కతా, నవంబరు21:** నేతాజీ సుభాష్ చంద్రబోస్‌లాంటి నేతల జీవితగాథల్ని వక్రీకరించ కుండా అడ్డుకోవాలని కలకత్తా హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. నేతాజీ సమీప బంధువులైన సౌమ్య శంకర్‌బోస్, చంద్ర కుమార్ బోస్ ఈ పిల్‌ను దాఖలు చేశారు. సినిమాలు, వివిధ మాధ్యమాల్లో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరించకుండా కేంద్రం చర్యలు తీసుకునేలా దిశానిర్దేశం చేయాలని పిల్‌లో కోరారు. నేతాజీపై కేంద్రం ఇప్పటికే పలు కమిషన్లతో విచారణ చేపట్టి, ఆ నివేదికలను పార్లమెంట్ ముందుం చిందని..కానీ, కొన్ని మాధ్యమాలు తమ లాభార్జన కోసం నిర్ధారణకాని కొత్త విషయాలతో చరిత్రను వక్రీకరిస్తున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యాజ్యంపై వచ్చే వారం విచారణ జరుగుతుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తెలిపారు. జపాన్ నుంచి అస్థికలు తెప్పించాలి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 2016..17లో రహస్య పత్రాలను పరిశీలించిన తర్వాత నేతాజీ 1945, ఆగస్టు 18న అమరుడయ్యారని నిర్ధారించారు. కానీ, కొంతమంది వ్యాపార దృష్టితో నేతాజీ విమాన ప్రమాదం నుంచి బతికి బయటపడ్డారంటూ చరిత్రను వక్రీకరిస్తున్నారని పిల్‌లో పేర్కొన్నారు. కల్పితగాథల్ని కట్టడి చేయాలని, అందుకు కేంద్రం చొరవ చూపాలని కోరారు. అత్యంత క్లిష్ట సమయంలో నేతాజీ దేశం కోసం జీవించారని పిటిషనర్లు గుర్తు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో ఆయన చర్యలు ఎందరికో స్ఫూర్తినిచ్చాయని పేర్కొ న్నారు. జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ ఆలయంలో ఉన్న నేతాజీ అస్థికలను స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఓ బృందాన్ని ఏర్పాటు చేయాలని పిటిషనర్లు కోరారు.

### చిన్నదేశాల్లో మహమ్మారిపై పెరుగుతున్న చింత

## 64.32కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

## 66.26 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 21:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు నేటికీ పెరుగుతూనే ఉన్నాయి. స్వల్పస్థాయిలో పెరుగుతున్నా చిన్న దేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. వ్యాక్సిన్ అంతగా లేని దేశాలయితే మళ్లీ ఎక్కడ మరోవేవ్‌గా మారుతుందోనన్న ఆందోళన పెరుగుతోంది. ప్రపంచదేశాల్లో సోమవారం నాటికి 64.32 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.26 లక్షలమందిచనిపోయారు. మరో 36,118 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 62.24 కోట్లవరకూ నమోదుకాగా మరో 1.41 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.56 లక్షలమందిచనిపోయారు. మరో 7634 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలో 23.12 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.87 కోట్లమందికికరోనాసోకి 15.61 లక్షలమంది చనిపోయారు. మరో 7928 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.51 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో 19.72 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.95 లక్షలమంది చనిపోయారు. మరో 9462 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.93 లక్షలవరకూ నమోదుకాగా మరో 64.43 లక్షలమందిపరిస్థితి ఇప్పటికీ సీరియస్‌గా ఉంది. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.48 కోట్లమందికిపైగా కరోనాసోకి 13.34 లక్షలమందిచనిపోయారు. మరో 10,131 మందికి సీరియస్‌గా ఉంది.



## స్టేషన్‌లోకి దూసుకొచ్చిన గూడ్స్ రైలు - ముగ్గురు మృతి

**భువనేశ్వర్, నవంబరు 21:** ఒడిశా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లా కొరాయి రైల్వేస్టేషన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. ఓ గూడ్స్ రైలు అదుపుతప్పి ప్లాట్‌ఫాం మీదకు దూసుకొచ్చింది. దీంతో 10 బోగీలు బోల్తాపడ్డాయి. ఈ ప్రమాదంలో ముగ్గురు ప్రయాణికులు బోగీల కిందపడి మరణించారు. ప్రయాణికులు నిరీక్షించే గది సమీపంలో ఈ ప్రమాదం చోట చేసుకోవడంతో రైలు బోగీల కింద మరికొంతమంది ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రమాదంతో రైల్వే స్టేషన్ కూడా దెబ్బతింది. ఘటనా స్థలంలో సహాయక బృందాలు సహాయక చర్యలను ముమ్మకంగా చేపట్టాయి. గాయపడిన పలువురిని సమీపంలోఇన ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదం కారణంగా ఆ మార్గంలో వెళ్లే పలు రైళ్లు తాత్కాలికంగా రద్దయ్యాయి. మరోవైపు ఈ ప్రమాదం కారణంగా రైల్వేస్టేషన్‌లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూడా కొంతభాగం కూలిపోయింది. రైలు ప్రమాద ఘటనపై ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు.



## హైవేపై ఒకే ప్రమాదంలో 48 వాహనాలు ధ్వంసం

### 38 మందికి గాయాలు

**పుణె, నవంబరు 21:** పూణెలో రహదారిపై జరిగిన ప్రమాదంలో ఏకంగా 48 వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో 38 మంది గాయపడ్డారు. ఈ ప్రమాదంతో పుణె, బెంగళూరు రహదారి మొత్తం బ్లాక్ అయిపోయింది. దీనికంతటికీ ఓ ఆయిల్ ట్యాంకర్ కారణమైంది. పూణెలోని నవాలే బ్రిడ్జి వద్ద ఈరోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ఓ ఆయిల్ ట్యాంకర్ అదుపు తప్పి ముందున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. దాంతో ట్యాంకర్‌లోని ఆయిల్ లీక్ అయి రోడ్డు మీద పడింది. దాని కారణంగా మరిన్ని వాహనాలు రోడ్డుపై పట్టుకోల్పోయి ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఒకేచోట పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసం అవగా 30 మందికి గాయాలయ్యాయి. పలువురికి తీవ్ర గాయాలు అవడంతో ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. పూణె మెట్రోపాలిటన్ ప్రాంత అభివృద్ధి సంస్థ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. ఆయిల్ ట్యాంకర్ లారీ బ్రేకులు ఫెయిల్ అవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తున్నది. చాలా కార్లు వాటి ముందున్న కంటైనర్ల కిందకి చొచ్చుకుపోయి నుజునుజ్జు అయ్యాయి. ఈ ప్రమాదాన్ని చిత్రీకరించిన కొందరు ఆ వీడియోను నెట్ లో షేర్ చేశారు.

## కులాంతర వివాహంచేసుకుందని కుమార్తెను కాల్చి చంపిన కిరాతక తండ్రి

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఉత్తరప్రదేశ్‌లోని మథురా యమునా ఎక్స్‌ప్రెస్‌వే పక్కనే ఒక స్యూట్‌కేసులో యువతి మృతదేహం గుర్తించిన కేసులో ఆమె తండ్రే కుమార్తెను హత్యచేసినట్లు పోలీసులు గుర్తించారు. ఆయుషిచౌదరి తల్లితండ్రులు ఈకేసులో హత్యచేసారన్న అభియోగాలపై అరెస్టుచేసినట్లు మథుర ఎస్‌పి తెలిపారు. నితేష్ యాదవ్ తన కుమార్తెను కాల్చి చంపాడని, తనకు తెలియకుండా తనకు చెప్పకుండా కొద్దిరోజులు బయటికి వెళ్లిందన్న ఆగ్రహావేశాలే ఈ ఘాతుకానికి ఒడిగట్టేలాచేసాయన్నారు. అంతేకాకుండా మరొక కులానికి చెందిన వ్యక్తిని వివాహంచేసుకుందని, దీనివల్ల రాత్రుళ్లు పొద్దుపోయేవరకూ ఇంటికి రావడంలేదని తండ్రికి కోపంగా ఉందని పోలీసులు విచారణలో తేల్చారు. ఆయుషి చౌదరి ఢిల్లీలో బిసిఎ చదువుతోంది. స్యూట్‌కేసును రికవరీచేసిన తర్వాత పోలీసులు ఫోన్లను ట్రాకింగ్‌చేయడం ప్రారంభించారు. సిసిటివి ఫుటేజి, సోషల్‌మీడియా తనిఖీలతోపాటు ఢిల్లీలో కూడా పోస్టర్లను వేసారు. ఈ మహిళ ఎవరన్న అంశంపై విస్తృత ప్రచారంచేసారు. ఒక గుర్తుతెలీని కాల్‌ద్వారా ఆదివారం ఉదయం ఆమె వివరాలు తెలిసాయి. ఆ తర్వాత



ఆమె తల్లి, సోదరుడు ఫోటోలద్వారా ఆమెను గుర్తుపట్టారు. దక్షిణఢిల్లీలోని బాదర్‌పూర్‌లో తండ్రి నివసిస్తున్నాడు. ఆతడిని వెంటనే అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించారు. అంతేకాకుండా మృతదేహాన్ని గుర్తించేందుకు కూడా తీసుకెళ్లారు. పోలీసు దర్యాప్తులు ఆయుషి తనకులం కాని వేరొక కులానికి చెంది, ఛాత్రపాల్ అనే వ్యక్తిని పెళ్లిచేసుకుందని తన కుటుంబానికి తెలియకుండా వివాహంచేసుకున్నట్లు తండ్రినుంచి సమాచారాన్ని రాబట్టారు. ఆమె నిర్లక్ష్య వైఖరి, తరచూ లెక్కలేని తనాన్ని తల్లితండ్రులు భరించలేకపోయారు. ఆమెను తన లైసెన్సు ఉన్న తుపాకితోనే ఆయుషిని కాల్చిన తండ్రి నితేష్‌యాదవ్ ఆమె శరీరాన్ని ఒక సూట్‌కేసులో ప్యాక్‌చేసి మథురాలో విసిరివేసాడు. ఒక పెద్ద ఎర్రటి సూట్‌కేసులో ప్లాస్టిక్‌సంచిలో ప్యాక్‌చేసి యమునా ఎక్స్‌ప్రెస్‌వేవద్ద గుర్తించామని మథుర పోలీసులు తెలిపారు. యుపిలోని గోరఖ్‌పూర్‌కు చెందిన బాలుని గ్రామంలో ఈకుటుంబం నివసించేదని తర్వాత రాజధాని ఢిల్లీకి మకాం మార్చారని, అక్కడే నితీష్‌యాదవ్‌కు ఉపాధి లభించిందని పోలీసులు తెలిపారు.



## ప్రియురాలిని చంపి ముక్కలుచేసిన శాడిస్టు ప్రియుడు


**ఆజమ్‌ఘర్, నవంబరు 21:** తన స్నేహితురాలిని చంపి ముక్కలుచేసిన కేసులో ప్రియుడు ప్రిన్స్‌యాదవ్ పోలీసులనుంచి తప్పించుకోబోతుండగా ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. పోలీసులు జరిపిన కాల్పుల్లో ప్రిన్స్ యాదవ్‌కు తలలో బుల్లెట్ గాయంతో మృతిచెందాడు. ప్రిన్స్ తన ప్రియురాలిని చంపి ముక్కలుచేసిన సంఘటనలో ఆమె తలను రాబట్టేందుకు నిందితుడిని స్పాట్‌కు తీసుకునివెళ్లారు. ఆసమయంలో తప్పించుకోబోతున్న ప్రిన్స్‌యాదవ్‌ను పదేపదే హెచ్చరించినా ఫలితం లేకపోవడంతో కాల్పులుజరపాల్సి వచ్చిందిన పోలీసులు తెలిపారు. దేశవాళీ తుపాకిని ఒకదానిని గుర్తించామని, ఆపిస్టోలుతో పోలీసులను బెదిరించాడని కస్టడీనుంచి తప్పించుకోవాలనిచూసినట్లు పోలీసులుతెలిపారు. ఈనెల 15వ తేదీ కొందరు స్థానికులు పాశ్చిమి గ్రామంలోని ఒక బావిలో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు తెలిపారు. ఆరాధన అనే మహిళగా పోలీసులు గుర్తించారు. ఆమెమృతదేహం నగ్నంగా కనిపించింది. రెండు మూడు రోజులుగా బావిలో పడి ఉందని ఎస్‌పి అనురాగ్ ఆర్య వెల్లడించారు. ఢిల్లీలో ఆఫ్తాబ్‌కేసు విచారణకొనసాగుతున్న తరుణంలోనే అదేతరహా కేసు ఒకటి మళ్లీ వెలుగులోకి వచ్చింది. అయితే ఈకేసులో యాదవ్ తన తల్లితండ్రులు, సోదరుడు కుటుంబసభ్యులతో ఆరాధనను చంపాలని నిర్ణయించుకున్నారని ఆమె వేరొకరిని పెళ్లిచేసుకుందన్న కక్షతోనే హత్యచేసినట్లు తేలింది.

### చిక్‌మగళూరులో ఎమ్మెల్యేపై దాడి

### పరామర్శలకు ఆలస్యంగా వచ్చారని

## గ్రామస్తుల ఆగ్రహం

**బెంగళూరు, నవంబరు 21:** ఏనుగు దాడిలో జనం ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహించారు. మృతదేహంతో ఆందోళన చేస్తున్న గ్రామస్థులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే వచ్చారు. అయితే ఇంత ఆలస్యంగా రావడమేంటని మండిపడ్డ జనం సదరు ఎమ్మెల్యేను తరిమికొట్టారు. పోలీసులు కల్పించుకుని అతికష్టం మీద ఎమ్మెల్యేను జనం బారి నుంచి కాపాడారు. కర్ణాటకలోని చిక్క మగ ళూరులో చోటు చేసుకుందీ



ఘటన. చిక్కమగళూరు చుట్టుపక్కల ప్రాంతంలో ఇటీవల ఏనుగుల దాడులు పెరిగిపోయాయి. తరచుగా ఏనుగుల బారిన పడి జనం చనిపోతున్నారు. ఏనుగుల బెడద నుంచి తమను కాపాడాలంటూ గ్రామస్థులు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. తాజాగా మరో మహిళపై ఏనుగు దాడి చేసి చంపేసింది. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు స్థానిక ఎమ్మెల్యే, బిజెపి నేత ఎంపి కుమారస్వామి గ్రామానికి వచ్చారు. అయితే జనం చనిపోతున్నా పట్టించుకోరా? మృతదేహంతో తాము ఉదయం నుండి ఆందోళన చేస్తుంటే తీరిగ్గా సాయంత్రానికి వస్తారా అని జనం ఎమ్మెల్యేను నిలదీశారు. ఎమ్మెల్యే కూడా అంతే తీవ్రంగా బదులివ్వడంతో మాటా మాటా పెరిగింది. రెచ్చిపోయిన జనం సదరు ఎమ్మెల్యేపై దాడి చేశారు. ఊళ్లో నుంచి తరిమికొట్టారు. ఈ లోపు అక్కడికి చేరుకున్న పోలీసులు అతికష్టం మీద ఎమ్మెల్యేను కాపాడి, అక్కడి నుంచి తరలించారు.

# తూర్పు మండలాల్ని వణికిస్తున్న అల్పపీడనాలు, తుఫాన్లు

## వర్షం అంతంత మాత్రమే! - సాధారణ వర్షపాతం కూడా లేదు

**శ్రీకాళహస్తి, నవంబర్ 21 ప్రభాతవార్త:** జిల్లాలోని తూర్పు మండలాలతో వరుస తుఫాన్లు వణికిస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రకటనలు భయభ్రాంతుల్ని చేయగా వర్షం మాత్రం ముసారతోనే సరిపెడుతుంది. ఈ నెల మొదటి వారం తుఫాను కుదిపేస్తుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిల్చింది. తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ప్రకటించటంతో అదికారులు అప్రమత్తమయ్యారు. శ్రీకాళహస్తి పరిధిలోని లోతట్టు ప్రాంతాల జనాన్ని చైతన్యం చేస్తూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం నుంచే ఇటు రెవెన్యూ, అటు మున్సిపాలిటి లోతట్టు ప్రాంతాల్ని గుర్తించటం సమస్యాత్మక ప్రాంత ప్రజల్ని రక్షణకేంద్రాలకు తరలించటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు కదిలారు.


వరినాట్లు వేసేందుకు నారుమడులను తీసుకెళ్తున్న వ్యవసాయకూలీలు

సాధారణంగా రుతుపవనాల వల్ల నవంబర్ మాసంలో భారీ వర్షలు కురుస్తాయి. అయితే రుతుపవనాల వర్షాలకు తోడు తుఫాన్లు ఏర్పడ్డటంతో చెరువులు నిండేవి. ఈ ఏడాది అక్టోబర్ మాసంలో సాధారణ సగటు వర్షపాతం కన్నా తక్కువ నమోదైంది. 232 మి.మీలకు గాను కేవలం 88 మి.మీలు మాత్రమే నమోదైంది. నవంబర్ మాసంలో ఏం చేస్తుందో అని రైతాంగం ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం ఉదయం నుంచి తుఫాను ప్రభావం కనబడుతుంది. ముసార వర్షం కురుస్తుంది. గత వారం కురిసిన వర్షాలతో మున్సిపల్, ఆర్అండ్‌బి రోడ్లు ధ్వంసమయ్యాయి. కోలుకోక ముందే మరమ్మత్తులకు నోచుకోక ముందే మళ్ళీ తుఫానుతో ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. సోమవారం ఉదయం నుంచి ముసారతో పాటు 'చలిపులి' వణికిస్తుంది. వాతావరణం చల్లగా మారింది. అన్నదాతల ఆందోళన: శ్రీకాళహస్తి పరిసరాల్లో నవంబర్ మాసం మొదటి వారం నార్లు పోసుకొని నాట్లు వేయటం ఆనవాయితి. ఈ ఏడాది అక్టోబర్ మాసంలో సక్రంగా వర్షాలు కురవకపోవటంతో కొందరు రైతులు నార్లు పోసుకోలేదు. నవంబర్ మొదటి వారంలో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తాయని భావించారు. కానీ అల్పపీడనం కూడా మొహం చాటేసింది. దాంతో నార్లు వేసుకోలేదు. అక్టోబర్ చివరి వారంలో నార్లు పోసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నార్లు పోసుకోవాలంటే అదును దాటిపోతుంది. నాణ్యమైన విత్తనాలు దొరకాలంటే అన్వేషించాల్సి ఉంటుంది. ఇక రైతులు కష్టపడి పండించిన బుడ్డోడ్లు ధరలు తమ వద్ద ఉన్నపుడు బస్తా రూ.800లు దాట లేదు. రైతులు మిల్లర్లు, వ్యాపారులకు ధారబోసారు. ప్రస్తుతం రైతుల వద్ద పంట లేదు. దాంతో ప్రస్తుతం ధర రూ.1300లు పలుకుతుంది. మార్కెట్లో బియ్యం ధరలకు కూడా రెక్కలొచ్చాయి. తుఫాన్లే శరణ్యం: తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాలు నెల్లూరుజిల్లా సరిహద్దులుగా ఉంది. అంతేకాకుండా తమిళనాడుకు సమీపంలో ఉంది. ఒకప్పుడు రుతుపవనాలతో కళ కళ లాడే వ్యవసాయం నేడు వర్షం తుఫాన్లపై ఆధారపడింది. తుఫాను ఏర్పడినపుడల్లా ఈ ప్రాంతాలు భయంతో వణికిపోతాయి. తుఫాను గండం నెల్లూరుకు సమీపంలో కేంద్రీకృతం కావటంతో ఈ రెండు నియోజకవర్గాల ప్రజలు భయభ్రాంతులౌతున్నారు. దీనికి తోడు వాతావరణ శాఖ పదే పదే హెచ్చరిస్తున్నారు. అప్రమత్తంగా ఉండండని, అవసరమైతే తప్ప ఇళ్ళ నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తుండటంతో భయం గుప్పిట్లో ఉన్నారు. స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకార వేడుకలు

## కులమతాలకు అతీతంగా కార్తీక వనసమారాధన



**యానాం, నవంబర్ 21, ప్రభాతవార్త బ్యూరో:** యానాం నియోజకవర్గం యానాం అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా సంఘం, మల్లాడి అభిమాన సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌గాంధీ బీచ్లో ప్రపంచ మత్స్యకార దినోత్సవం, కార్తీక వనసమారాధన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పుదుచ్చేరి ఢీల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా యానాం ప్రజలందరూ ఒక్కచోట చేరి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలనే ఆలోచన ఎప్పటినుంచో ఉందని, అది ఈరోజు నెరవేరిందన్నారు. ఇదే విధంగా ప్రతీ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ముందుగా ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని దైవంగా భావించే గోదావరి మాతకు పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. నిత్యం గోదావరిలో వేటకు వెళ్ళే బోటులు, పడవలను రంగు రంగుల జండాలతో ముస్తాబు చేసి గోదావరిలో మత్స్యకారులు విన్యాసాలు నిర్వహించారు. అనంతరం ఎన్ఇసి జట్టి వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్ని అలరించాయి. యానం నియోజకవర్గం నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మల్లాడి శామ్యూల్, కోన కొండబాబు, ముదునూరి సహా దేవరాజు, కాపగంటి ఉమా శంకర్,, కోనా వెంకన్నబాబు, గొర్రెల శ్రీనివాస్, కోన రామచంద్రరావు, మల్లాడి విష్ణు, మాజేటి సత్య భాస్కర్, మొలగజ్జిల ఆనందరావు, మట్టపర్తి గణేష్, గిడ్ల చంద్రరావు, చీకట్ల సత్యనారాయణ, శేరు కృష్ణ, పాల్గొన్నారు.

# ఉత్తమ మెరైన్ జిల్లా పురస్కారాన్ని అందుకున్న నెల్లూరు జిల్లా కలెక్టర్

**నెల్లూరు కార్పొరేషన్, నవంబరు 21, ప్రభాతవార్త:** మత్స్య, ఆక్వా సాగు రంగాల్లో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జాతీయ స్థాయిలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు లభించిన ఉత్తమ మెరైన్ జిల్లా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అందుకున్నారు. సోమవారం ఉదయం డామన్‌లోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ మత్స్య దినోత్సవ కార్యక్రమంలో కేంద్ర మత్స్య పశు సంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ కార్యదర్శి జితేంద్రనాథ్ స్విన్ చేతుల మీదుగా ఉత్తమ మెరైన్ జిల్లా పురస్కారాన్ని కలెక్టర్ అందుకున్నారు. ఈ పురస్కారం కింద మూడు లక్షల రూపాయల నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేసి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబును ఘనంగా సత్కరించారు. 2021-22 సంవత్సరానికి గాను మత్స్య సంపద ఉత్పత్తి, వ్యవస్థీకృత సమగ్ర అభివృద్ధి, రిజర్వాయర్లు, చెరువుల్లో చేపల పునరుత్పత్తి, ఆక్వా మెరైన్ కల్చర్‌లలో సమగ్ర ఆధునిక పద్ధతుల్లో రొయ్యలు, చేపల సాగు, ఫిష్ లాండరింగ్, డ్రెస్సింగ్ సెంటర్ల నిర్మాణం, మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం తదితర అంశాల్లో దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లాకు ఈ అరుదైన జాతీయ పురస్కారం లభించింది.


అవార్డు అందుకుంటున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

కలెక్టర్ వెంట మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ఇదేంఖర్మ? రైతుల ఆవేదన

## 5వేల ఎకరాలకు 25 కోట్లు నష్టం

## రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

### టిడిపి నేత పిజెఆర్

**అనంతపురం, నవంబర్ 21 ప్రభాతవార్త బ్యూరో:** పత్తిపంటలో రైతన్నలు ఎక్కువగా నష్టపోయారని పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో పత్తి పంటలో నష్టపోయిన రైతన్నల పొలాల్లోకి వెళజ్ల పరామర్శించారు. పెరుమాళ్ల జీవానందరెడ్డి రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. గడపగడపకు తిరుగుతున్న ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి గడపలో ఉంటున్న వారికి ముద్ద దిగేలా ఆకలి తీరుస్తున్న రైతన్నలందరూ ఈ రోజు కన్నీరు కారుస్తున్నారన్నారు. రైతుల అందరికీ చేయూతనందించాలని ఆలోచన కూడా మీకు రాకపోవడం చాలా బాధగా ఉందన్నారు. గడపగడపకి తిరిగేటప్పుడు కారు ఇంటి దగ్గరికి పోతేనే గడపగడపకి వెళ్తారా అన్నారు. పొలాల్లోకి ఎందుకు రారన్నారు. మరి రైతుల ప్రభుత్వం అని చెప్పుకునే వైసీపీ వారు రైతుల పార్టీ పెట్టుకునిరైతులను మోసం చేస్తున్నారన్నారు. పాదయాత్రలో అందరికీ ముద్దులు పెడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు ఎక్కడే గాని గిట్టుబాటు ధర కల్పించ లేదన్నారు. రైతన్నలు అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇవి ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి కనిపించలేదా అన్నారు. రైతుల కష్టాలు ఇంత వరకు ఎమ్మెల్యే ఎందుకు పట్టించు కోలేదన్నారు. రైతే వెన్నెముఖ అంటారు. కానీ ఆ రైతు వెన్నెముఖను ఈ వైసీపీ ప్రభుత్వం నడ్డివిరిచిందన్నారు. పామిడి మండలంలో ఐదు వేలెకరాల పత్తి కి దాదాపు 25 కోట్లు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాసిరక విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసి వచ్చిన వాటిలో కమిషన్ ఎమ్మెల్యే వాటా ఎంత కార్పోరేట్ వారి వాటా ఎంత అని ధ్వజమెత్తారు. నాసిరక విత్తనాలు వల్లే రైతులు ఎక్కువగా నష్టపోయారు అన్నారు. చంద్రబాబు నాయుడు చివరి అవకాశం అంటున్నది ఆయన కోసం కాదు మనందరికి ఒక అవకాశం ఇస్తున్నారు. చంద్రబాబునాయుడుని 2024లో ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. లేని పక్షంలో రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. రైతన్నలందరూ జీవానందరెడ్డితో మాట్లాడుతూ.. కనీసం ఎకరాకి 40 వేల నుంచి 50వేల వరకు నష్టం వాటిల్లిందని నాసిరక విత్తనాలు వల్లే పంట నష్టం వచ్చిందని పండిన వాటికి తగిన గిట్టుబాటు ధర లేక కార్పోరేట్ వారు ఇచ్చే ధరలు సరిపోక కార్పోరేట్ వారిని ఎదిరించలేక రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక మాకి ఇదేం కర్మ పట్టింది ని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు మర్రిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జోన్‌ఫైవ్ ఇన్‌చార్జ్ తెలుగు రైతు కేశవరెడ్డి, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి యుగంధర్ మారుతి వరప్రసాద్‌రెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌నాయుడు, ఆదినారాయణరెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, హనుమంతు రెడ్డి, హరికృష్ణరెడ్డి, వెంకటరామిరెడ్డి, కేశవరెడ్డి, సంజీవరెడ్డి, గ్రామ రైతన్నలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

# నేడు స్వర్ణమ్మ హారతులకు విస్తృత ఏర్పాట్లు

## తుఫాను హెచ్చరికతో గుబులు - ఇఒ వికె సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,నవంబర్ 21 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా జీవనది స్వర్ణముః నదిలో 'గంగా హారతులకు' సుమూహూర్తంగా నిర్ణయించారు. వారం రోజులుగా ఇటు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, మరో వైపు ఇఒ వికెసాగరబాబు పరుగులు తీసి పర్యవేక్షించారు. ఏర్పాట్లు చేపట్టారు. స్వర్ణముః తీరాన్ని కన్నులు మిరుమిట్లు కొల్పునట్లు ముస్తాబు చేసారు. అయితే సోమవారం ఉదయం నుంచి తుఫాను హెచ్చరికలతో ఆందోళన చెందుతున్నారు. వేలాది మహిళలు వస్తారనే అంచనాలతో ఏర్పాట్లు చేసారు. అయితే మంగళవారం సాయంత్రం 7 గంటలకు హారతులని విస్తృతంగా ప్రచారం చేసారు. ఎం.ఎల్.ఏ ఆశాదీపం: గంగా హారుతులు: పుణ్యక్షేత్రంలో జీవనది స్వర్ణముః నదిలో 2019లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ' హారతులు రెండు సంవత్సరాలుగా కోవిడ్ నిబంధనలతో నిర్వహించలేదు. ఈ ఏడాది మహిళా భక్తుల మనోభావాలకు అను గుణంగా ఈ నెల 22న నిర్వహించటానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సాగర్‌బాబు వివ రించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు మార్లు ఆలయ అర్చకులతో చర్చించి మేదు తేదీ ఖరారు చేసినట్లు వివరించారు. మాస శివరాత్రి పర్వదినాన నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ప్రతిష్టాత్మకంగా స్వర్ణమ్మ హారతులు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణమ్మ హారతులు' విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వికె సాగర్‌బాబు సోమవారం తెలిపారు. ఆయన ప్రభాతవార్తతో


స్వర్ణముః నదిలో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న చైర్మెన్

మాట్లాడుతూ ఆలయం సారథ్యంలో ఈ నెల 22న స్వర్ణముః నదిలో హారతుల కార్య క్రమాల్ని ఏర్పాటు చేసినట్లు వివ రించారు. ఇక్కడ ధార్మిక కార్యక్రమాలకు పెద్దపీట వేయటానికి శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు ప్రణాళికలు రూపొందించా రన్నారు. స్వర్ణమ్మ హారతులు శాసనసభ్యుని ఆకాంక్ష అన్నారు. ఈ నెల 22న మాస శివరాత్రి రోజు హారతుల కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారన్నారు. వచ్చిన భక్తులు, ముఖ్యంగా మహిళా భక్తులు కార్తీక మాసంలో శివాలయంలో దీపం వెలిగించుటకు నదిలో హారతులివ్వటానికి ఎంతో ప్రాధాన్య ఇస్తారన్నారు. ఈ నేపథ్యంలో విస్తృతస్థాయి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆలయానికి తమ అంచనాలకు మించి భక్తులు వస్తున్నారని వారికి సుదర్శనం, సత్వర దర్శనం కల్పించుటకు పలు సంస్కరణలు చేపట్టినట్లు వివరించారు. రద్దీ రోజుల్లో అందరికి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు. సోమవారం సాయంత్రం కూడా మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి అంచనాలకు మించి భక్తులు హాజరయ్యా రన్నారు. ప్రతి ఏడాది స్వర్ణమ్మకు పుష్కరాలే: సాధారణంగా నదులకు 12 సంవత్సరాల కొక మారు పుష్కరాలు నిర్వహించటం ఆనవాయితి. అయితే జీవనది స్వర్ణముః నదికి ప్రతి ఏడాది పుష్కరాలే అన్నట్లు నిర్వహించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసారని 2019లో ఒకసారి నిర్వహించారన్నారు. రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో స్వర్ణమ్మ హారతులు నిర్వహించలేకపోయామని ఈ ఏడాది నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. వేలాది మంది తరలి వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా హారతులివ్వటానికి తిలకించటానికి అవకాశం కల్పించబడుతుందన్నారు. కార్తీక మాసంలో నదిలో దీపం వెలిగించాలన్న మహిళల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నట్లు ఇఒ వివరించారు.

# బస్సులో ప్రయాణికుడు మృతి


## అతని వద్ద కోటి రూపాయలకు పైగా డైమండ్, బంగారు నగలు - కంపెనీ వారికి అందజేసిన పోలీసులు

**ప్రభాతవార్తప్రతినిధి - ఒంగోలు** చిత్తూరు నుండి ఒంగోలు మీదగా గుంటూరు వెళుతున్న బస్సులో బొబ్బా పవన్‌కుమార్ (41)లు అర్ధరాత్రి ప్రయాణిస్తూ మృతి చెందారు. ఈ విషయాన్ని కొరిశపాడు ఫ్లైఓవర్ ఇతను చనిపోయినట్లు గుర్తించి, 11.30గంటల ప్రాంతంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం ఎస్.ఐ. ఎం.వి శివకుమార్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇది ఇలా వుండగా మృతి చెందిన బొబ్బా పవన్‌కుమార్, కిషన్ జ్యూవలరీ మార్కెటింగ్ సేల్స్‌మెన్‌గా మూడు సంవత్సరాలుగా పనిచేశాడు. గత మూడు నెలల నుండి గుంటూరు కంపెనీలో పనిచేస్తూ డైమాండ్ నెక్లెస్ తీసుకొని ఒంగోలు బిఎంఆర్ జ్యూవలరీ షాపుకు వెళ్లి వస్తువులను చూపించి రాత్రి 10గంటల సమయంలో విజయవాడ వెళుతున్న కనిగిరి డిపోకి చెందిన ఎపి27జడ్0227 బస్సులో ఎక్కి, ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి 11గంటల ప్రాంతంలో ఛాతీ నొప్పి రావడంతో ప్రక్కనే వున్న ప్రయాణికుడు, డ్రైవరుకు తెలియపరచగా బస్సును ఆపి 108కి సమాచారం ఇచ్చారు అంబులెన్సు డాక్టర్ వచ్చి పరిశీలించి ఇతను మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే మేదరమెట్ల ఎస్.ఐ. శివకుమార్‌కు తెలియపరచగా పోలీసులు వచ్చి మృతుడు ఫోన్‌ను పరిశీలించి చివరిగా ఎవరితో మాట్లాడాడని గుర్తించి ఆ నెంబరుకు ఫోన్ చేయగా ఇతను గోల్డ్ సేల్స్ మార్కెటింగ్‌లో పనిచేస్తాడని వివరాలు తెలిపారు. మృతుడు వద్ద బ్యాగును ప్రయాణికుల వద్దనే పోలీసులు తెరచి పరిశీలించారు. 47 డైమాండ్‌లతో కూడిన బంగారపు దండలు పోలీసులు గుర్తించారు. వీటి విలువ కోటి రూపాయలదాక వుండ వచ్చునని అంచనా వేశారు.



# గుంటూరులో విషాదం

## బాలుడి ప్రాణాలు బలిగొన్న ఎలుక



**గుంటూరు క్రైం, నవంబరు 21, ప్రభాతవార్త:** అప్పటి దాకా తల్లిదండ్రులతో కలసి ఆటపాటలతో ఉల్లాసంగా ఉన్న ఆ బాలుడు(6) కానరాని లోకానికి వెళ్లాడు. తన కుమారునికి ఏమైదోనని తెలుసుకునే లోపే సమయం గడచిపోయింది. ఓ ఎలుక అతని పాలిట మృత్యువుగా మారింది. వారికి మగ దిక్కుగా ఉన్న ఏకైక సంతానం లోకం విడిపోవడంతో తల్లిదండ్రులు తల్లిడిల్లిపోయారు. ఎలుక బాలుడు ప్రాణం తీసిన ఘటన ఇది. అది చనిపోవడంతో బాలుడు మృతికి కారణమైనది. వివరాల్లోకి వెళితే. గుంటూరు రూరల్ మండలం చల్లావారిపాలెం ఎస్టీ కాలనీకి చెందిన ఉసుర్తి నాగేశ్వరరావు ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తూ ఉంటాడు. అతనికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇటీవల కుమార్తె మిస్సి అనారోగ్యానికి గురైనది. ఈ నేపథ్యంలో అతనితో పాటుగా భార్య లక్ష్మి, కుమారుడు ప్రభు దివ్యతేజ వైద్యశాలలో ఉండాల్సి వచ్చింది. మిస్సి ఆరోగ్యం కుదుట పడటంతో సుమారు 10 రోజుల తరువాత ఈనెల 19న ఇంటికి వచ్చారు. అనంతరం భార్యాభర్తలు ఇరువురూ ఇంటి పనులు చక్కపెట్టే పనిలో నిమగ్నమైనారు. ఒక్కసారిగా బాలుడు దివ్యతేజ వాంతులు చేసుకుంటా అనారోగ్యానికి గురయ్యాడు. ఏమైందో తెలియక తికమకపడ్డారు. అదే సమయంలో ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని వారు గుర్తించారు. అంతా వెతగ్గా మంచి నీటి బిందెలో ఎలుక చనిపోయి ఉంది. వెంటనే ఆ నీటిని బయట పారబోశారు. బిందెలో నీటిని తాగావా? అంటూ కుమారుడిని ప్రశ్నించగా తాగానని బదులిచ్చాడు. వెంటనే బాలుడ్ని తీసుకొని చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లారు. బాలుడు పరిస్థితి విషమించడంతో వైద్యం అందించినా ఫలితం దక్కలేదు.

# గ్రాండ్ ట్రంక్ రైలు మార్గంలో పట్టాలు తప్పిన గూడ్స్

## పలు రైళ్ల రద్దు, మరికొన్ని దారి మళ్లింపు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 21 ప్రభాతవార్త:** గ్రాంట్ ట్రంక్ ప్రధాన రైలు మార్గంగా ఖ్యాతి గడించిన చెన్నై-హౌరా ప్రధాన రైలు మార్గంలో సోమవారం ఉదయం ఖాళీ వ్యాగన్లతో వెళ్తున్న ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఒరిస్సా రాష్ట్రంలోని జాజ్‌పూర్ జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని, భద్రక్-కపిలాస్ రోడ్ సెక్షన్‌లో ఉన్న కొరాయి రైల్వే స్టేషన్లలో సంభవించిన ఈ ప్రమాదంలో దాదాపు పదవికి పైగా వ్యాగన్లు బోల్తాపడగ పలువురు మృత్యువాత పడ్డారు. దీంతో ఈ మార్గంలోని ఎగువ, దిగువ రైలు మార్గాలకు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో ఈ మార్గంలో తిరిగే పలు రైళ్లను రైల్వే శాఖ రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను ఖుర్దారోడ్ డివిజన్‌లోని ప్రత్యామ్యాయ రైలు మార్గాల ద్వారా మళ్లించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రద్దైన రైళ్లు : షాలిమార్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 18045 ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, హౌరా నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 22863 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేశారు. దారిమళ్లించిన రైళ్లు : వాస్కోడిగామా నుంచి హౌరా వెళ్లే నెంబర్ 18048 అమరావతి ఎక్స్‌ప్రెస్‌ను, చెన్నై నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12840 హౌరా మెయిల్, చెన్నై నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12841 కోరమాండల్‌ను కోటక్, అంగుల్ సాంబల్పూర్, జర్సుగూల మీదుగా మళ్లించారు. డిబ్రూఘర్ టౌన్ నుంచి కన్యాకుమారి వెళ్లే నెంబర్ 15906 ఎక్స్‌ప్రెస్ రైలును హిజిలీ, టాటా నగర్, సయాఘర్, జఖాపూర్‌ల మీదుగా మళ్లించారు. హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 12703 ఫలక్‌నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, పులేరియా నుంచి విలుపురం వెళ్లే నెంబర్ 22605 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఖరగ్‌పూర్, టాటా నగర్, నయాఘర్, జఖాపూర్‌ల మీదుగా సికింద్రాబాద్ నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12704 ఫలక్ నుమా సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, తిరుపతి నుంచి హౌరా వెళ్లే నెంబర్ 20890 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12246 దురంతో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను సాంభల్పూర్ల మీదుగా, బెంగుళూరు నుంచి హౌరా వెళ్లే నెంబర్ 12864 ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు నుంచి జసిధి వెళ్లే నెంబర్ 22305 ఎక్స్‌ప్రెస్‌ను, చెన్నై నుంచి శాంత్రఘచ్చి వెళ్లే నెంబర్ 228.



# స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ అడ్వయిజర్‌గా

## బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, నవంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అడ్వయిజర్ (స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) నియామకమైన గాది శ్రీధర్‌రెడ్డి అమరావతిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని వివరించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా... పార్టీ పటిష్టానికి కృషిచేస్తానని వివరించారు. తనపై వున్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా... 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం లక్ష్యంగా పనిచేస్తానని ఆయన వెల్లడించారు.



# 'రాష్ట్రంలో బిసి వర్గానికి అన్యాయం'

**తెనాలి, నవంబర్ 21, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో సిఎం జగన్ బీసీ వర్గానికి అన్యాయం చేస్తున్నారని రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి వినుకొండ సుబ్రమణ్యం పేర్కొన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని దోచుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఆయన మంత్రులు, ఎమ్మెల్యే, వైసిపి నాయకులు ఏమో దాడులు హత్యలతో చెలరేగిపోతున్నారని, అదేమ



ంటే బాధితులపైనే అక్రమ కేసులు పెట్టి మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా హింసిస్తున్నారని, దుయ్యబట్టారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్, బీసీ నేతలు గడవర్తి సుబ్బయ్య, గిరి గణేష్, కౌన్సిలర్ దివి అనిత, అన్నం పిన్నారావు, జొన్నాదుల మహేష్, కొడాలి సుబ్రమణ్యం, సూర్య, పనిడపు దుర్గ, సత్యం, దివి హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార సంస్థల్లో మునిసిపల్ అధికారుల తనిఖీ

**తెనాలి, నవంబర్ 21, ప్రభాత వార్త :**
పట్టణంలోని సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించినందుకు, ప్రజలు, వ్యాపారస్తులు సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిలుపుదల చేసి, పర్యావరణాన్ని కాపాడాలని అసిస్టెంట్ కమీషనర్ యం.గోపాలరావు కోరారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, న్యూఢిల్లీ ఆదేశాల ప్రకారం మున్సిపల్ కమీషనర్ జస్వంతరావు ఆధ్వర్యంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు పరిచారు.



ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్‌లో భాగంగా తెనాలి పట్టణంలో ఉన్న స్ట్రీట్ వెండర్స్ మరియు పూల వ్యాపార సంస్థలపై మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మార్కెట్ ఏరియా, గాడిబావి సెంటర్ ఏరియాలలో ఉన్న సదరు వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేసి, ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల్లో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.హెచ్.నిర్మల, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.రామచంద్రరావు, మెప్మాసిటీ మిషన్ మేనేజర్, మాధవరావు, శానిటరీ సెక్రటరీలు, మెప్మా, సిఒలు, నగర దీపికలు పాల్గొన్నారు.

# వేమూరు సిఐగా వెంకటేశ్వరరావు బాధ్యతల స్వీకారం

**వేమూరు, నవంబర్ 21, ప్రభాతవార్త :**
వేమూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.వెంకటేశ్వరరావు సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో నియోజకవర్గ కేంద్రమైన వేమూరును వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలుతో కూడిన నూతన సర్కిల్‌గా ఏర్పాటు చేశారు. కొత్త సర్కిల్ ఏర్పడిన తర్వాత తొలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.వెంకటేశ్వరరావు బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో ప్రకాశం జిల్లాలో సిఐగా విధులు నిర్వహించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ శాంతి భద్రతలు పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అసాంఘీక



కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీస్ కొనసాగించి ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ వెంకటేశ్వరరావుకు ఎస్సై చౌడేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# మౌళిక వసతులు కల్పిస్తాం..నిర్మాణాలు పూర్తి చేయాలి

**కొల్లివర,నవంబరు 21 ప్రభాతవార్త:**
జగనన్నకాలనీల్లో ప్రభుత్వం అనేక మౌళిక వసతులు కల్పిస్తుందని హౌసింగ్ పీడీ సాయినాధ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాధ్‌కుమార్



మాట్లాడుతూ జగనన్నకాలనీల్లో గృహనిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు.ఎంపిడిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ గృహ నిర్మాణాలు పూర్తయిన వెంటనే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తుందన్నారు.సమావేశంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,విఆర్‌ఓలు,హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యపద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు

**కొల్లివర,నవంబరు 21 ప్రభాతవార్త:**
రైతులు తప్పనిసరిగా యాజమాన్యపద్ధతులు పాటించినట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చని డీడీఏ రామాంజనేయులు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మున్నంగి రైతు భరోసా కేంద్రంలో జరిగిన



సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఏడిఏ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామాంజనేయులు మాట్లాడుతూ రైతులు రెండ విడత పంట వేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ భూమిలో తేమ శాతం అనువుగా ఉండేవిధంగా చూడాలన్నారు.ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రత్నం మాట్లాడుతూ మొక్కజొన్న,జొన్న వేసే రైతులు మెలుకువలు పాటించాలన్నారు.విత్తనాలు కొన్న ప్రతి రైతు రశీదు పొందాలన్నారు.సమావేశంలో సర్పంచ్ వేమూరు దీనమ్మ,ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి,మాజీ మండల ఉపాద్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రణాళిక శాఖ అధికారులతో కమీషనర్ సమీక్ష

**గుంటూరు నగర పాలక సంస్థ, నవంబర్ 21, ప్రభాతవార్త :**
నగరంలో అనధికార లేఅవుట్స్ అన్నీ ఇన్‌ప్రిన్సిపాల్ లేఅవుట్ ప్యాట్రన్ చేసి,భవన నిర్మాణఅనుమతులు ఇవ్వడానికి సులభతరం చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.సోమవారం కమీషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో గతంలో నగరపాలక సంస్థ అనుమతి లేకుండా అనేక ప్రాంతాల్లో లే అవుట్స్ వేశారని,అందులో భవన నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడానికి వీలు కుదరకపోవడం వలన సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు.అలాంటి వాటిని లే అవుట్స్‌వారు ఇన్ ప్రిన్సిపల్ లే అవుట్ ద్వారా రెగ్యులరైజ్ చేసుకోవచ్చని తద్వారా లే అవుట్‌లో భవననిర్మాణాలకు అనుమతులు వస్తాయని తెలిపారు.వార్డు,సచివాలయాల వారీగా అనధికార లేఅవుట్స్‌ని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని టిపిఎస్‌లను ఆదేశించారు.రోడ్ల విస్తరణ పనుల్లో నష్టపరిహారాలు టిడిఆర్ బాండ్లు పంపిణీ వేగవంతం చేయాలన్నారు.డొంకరోడ్డు విస్తరణ పనులు వేగం చేయాలని,విస్తరణలో నష్టపోతున్న భవనాలకు నష్టపరిహారం అంచనాలను రెండురోజుల్లో సిద్ధం చేయాలని డిఈఈని ఆదేశించారు.కోర్టు కేసులకు పక్కాగా కౌంటర్స్ వేయాలని నిర్లక్ష్యంగా ఉంటే సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో సిటి ప్లానర్ మూర్తి,డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య,ఏసిపిలు కాలేష,బాబురావు,అశోక్‌కుమార్,అజయ్‌కుమార్,డిఈఈలు శివకుమార్,కళ్యాణరావు,రమేష్‌బాబు,శ్రీనివాసరెడ్డి,టిపిఎస్‌లు పాల్గొన్నారు.



# వాస్తవ అవసరాలకు అనుగుణంగా పారిశ్రామిక శిక్షణ

**--సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు నాగరాణి**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 21, ప్రభాతవార్త :**
పరిశ్రమ,సాంకేతిక విద్యాసంస్థల మధ్య అంతర్యాన్ని తగ్గించడానికి వ్యూహాత్మక ప్రణాళికను అమలుచేయనున్నట్లు సాంకేతి విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి తెలిపారు.పాలిటెక్నిక్ కళాశాలలతో పరిశ్రమ సహకారాన్ని బలోపేతం చేసే క్రమంలో అనుసరించవలసిన వ్యూహంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాశాల ప్రిన్సిపాల్స్‌కు నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా సోమవారం



ప్రత్యేక పునరుశ్చరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాగరాణి మాట్లాడుతూ చివరి సంవత్సరం చదువుతున్న పాలిటెక్నిక్ విద్యార్థులకు గుణాత్మక పారిశ్రామిక శిక్షణను అందించడంతోపాటు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లను ఆకర్షించటమే ధ్యేయంగా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశామన్నారు.పరి శ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్ది,వారికి ఉపాది అవకాశాలను చూపుతామన్నారు.విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ జిఎం ఎస్.భాను మాట్లాడుతూ పారి శ్రామిక శిక్షణ,పరిశ్రమ అనుసంధానానికి తమ వంతు మద్దతును అందిస్తున్నామని,స్టీల్ ప్లాంట్‌లో ఇప్పటివరకు 4417మంది విద్యార్థులు శిక్షణ పొందారన్నారు.ప్రముఖ పారిశ్రామికవేత్త,ఎఫ్‌ట్రానిక్స్ సిఈఓ రామకృష్ణ పారిశ్రామిక శిక్షణ యొక్క అవశ్యకతను వివరిస్తూ దేశాభివృద్ధి పారిశ్రామిక రంగం పురోగతిపై ఆధారపడి ఉందన్నారు.విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి మంచి అభ్యాసం,మెరుగైన సాంకేతికత అవసరమన్నారు.నిరంతర నవీకరణ,అభివృద్ధిపైనే సంస్థల మనుగడ అధారపడి ఉంటుందని మానవవనరుల పాత్రకూడా ఎంతో ముఖ్యమైందని వివరించారు.నాణ్యత ఏకరూపత కోసం నూతనంగా రూపొందించిన పారిశ్రామిక శిక్షణ మార్గదర్శకాలు,విధి విధానాల పత్రాన్ని ఈ సందర్భంగా సంచాలకురాలు నాగరాణి విడుదల చేశారు.విద్యార్థులు,తల్లిదండ్రుల ప్రేరణ కోసం రూపొందించిన లేఖలు కూడా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు పంపిణీచేశారు.కార్యక్రమంలో ప్రకాష్ స్పెక్ట్రో కాస్ట్ ఎండి పార్థసారథి,సాంకేతిక విద్యాశాఖ సంయుక్త సంచాలకులు వి.పద్మారావు,ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జెఎస్‌ఎన్ మూర్తి,ఎ.నిర్మల్‌కుమార్,ఉప సంచాలకులు రామకృష్ణ,ఎస్‌బిటిఇటీ కార్యదర్శి కె.విజయభాస్కర్,సంయుక్త కార్యదర్శి విజయ భాస్కర్,సంయుక్త కార్యదర్శి కె.నారాయణరావుతోపాటు డిటిఈ,ఎస్‌బిటిఇటీ అధికారులు పాల్గొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ,ప్రైవేట్ పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్,ట్రైనింగ్,ప్లేస్‌మెంట్ అధికారులు ఓరియంటేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.

# యార్డుకు 29వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు,నవంబర్ 21,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 29,912 బస్తాల మిర్చి సోమవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 28,563 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 10,308 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 25,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,000నుంచి 25,000 వరకు, 273 నంబర్ రకం రూ.18,000 నుంచి రూ.20,000 వరకు, 341 నంబర్ రకం రూ.14,000 నుంచి 27,500 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.23,000వరకు, బాడిగి రూ.14,000 నుంచి 27,400వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# సులభ తరహాలో ఆరోగ్య బీమా

**గుంటూరు విద్య, నవంబర్ 21, ప్రభాతవార్త :** హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో ఆప్టిమా రక్షిత ఆరోగ్య బీమా అమల్లో భాగంగా వాయిదాల్లో ప్రీమియమ్ చెల్లింపు విధానాన్ని తెచ్చినట్లు సంస్థ అధ్యక్షులు పార్థలిన్ ఘోష్ తెలిపారు.ఆరోగ్యబీమా మరింత సౌకర్యవంతంగా చేయడాన్ని లక్ష్యంగా చేసుకుంటూ,పెద్దఎత్తున వినియోగదారులల్లోకి తీసుకెళుతుందని తెలిపారు.ఏ అదనపు ఆర్థిక చార్జీలు లేకుండా నెలవారి,త్రైమాసిక,అర్థ సంవత్సర ప్రీమియమ్ చెల్లింపు రీతులను అందిస్తుందని వివరించారు.పాలసీదారుల ఎంపికను బట్టి ఆస్పత్రి గది ఎంచుకోవడానికి అనుమతిస్తుందని హెచ్‌డిఎఫ్‌సి ఎర్గో రిటైల్ బిజినెస్ ప్రెసిడెంట్ పార్థనిల్ ఘోష్ వెల్లడించారు.

# మధ్యాహ్న భోజన పధక మెనూ పక్కాగా అమలుచేయాలి

**గుంటూరు విద్య, నవంబర్ 21, ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కొరకు అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం మెనూలో ఎటువంటి రాజీ పడొద్దని గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి కే.సుధాకర్‌రెడ్డి అన్నారు.గుంటూరు



చౌత్రా సెంటర్‌లోని ప్రభుత్వ బాలికొన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభిరుచి మేరకు మెనూలో మార్పులు తీసుకొచ్చిందని, కాబట్టి విద్యార్థులందరూ ప్రతిరోజూ పాఠశాల్లోనే మధ్యాహ్న భోజనం చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ప్రతిరోజు మెనూలోని ఆహార పదార్థాలను రుచి చూడాలని,అందుబాటులో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను కూడా ఆహార పదార్థాలు రుచిచూచే విధంగా చూడాలన్నారు.ఆయన ఈరోజు పాఠశాల్లోనే విద్యార్థులతో కలసి మధ్యాహ్న భోజనం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి,ఉర్దూ డి.ఐ ఎం.డి.ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 టీం సెలక్షన్స్

**--కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి**

**గుంటూరు కల్చరల్, నవంబర్ 21, ప్రభాతవార్త :**
గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బాలబాలికల టీం సెలక్షన్స్ ఈనెల 25నుంచి డిసెంబర్ 5వ తేది వరకు జరుగుతాయని జనవరి 21, 2004తర్వాత పుట్టినవారు తమ ఒరిజినల్ ఎస్‌ఎస్‌సీ మార్క్స్ మెమోరాండం,ఆధార్ కార్డులతో ఆయా ప్రాంతాల్లో జరిగే సెలక్షన్స్‌లో ఉదయం 8గంటలకల్లా హాజరుకావాలని ఫెడరేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు.నవంబర్ 25న ఖాజీపాలెం డాక్టర్ బి.ఎస్.రాజు జూనియర్ కళాశాల విలువిద్య పోటీలు,28న బి.ఆర్.స్టేడియంలో యోగ,జూడో పోటీలు,అదే రోజు సత్తెనపల్లి మండలం నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్లో నెట్‌బాల్ టెన్నిస్ పోటీలు జరుగుతాయని చెప్పారు.29న బిఆర్ స్టేడియం నందు వెయిట్ లిఫ్టింగ్ పోటీలు,డిసెంబర్ 5వ తేది గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో స్విమ్మింగ్ పోటీలు జరుగుతాయని ఆర్గనైజింగ్ సెక్రటరీ తెలియజేశారు.

# పోటీ పరీక్షల్లో మహిళలు విజయం సాధించాలి: వాసిరెడ్డి పద్మ

**మంగళగిరి, నవంబర్ 21, ప్రభాతవార్త :** పోటీ పరీక్షల్లో మహిళా అభ్యర్థులు విజయం సాధించాలని ఏపి మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు.మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందని పేర్కొన్నారు.పోటీ పరీక్షల్లో అభ్యర్థులు శిక్షణ పొందేందుకు రైట్ చాయిస్ అకాడమీ అధినేత మెండెం కిరణ్‌కుమార్ రూపొందించిన ఆర్.సి.ఎగ్జామ్ యాప్‌ను విజయవాడలో సోమవారం ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ గ్రూప్ పరీక్షలతోపాటు,పోలీస్ ఉద్యోగ శిక్షణార్థులకు ఉపయోగపడేలా ఈ యాప్‌ను రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు.తెలుగు రాష్ట్రాల్లో



అత్యున్నత అధ్యాపకులతో 2వేల వీడియో క్లాస్‌లతో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు సమగ్రంగా శిక్షణ పొందేందుకు ఈ యాప్ తయారుచేశామని మెండెం కిరణ్‌కుమార్ అన్నారు.గూగుల్ ప్లేస్టోర్,యాప్ స్టోర్‌లలో ఈ యాప్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.సిలబస్ మెటీరియల్ నామమాత్రపు రుసుముతో అందజేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో సినినటుడు పుష్ప సురేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రోత్సాహంతో
# మత్స్య రంగం అభివృద్ధి: మంత్రి తలసాని

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రోత్సహంతో తెలంగాణలో మత్స్య రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని మత్స్య శాఖ మంత్రి టి శ్రీనివాసయాదవ్ అన్నారు. ప్రంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు కారణంగా రాష్ట్రంలో నీటి వనరుల సంఖ్య పెరిగిందని, వాటికి జియో ట్యాగింగ్ చేస్తూ చేప పిల్లలను వదులుతున్నామన్నారు. 2014లో 1.90 లక్షల టన్నులు ఉండగా, ఇప్పుడు 4 లక్షల టన్నులకు చేపల ఉత్పత్తి పెరిగిందని మత్స్య శాఖ అభివృద్ధికి ఇదే నిదర్శనమని చెప్పారు. వచ్చే ఏడాది నుండి ప్రతీ ఏటా జూన్ 7, 8, 9 తేదీల్లో జిల్లాల్లో ఫుడ్ ఫెస్టివల్ ద్వారా చేపలు, రొయ్యల వంటకాల విక్రయానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మత్స్యకారుల మధ్య విబేధాలను పరిష్కరించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. అన్నిన జిల్లాల్లోనూ మత్స్య సంఘాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. చెరువులు, కుంటలపై దళారుల పెత్తనాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు. సబ్సిడీపై వాహనాలు, పరికరాలు, ఫిష్ ఔట్ లెట్ వాహనాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధర్ సిన్హా, కమిషనర్ భూక్యా లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

**వర్ధంతిలోపు విగ్రహం పెట్టకుంటే పెద్దఎత్తున ఉద్యమం**

**మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య**

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** గత మూడు సంవత్సరాలుగా పంజాగుట్ట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేసుంటే.. మరోపక్క రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేకుండా పోయిందని ..వచ్చేనెల 6 అంబేద్కర్ వర్ధంతి వరకు పంజాగుట్ట చౌరస్తాలోవిగ్రహాన్ని ఏర్పాటు చేయకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు సోమవారం చౌరస్తాలోని అంబేద్కర్ చిత్రపటం (కటౌట్)పై దాడి చేసి చించివేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ యువజన సంఘం,మాల మహానాడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంజాగుట్ట సర్కిల్‌లో మరో చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళ్ల అర్పించారు. ఆతర్వాత పంజాగుట్ట పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ అంబేడర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము ఇప్పటికే ఉద్యమాలు చేస్తుంటే చిత్రపటాలపై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన విగ్రహం ఏర్పాటు చేయాలని లేకుంటే అంబేద్కర్ యువజనసంఘం, మాలమహానాడుతోపాటు అన్నిసంఘాలను కలపుపుకుని పంజాగుట్ట చౌరస్తాలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నె శ్రీధర్‌రావు, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ బైండ్ల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగి ఆనందరావు, గ్రేటర్ హైదరాబాద్ వైస్‌ప్రెసిడెంట్ శశికాంత్, పంజాగుట్ట విగ్రహ్ కమిటీ అధ్యక్షులు ప్రకాశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారం వినయ్‌కుమార్, పంజాగుట్ట విగ్రహ్ కమిటీ అడ్వైజర్ రమేష్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రూ.5,500 నుంచి రూ.20వేలకు పెంచాలి

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌లను సంవత్సరానికి రూ.5500 నుంచి రూ.20వేలకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం సమావేశం బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలా వెంకటేశ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, అంజి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్యమాట్లాడుతూ పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు పెంచాలఅని, ప్రస్తుతమున్న స్కాలర్‌షిప్‌లు 5సంవత్సరాల క్రితం నిర్ణయించారఅని, పొరుగు రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్‌లో 20వేల స్కాలర్‌షిప్ ఇస్తున్నారని,మన రాష్ట్రంలో కేవలం రూ.5500 మాత్రమే ఇస్తున్నారఅని, ప్రస్తుతమున్న అవసరాలకు తగ్గట్లుగా రూ.20వేలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, ఎంసిఎ, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కళాశాల కోర్సులు చదివే బీసీ విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ, ఇబీసీ విద్యార్థులకు కూడా ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, ఇబీసీ, మైనారిటీ విద్యార్థులు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు రూ.3500 కోట్లు వెంటనే చెల్లించాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ, ఇబీసీ విద్యార్థుల ఫీజులు మంజూరు చేయాలఅని, కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి రూ.20వేల స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజురీయిం బర్స్‌మెంట్ రేటు రూ.1800 నుంచి రూ.15వేలకు పెంచాలని, బీసీ జనాభా ప్రకారం అదనంగా మరో 120 బీసీ గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని, ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు 300 కాలేజీ హాస్టళ్ళను కొత్తగా ప్రారంభించాలని, దరఖాస్తు చేసుకున్న విదేశీ విద్యార్థులందరికీ 20లక్షల 'స్టైఫండ్' మంజూరు చేయాలని, బీసీ కాలేజీ హాస్టళ్ళకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఐఐఎం, ఐఐటి కోర్సులు చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలని కోరారు. 'బీసీ బంధు' పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్‌ను రూ.1000 నుంచి రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

# అనుమతిలేని జూనియర్ కాలేజీల జాబితాను బహిర్గతం చేయాలి

**ఇంటర్ బోర్డు అధికారుల తప్పిదాలకు ....విద్యార్థులను బలిచేయొద్దు: ఎఐఎస్ఎఫ్**

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతి లేని ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల లిస్టును బహిర్గతం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఎఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇంటర్ బోర్డు అధికారులు చేసిన తప్పిదాలకు విద్యార్థులను బలిచేస్తే ఊరుకునేది లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. 2022-23 విద్యా సంవత్సరం ప్రారంభం అయి 6 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ అనుమతులు లేకుండా కొనసాగుతున్న కాలేజీలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో తనిఖీలు నిర్వహించి కాలేజీలకు అనుమతులు మంజూరు చేయాల్సిన అధికారులు ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలకు అమ్ముడుపోయి.. చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. అనుమతులు రాకున్నప్పటికీ కార్పొరేట్ కాలేజీలు విద్యార్థులను చేర్చుకొని లక్షలాది రూపాయలను ఫీజులుగా వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 6 నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు అనుమతి లేని కాలేజీల పేర్లను ఎందుకు ఇంటర్ బోర్డు అధికారులు బహిర్గతం చేయడం లేదని నిలదీశారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్నన కాలేజీలే ఏవో అధికారులకు తెలియదా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనుమతులు లేకున్నప్పటికీ కొనసాగిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు అధికారులు అనుమతి లేని కాలేజీల పేర్లను బయటపెట్టాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# నాసిరకం చేప పిల్లలు పంపిణీలో దోపిడీ

**మత్స్యకారుల దినోత్సవంలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, నవంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మత్స్యకారులకు నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేసి కొందరు పెద్దలు దొచుకుంటున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఇందిరాభవన్‌లో ఫిషర్‌మెన్ కమిటీ చైర్మన్ మెట్టు సాయికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్, మల్లు రవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ సామాజిక వర్గాల వారు ఆత్మగౌరవంతో బతకాలని కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిందన్నారు. కానీ ఎనిమిదేళ్లలో రాష్ట్రంలో కులవృత్తుల పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు. మత్స్యకార సంఘాలు చేప పిల్లలు పంపిణీకి పనికిరావా? అన్నారు. చేప పిల్లల పంపిణీని ఆంధ్రా కాంట్రాక్టర్లకు అప్పగిస్తుందన్నారు. నాసిరకం చేప పిల్లలు పంపిణీ చేసి కొందరు పెద్దలు దోచుకుంటున్నారు అన్నారు. వీటిపై ప్రభుత్వం విచారణ చేపట్టి తగిన చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అందించినట్లే మత్స్యకారులకు కూడా ఐదు లక్షల భీమా పథకం అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మత్స్యకారులకు బిసి డి నుంచి బిసి ఏ గ్రూపులో చేర్చేలా కృషి చేస్తామన్నారు.

# తొలిమ్యాచ్‌లోనే ఆతిథ్య దేశం ఖతార్ ఓటమి



## ఈక్వెడార్ 2:0తో గెలుపు

**అల్‌ఖోర్:** ఖతార్‌లో నిర్వహిస్తున్న ఫిఫా ప్రపంచకప్‌పోటీల్లో ప్రేక్షకులు వింతవిత డిమాండ్లు పెడుతున్నారు. ప్రపంచ స్థాయి ఆర్టిస్టులతోపాటు అరబ్ సంస్కృతి ఉట్టిపడే విధంగా ఆరంభ వేడుకలు అదిరిపోయాయి. ఖతార్, ఈక్వెడార్‌మధ్య జరిగిన మ్యాచ్‌తో ఫిఫా పోటీలుప్రారంభం అయ్యాయి. ఖతార్‌పై ఈక్వెడార్ 2:0తేడాతో విజయం సాధించింది. ఆతిథ్య దేశం తొలిమ్యాచ్‌లో ఓడిపోవడం ఇదే ప్రథమం. సుమారు 70వేల సీటింగ్ సామర్థ్యం ఉన్న ఆల్‌బయత్ స్టేడియంలో ఎక్కువమంది ఖతార్ అభిమానులే ఉన్నారు. అయినా ఈక్వెడార్‌పై విజయం సాధించలేకపోయింది. మ్యాచ్ ముగిసేదశకు వచ్చేసరికి ఖతార్ అభిమానులు సీట్లను వదిలి వెళ్లిపోయారు. ఈక్వెడార్ అద్భుత విజయంతో జట్టు ఫాన్స్ సంబరాలు అంబరం తాకాయి. వీవాంట్ బీర్ అంటూ ఆదేశ అభిమానులు పెద్ద ఎత్తున నినాదాలుచేసారు. తొలిమ్యాచ్‌లోనే మాదేశం జట్టు విజయం సాధించిందని అందుకే బీరుకావాలని ఫాన్స్ డిమాండ్‌చేసారు. అయితే మద్యం ఉత్పత్తుల విక్రయాలపై ఫిఫా నిర్వాహకులు ఆంక్షలు విధించారు. ఫిఫా ఫ్యాన్‌పెస్టివల్ ప్రాంతాల్లో మాత్రమే ప్రేక్షకులు ఆల్కహాల్ సేవించేందుకు అనుమతులిచ్చింది. ఖతార్‌లో ఎక్కడపడితే అక్కడమద్యం సేవించనీయరు. చట్టరీత్యానేరం. లైసెన్సు ఉన్న హోటళ్లు, బార్లలోమాత్రమే మద్యం లభిస్తుంది. ఈమ్యాచ్‌లో ఈక్వెడార్ కెప్టెన్ ఎన్నెర్ వాలెన్షియా రెండుగోల్స్‌తో తమ జట్టును గెలిపించుకున్నాడు. దీనితో ఆతడికే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు ఇచ్చారు. ప్రపంచకప్‌ల్లో ఒక దక్షిణ అమెరికాదేశం తరపున వరుసగా ఐదుగోల్స్‌చేసిన ఆటగాడిగా ఎన్నెర్‌రికార్డుసాధించాడు.



# జాతీయ గీతం ఆలపించని ఇరాన్ ఫుట్‌బాల్ టీమ్!

## ప్రభుత్వ వ్యతిరేక నిరసనలకు మద్దతుగా నిర్ణయం

**దోహా:** ప్రంపచ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌పోటీల్లో పాల్గొన్న జట్టు సోమవారం ఇంగ్లండ్‌పై జరిగే మ్యాచ్‌కుముందు గ్రౌండ్‌లో తమ దేశ జాతీయ గీతం అలపించకుండ ఆమైనం వహించింది. ఆదేశంలో మహిళల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశచర్యలకు నిరసన ప్రకటిస్తూ జాతీయ గీతం అలపించలేదు. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళన కారులకు మద్దతుప్రకటించారు. కెప్టెన్ ఆలీరెజా జహన్‌బక్ష్ మాట్లాడుతూ మా టీమ్ సమిష్టిగా ఈనిర్ణయం తీసుకున్నామని, ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనకారులకు మద్దతుగా జాతీయ గీతం ఆలపించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇరాన్ క్రీడాకారులు తీవ్రస్థాయి ముఖాలతో మౌనంగా నిలుచుంటే జాతీయ గీతం మాత్రం స్టేడియంలో నిర్వాహకులు వినిపించారు. ఖలీఫా ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

కొందరు ఇరాన్ క్రీడాకారులు జాతీయ గీతాన్ని ఆలపించడం కానీ, వారి విజయాలను వేడుకగా చేసుకోకూడదని కూడా నిర్ణయించారు. స్టేడియంలో 11 మంది ఇరాన్ ప్లేయర్లు ఒకే క్యూలో నిలుచుని మౌనంగా ఉన్నారు. రెండునెలలుగా ఇరాన్‌లో ప్రభుత్వ చర్యలపై నిరసనలు కొనసాగుతున్నాయి. 22 ఏళ్ల మహ్‌సా అమినీ మోరాలిటీపోలీస్ కస్టడీలో మృతిచెందిన సంఘటన దేశం మొత్తం నిరసనలతో రేగిపోతున్న సంగతి తెలిసిందే.

# ఎప్పటికీ నాకెప్టెన్ మిస్టర్‌కూల్ ధోనీయే!

## ఇన్‌స్టా స్టోరీలో విరాట్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్లు ధోనీ, కోహ్లీలమధ్య అనుబంధం విడదీయలేని బంధం. ధోనీని ఎప్పటికీ కెప్టెన్‌గానే భావించే కోహ్లీ టైమ్ వస్తేచాలు మహీపై తన అభిమానం చాటుకుంటాడు. ఒత్తిడిలో ఉన్న దశలోనూ మిస్టర్‌కూల్‌ను గుర్తుచేస్తూ సోషల్‌మీడియాలోపోస్టులుచేసే కోహ్లీ టి20 ప్రపంచకప్ సమయంలోనూ ధోనీతో తన అనుబంధంగురించి ఐసిసితో పంచుకు న్నాడు. ధోనీతో తన స్నేహం, బంధాన్ని మాటల్లో వర్ణించడం కష్టమని కోహ్లీ చెపుతాడు. కెరీర్ తొలిరోజుల్లో ధోనీ తనకెంతో అండగా నిలిచాడని చెప్పే కోహ్లీ 2011 ప్రపంచకప్ తర్వాత మరింతగా బలపడిందని చెప్పాడు. ధోనీపై తనభావాలుపంచుకున్న కోహ్లీ పాకిస్థాన్‌తోజరిగిన టి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో విరాట్ ఒంటిచేత్తో టీమిండియాను గెలిపించినసంగతి తెలిసిందే. ఆసియాకప్ సమయంలోకూడాదోనీని గుర్తుచేసుకున్న కోహ్లీ ఆఫ్ఘన్‌పై శతకంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. తాను టెస్టుకెప్టెన్సీని వదిలేసినపుడు ధోనీ ఒక్కటే తనతో మాట్లాడినట్లు కోహ్లీ వివరించాడు. తన ఇన్‌స్టా స్టోరీతో ఇద్దరి అనుబంధంపై స్టోరీ రాసాడు. ఓవాటర్‌బాటిల్‌ఫోటోను షేర్‌చేసిన విరాట్‌ప్రతిచోటా తనే వాటర్‌బాటిల్ మీదకూడా ఉన్నాడు అంటూ మహీని ఇన్‌స్టాలో ట్యాగ్‌చేసాడు. కోహ్లీ షేర్‌చేసిన ప్లాస్టిక్ బాటిల్‌పైనే కాకుండా 600 మిల్లీలీటర్ల అల్యూమినియం స్పోర్ట్స్ వాటర్‌సిప్పర్ బాటిల్‌పైనా ధోనీ ఫోటో ఉంది. ఈ బాటిళ్లు అమెజాన్‌లో విక్రయిస్తున్నారు.



# నేనేమీ క్రిమినల్ కాదు

## ఇంకెంతకాలం నాపై బ్యాన్.. డేవిడ్ వార్నర్

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌సందర్భంగా ఆస్ట్రేలియా క్రికెటర్లు డేవిడ్ వర్నర్, స్టీవ్‌స్మిత్ బాన్ క్రాఫ్ట్ బాల్ టాంపరింగ్ వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే.

శాండ్‌గేట్ వ్యవహారంలో దోషులుగా తేలి క్రికెట్ ఆస్ట్రేలియా స్మిత్, వార్నర్‌లపై ఏడాదిపాటు, బాన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిదినెలలు నిషేధం విదించింది. అప్పటికి కెప్టెన్‌గాఉన్న స్మిత్, వైస్‌గా ఉన్న వార్నర్ జీవితంలో ఎప్పటికీ ఆసీస్ కెప్టెన్సీ పగ్గాలు చేపట్టకుండా క్రికెట్‌ఆస్ట్రేలియా బోర్డు ఆంక్షలు విధించింది. తనపై విదించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధం సమీక్షించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంతకాలం తీసుకుంటుందని ప్రశ్నించాడు. ఈప్రక్రియ జాప్యం కావడం తనను ఎంతో బాధిస్తోందని, నిరాశకు గురిచేస్తోందన్నాడు. నేనేమీ క్రిమినల్‌ను కాదని వార్నర్ వాపోయాడు. ఒదశలో అప్పీలుచేసుకునే హక్కుకల్పించాలని, నాపై నిషేధం అర్థంచేసుకోగలనని, కానీ జీవిత కాలం నిషేధం అనేది కఠిన నిర్ణయం అని స్టార్‌క్రికెటర్ అన్నాడు. ఆటగాళ్ల సహాయక సిబ్బంది తమపై విధించిన దీర్ఘకాలిక ఆంక్షలు మార్చుకోడానికి దరఖాస్తుచేసుకునే నిబంధనలను క్రికెట్‌ఆస్ట్రేలియా సడలించింది. వార్నర్ తనపై విదించిన కెప్టెన్సీ బ్యాన్ తొలగించాలని రివ్యూప్యానెల్‌కు దరఖాస్తు చేసు కుంటే నిషేధం తర్వాత ఆతడి ప్రవర్తనను పరిగణనలోనికి తీసుకోడంతోపాటు ఎంతకాలం నిషేధం అమలులో ఉందనే అంశంపరిశీలించి తుదినిర్ణయంతీసుకుంటారు. ఈఏడాదే ఆరోన్‌ఫించ్ వన్డేలనుంచి రిటైర్‌కాగా, టెస్ట్‌కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు వన్డే పగ్గాలిచ్చారు. వార్నర్‌ను మాత్రం నిషేధంసాకుతో కెప్టెన్సీ ఇవ్వలేదు. ఈ ఆంక్షలను సమీక్షించాలన్న హక్కు క్రికెటర్‌కు వచ్చింది. దీనితో 2024 టి20 ప్రపంచకప్‌వరకూ తను ఆడాలని ఉందని వార్నర్‌ప్రకటించిననేపథ్యంలో కెప్టెన్సీ బ్యాన్ ఎత్తివేస్తే టి20ల్లో ఆతడికే కెప్టెన్సీ అప్పగిస్తారని అంచనా.

# ప్రపంచ ఫుట్‌బాల్‌టోర్నీ ఆడిన దిగ్గజ క్రికెటర్



**న్యూఢిల్లీ:** క్రీడా ప్రపంచంలో క్రికెట్ తర్వాత ఫుట్‌బాల్‌కు ప్రేక్షకులు ఎంతో విలువనిస్తారు. అలాగే క్రికెట్‌లో మకుటంలేని మహారాజుల్లా ఎదిగిన క్రికెటర్లు కూడా ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్న సందర్భాలున్నాయి. టెన్నిస్‌ప్లేయర్లు కూడా క్రికెట్ ఆడారు. అయితే ఒక క్రికెట్ దిగ్గజం ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఆడినట్లు చాలామందికి తెలియదు. ఆతడే వెస్టిండీస్ దిగ్గజం వివియన్‌రిచర్డ్స్.1970, 80 దశకాల్లో క్రికెట్‌ను శాసించిన రిచర్డ్స్ ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కూడా ఆడాడు. క్రికెట్‌కంటేముందే ఆయన ఫుట్‌బాల్‌లోప్రావీణ్యం సాధించాడు. క్రికెట్‌లోకి రిచర్డ్స్ 1974లో ఎంట్రీ ఇస్తే అదే ఏడాదినిర్వహించిన ఫుట్‌బాల్ ప్రపంచకప్ బరిలోకి దిగాడు. కరేబియన్‌దీవుల్లోని ఆంటిగ్వా తరపున ఫుట్‌బాల్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు ఆడాడు. కానీ ఆ టోర్నీలో ఆంటిగ్వా రాణించలేదు. 1975, 1979, 1983 వన్డేప్రపంచకప్‌ల్లో తర్వాత పాల్గొన్నాడు. క్రికెట్ ఆడుతూనే ఫిఫా వరల్డ్‌కప్ ఆడినవారు లేకపోయినా కొందరు ఉన్నారు. ఇయాన్‌బోథమ్, ఛార్లెస్ బర్గెస్‌ఫ్రై, డెనిస్ కాంప్టన్, ఆస్ట్రేలియా మహిళాక్రికెటర్ ఎల్లీస్ పెర్రీ కూడా క్లబ్స్ తరపున ఫుట్‌బాల్ ఆడింది. భారత ఆటగాళ్లలోకూడా చాలా మందికి ఫుట్‌బాల్‌లో ప్రావీణ్యం ఉంది. మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ కూడా ముందు ఫుట్‌బాల్‌నే కెరీర్‌గా ఎంచుకని తర్వాతక్రికెట్‌లోకి అరంగేట్రంచేసాడు.

# రస్నా వ్యవస్థాపకుడు అరీజ్ ఫిరోజ్‌షా మృతి

**న్యూఢిల్లీ, నవంబరు 21:** భారత సాఫ్ట్ డ్రింక్ వ్యాపారంలో ఒకప్పుడు ప్రపంచ బ్రాండ్లను కూడా వెనక్కి నెట్టిన రస్నా వ్యవస్థాపకుడు అరీజ్ ఫిరోజ్‌షా ఖంబట్టా (85) మృతి చెందినట్లు సోమవారం కంపెనీ అధికారిక ప్రకటనలో తెలిపింది. బెనివలెంట్ ట్రస్ట్, రస్నా ఫౌండేషన్ చైర్మన్‌గానే కాకుండా ప్రపంచ పార్సి ఇరానీ జొరాస్ట్రిస్ మాజీ చైర్మన్‌గా కూడా బాధ్యతలు నిర్వహించిన ఆయన శనివారం కన్నుమూసినట్లు కంపెనీ పేర్కొంది. అనేక దిగ్గజ సాఫ్ట్‌డ్రింక్ కంపెనీల హవా ఉన్నప్పటికీ చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రస్నా బ్రాండుతో అరీజ్ ఫిరోజ్‌షా వినియోగదారులకు చేరువయ్యారు. అనేక గ్లోబల్ కంపెనీలకు పోటీగా 'ఐ లవ్ యు రస్నా' పేరుతో బ్రాండ్‌కు గుర్తింపు తీసుకురావడంతో ఆయన విజయం సాధించారు. రస్నా ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద కూల్‌డ్రింక్ తయారీ సంస్థగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా 60 దేశాల్లో ఈ బ్రాండ్ విక్రయిస్తుండగా, అనేక కంపెనీలను వెనక్కి నెట్టి రస్నా సాఫ్ట్‌డ్రింక్ విభాగంలో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోంది. మొదటగా అరీజ్ ఫిరోజ్‌షా 1970లలో ఎక్కువ ధరకు విక్రయిస్తున్న సమయంలో రస్నాను చిన్న ప్యాక్‌ల ద్వారా ఈ విభాగంలో ఆయన సంచలనం సృష్టించారు. ముఖ్యంగా కేవలం రూ.5 రస్నా ప్యాక్ నుంచి 32 గ్లాసుల డ్రింక్‌ను చేసుకునేలా, అంటే ఒక్కో గ్లాసుకు కేవలం 15 పైసలు మాత్రమే ఖర్చుయ్యేలా దీన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారు. మరణించే వరకు ఫిరోజ్‌షా కంపెనీ చైర్మన్‌గానే ఉన్నారు.




# భారత్ వృద్ధిరేటు తగ్గించిన గోల్డ్‌మన్ శాక్స్ !

**న్యూఢిల్లీ, నవంబరు 21:** గత ఆర్థిక సంవత్సరంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ముందు వరుసలో ఉన్న భారత్ రానున్న రోజుల్లో నెమ్మదించవచ్చని ఓ నివేదిక అభిప్రాయపడింది. 2023లో భారత ఆర్థిక వ్యవస్థ అధిక రుణ వ్యయం, కొవిడ్ మహమ్మారి తర్వాత తగ్గుతున్న ప్రయోజనాల కారణంగా వృద్ధి వేగాన్ని కోల్పోయే అవకాశం ఉందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు గోల్డ్‌మన్ శాక్స్ తాజా నివేదికలో తెలిపింది. ఈ నేపథ్యంలో వచ్చే యేడాది భారత ఆర్థిక వృద్ధి అంచనాలను గోల్డ్‌మన్ శాక్స్ తగ్గించింది. అధిక రుణ వ్యయం, కరోనా క్షీణిస్తున్న ప్రయోజనాల వల్ల వినియోగదారు డిమాండ్ దెబ్బతింటోంది. కాబట్టి భారత వృద్ధి ఈ యేడాది 6.9శాతం నుంచి 2023లో 5.9 శాతానికి తగ్గ




తుందని గోల్డ్‌మన్ శాక్స్ ఆర్థికవేత్తలు అంచనా వేశారు. వచ్చే యేడాదిలో మొదటి సగంలో వృద్ధి నెమ్మదిస్తుందని, సెంట్రల్ బ్యాంకు కఠిన పాలసీ నిర్ణయాల వల్ల దేశీయ డిమాండ్‌పై ప్రభావం ఉంటుందని వారు తెలిపారు. ద్వితీయార్థంలో ప్రపంచ వృద్ధి పుంజుకోవడం, ఎగుమతుల మెరుగు పడడం, పెట్టుబడులు పుంజుకోవడం ద్వారా వృద్ధి మళ్లీ వేగవంతంగా మారే అవకాశం ఉందని ఆర్థికవేత్తను పేర్కొన్నారు.


# 23.4 లక్షల టన్నుల ఎరువుల దిగుమతి



**న్యూఢిల్లీ, నవంబరు 21:** అక్టోబరులో భారత్ యూరియా, డిఎపితో పాటు మొత్తం 23.4 లక్షల టన్నుల ఎరువులను దిగుమతి చేసుకుంది. అత్యధికంగా డిఎపి 14.70 లక్షల టన్నులు, మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ 2.36 లక్షల టన్నులు, ఇతర కాంపెక్స్‌లు 1.70లక్షల టన్నులు దిగుమతి అయినట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. మరోవైపు గత నెలలో దేశీయంగా 36.19 లక్షల టన్నుల ఎరువులు ఉత్పత్తి అయ్యాయి. వాస్తవానికి ప్రభుత్వం 41.54 లక్షల టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించింది. అక్టోబరులో 71.74 లక్షల టన్నుల ఎరువురు అవసరమవుతాయని కేంద్ర ప్రభుత్వం అంచనా వేసింది. దీంట్లో 64.28 లక్షల టన్నులు మాత్రమే అందుబాటులో ఉంచగలిగింది. వీటిలో మొత్తం 53.34 లక్షల టన్నుల ఎరువులు అమ్ముడయ్యాయి. యూరియా, అమ్మోనియా తప్ప క్రితం యేడాదితో పోలిస్తే అంతర్జాతీయ మార్కెట్లో డిఎపి, ఇతర ఎరువుల ధరలు పెరిగాయి. భారత్‌లో ప్రభుత్వం అత్యధికంగా టన్ను యూరియాపై రూ.5,360 రాయితీ కల్పిస్తోంది. రైతులకు అందుబాటు ధరలో ఎరువుల్ని అందించాలనే లక్ష్యంతో ఇతర ఎరువులపైనా ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీ ఇస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 21:** అంతర్జాతీయ ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. చైనాలో మరోసారి కరోనా కేసులు నమోదు కావడం, కట్టడి కోసం ఆంక్షల విధింపు నేపథ్యంలో మార్కెట్ల సెంటిమెంటు దెబ్బతిన్నది. ఈ పరిణామాల నేపథ్యంలో చివరికి సెన్సెక్స్ 518 పాయింట్లు క్షీణించి 61,144.84 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 147.70 పాయింట్లు క్షీణించి 18,159.95 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ కంపెనీ, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగియి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టపోయాయి.



# ఫీచర్ ఫోన్లలోనూ యుపిఐతో నగదు బదలీ

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఒకప్పుడు జేబులో నోటు ఉండాలి. కానీ ఈ రోజుల్లో జేబులో ఫోన్ ఉంటే చాలు. పేటిఎం, ఫోన్ పే, గూగుల్ పే ఇలాంటి యాప్స్‌తో ఎక్కడైనా సరే యుపిఐ పేమెంట్ చేసుకునే వెసులుబాటు ఉంది. అంతేకాకుండా, ఈ యాప్‌ల సాయంతో త్వరలోనే ఎటిఎంల నుంచి నగదును కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. అంతటి కీలకమైన యుపిఐ యాప్స్‌కు మొబైల్ ఫోన్‌లో నెట్ ఉండడం ఎంతో అవసరం. లేదంటే లావాదేవీలకు అవాంతరం ఏర్పడుతుంది. నెట్‌వర్క్ సమస్యలు ఏర్పడినా ఇంతే. అసలు నెట్ అవసరం లేకుండా యుపిఐ పేమెంట్ చేసే వెసులుబాటు కూడా ఉంది. దీన్ని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ అందిస్తోంది. ఆఫ్‌లైన్ యుపిఐ విధానం కూడా ఒకటి ఉంది. మన మొబైల్ ఫోన్ డయల్ ప్యాడ్‌పై యుఎస్ఎస్‌డి కోడ్ అయిన స్టార్ 99 హ్యాష్ టైప్ చేయాలి. అప్పుడు ఫోన్‌ప మెనూ ఓపెన్ అవుతుంది. బ్యాంకులో నమోదైన మొబైల్ నండర్ పైనే దీన్ని డయల్ చేయాల్సి ఉంటుంది. అప్పుడు తెరుచుకునే మెనూలో కొన్ని ఆప్షన్లు కనిపిస్తాయి. సెండ్ మనీ, రిక్వెస్ట్ మనీ, చెక్ బ్యాలన్స్, మై ప్రొఫైల్, పెండింగ్ రిక్వెస్ట్, ట్రాన్స్‌క్షన్స్, యుపిఐ పిన్ కనిపిస్తాయి. నగదు పంపాలనుకుంటే సెండ్ మనీ ఆప్షన్ ముందున్న నంబర్‌ను టైప్ చేసి సెండ్ చేయాలి. అప్పుడు ఏ ఖాతాకు నగదు పంపించాలని అడుగుతుంది. అప్పుడు నగదు స్వీకరించాల్సిన వ్యక్తి మొబైల్ నంబర్ లేదా యుపిఐ ఐడి ఇవ్వాలి. తర్వాత నగదు ఎంతన్నది టైప్ చేయాలి. ట్రాన్సాక్షన్ రిమార్క్ కావాలంటే నమోదు చేయవచ్చు. ఆ తర్వాత యుపిఐ పిన్ టైప్ చేస్తే లావాదేవీ ప్రాసెస్ అవుతుంది.




## వాణిజ్యం

### జొమాటో షేర్లు పతనం

**న్యూఢిల్లీ, నవంబరు 21:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ సహ వ్యవస్థాపకుడు మోహిత్ గుప్తా కంపెనీకి రాజీనామా చేసినట్లు ప్రకటించడంతో జొమాటో షేర్లు సోమవారం 4శాతానికిపైగా క్షీణించాయి. ఖర్చులను తగ్గించుకోవడానికి, లాభదాయకంగా మారడానికి కంపెనీ తన వర్క్ ఫోర్స్‌లో 4శాతం మందిని తొలగించాలని యోచిస్తోందన్న నివేదికల మధ్య స్టాక్‌పై సెంటిమెంట్ కూడా బలహీనపడింది. బిఎస్ఇలో జొమాటో షేరు 4.31 శాతం క్షీణించి రూ.64.25కి చేరుకుంది. జొమాటో షేర్లు 20 రోజులు, 50 రోజులు, 100 రోజుల మూవింగ్ యావరేజ్‌ల కంటే ఎక్కువగా ట్రేడవుతున్నాయి. అయితే 5 రోజులు, 200 రోజుల చలన సగటు కంటే తక్కువగా ఉన్నాయి. ఈ షేరు ఒక సంవత్సరంలో 57.84 శాతం నష్టపోయింది. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి 52.56 శాతం పడిపోయింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.55,115 కోట్లకు దిగివచ్చింది. మరోవైపు బిఎస్ఇలో మొత్తం 31.18 లక్షల జొమాటో షేర్లు రూ.2.33 కోట్లకు చేతులు మారాయి.



### 5 శాతం క్షీణించిన ఫైవ్‌స్టార్

**ముంబై, నవంబరు 21:** సోమవారం స్టాక్ మార్కెట్లో లిస్టయిన ఫైవ్ స్టార్ బిజినెస్ ఫైనాన్స్ ఇన్వెస్టర్లను నిరాశపర్చాయి. ఇష్యూ ధర రూ.474తో పోలిస్తే 5శాతం క్షీణితతో రూ.449.95 వద్ద స్టాక్ ఎక్స్ఛేంజీలో నమోదయ్యాయి. ఐపిఒ నిబంధనల ప్రకారం కనీసం రూ.14,694 ఇన్వెస్ట్ చేసిన ఇన్వెస్టర్లకు ఒక్కో లాట్‌పై రూ.745.55 నష్టం రావడం విశేషం. దక్షిణ భారత్‌లో ఫైవ్ స్టార్ బిజినెస్‌కు బలమైన నెట్‌వర్క్ ఉంది. ప్రధానంగా ఆస్తుల్ని తనఖా పెట్టుకొని ఇది రుణాలనుఅందిస్తుంటుంది. కన్స్యూమర్, వాహన రుణాలే లక్ష్యంగా ఈ సంస్థ 1984లో కార్యకలాపాల్ని ప్రారంభించింది. 2005లో చిన్న వ్యాపారాలకు రుణాలివ్వాలని నిర్ణయించింది. ముఖ్యంగా పట్టణ, సెమీ-అర్బన్ ప్రాంతాలపై ఇది దృష్టిసారించింది. కంపెనీ వ్యాపారంలో 85శాతం వాటా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఉంది. 8 రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో కలిపి మొత్తం 150 జిల్లాల్లో 311 శాఖలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14